# 1. అల్ ఫాతిహ సూరా

ఆయత్‌లు : 7 అవతరణ : మక్కాలో

آیاتها 7 ﴿1 سُورَةُ الفَاتِحَةِ مَكِّيَّةٌ﴾ رُكُوعُهَا 1

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ﴿1﴾

اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ۙ﴿2﴾

الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۙ﴿3﴾

مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ؕ﴿4﴾

اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ ؕ﴿5﴾

اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۙ﴿6﴾

صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ۬

غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ﴿7﴾ ع 1/7

(1) అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(2) సకల స్తోత్రాలూ సకల లోకాలను పోషించేవాడు అయిన అల్లాహ్‌కే శోభిస్తాయి.

(3) ఆయన అత్యంత కరుణామయుడు, అపార కృపాశీలి.

(4) ప్రతిఫల దినానికి యజమాని.

(5) మేము నిన్నే ఆరాధిస్తాము. నిన్నే సహాయం కోరుతాము.

(6) నీవే సన్మార్గం చూపించు.

(7) నీవు అనుగ్రహించిన వారి మార్గాన్నే మాకు చూపు. నీ ఆగ్రహానికి గురైనవారి మార్గాన్నీ, పెడదారి పట్టిన వారి మార్గాన్నీ చూపించకు.

**వివరణ :**

ఇది ఫాతిహ సూరా. ఫాతిహ అని ఎందుకు అంటారు అంటే దివ్య ఖుర్ఆన్‌లో ఇది ముందుగా వచ్చింది. కనుక దీనిని ఫాతిహ సూరా అని అంటారు. ఇది మక్కాలో అవతరించబడింది. దీనిలో 7 ఆయత్‌లు (వాక్యాలు) ఉన్నాయి. ఖుర్ఆన్ బోధనల సారం దీనిలో ఉంది గనుక సూరయె ఫాతిహాని ఉమ్ముల్ ఖుర్ఆన్ (ఖుర్ఆన్‌కు మాతృక) అని కూడ అంటారు.

## ఫాతిహ సూరా శ్రేష్ఠత

ఒకసారి హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి), దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఎదుట సూరయె ఫాతిహ పఠించగా, దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు : "ఎవరి చేతుల్లోనైతే నా ప్రాణాలు ఉన్నాయో, ఆయన సాక్షిగా, ఇటువంటి శ్రేష్ఠమయిన సూరా ఖుర్ఆన్‌లో తప్ప, తౌరాత్, ఇంజీల్, జబూర్‌లలో కూడ అవతరించబడలేదు. అది సబవుల్ మసానీ (ఏడు ఆయత్‌లు గలది) మరియు అల్లాహ్ నాపై అవతరింపజేసిన దివ్య ఖుర్ఆన్, అంటే ఫాతిహ సూరా అన్నమాట. (అహ్మద్)

## సూరతుస్సలాత్ :

సూరయె ఫాతిహకు సూరతుస్సలాత్ అనే పేరు కూడా ఉంది. అంటే నమాజ్ కోసం అవసరం అయిన సూరా. సూరయె ఫాతిహ లేనిదే ఎవరి నమాజ్ సక్రమం కాజాలదు. ఇమామ్ మరియు ముఖ్తదీలు అందరూ ఫాతిహ సూరా పఠించడం అవసరం.

ఖాల రసూలుల్లాహి లా సలాత లి మల్లమ్ యఖ్ర బిఫాతిహతిల్ కితాబ్ (బుఖారీ – హ.నెం.714).

దైవప్రవక్త (స) సెలవిచ్చారు : "సూరయె ఫాతిహ పఠించని వాని నమాజ్ అంగీకరించబడదు. హజ్రత్ ఉబాద బిన్ సామిత్ (రజి) ఉల్లేఖనం ప్రకారం, దైవప్రవక్త (స) ఫజర్ నమాజ్ చేయిస్తుండగా, ఆయన (స)కు ఖిరాత్ (పఠనం)లో ఇబ్బంది కలుగసాగింది. (ఎందుకంటే సహాబా (రజి) ఆయన వెనుక పఠిస్తున్నారు). నమాజు ముగించుకొని ఆయన (స) సహాబాలను అడిగారు : "మీరు ఇమామ్ వెనుక పఠిస్తున్నారా?" అందుకు వారు "అవును" అని అన్నారు.

దైవప్రవక్త (స) సహాబా (రజి)లతో ఇలా అన్నారు : "మీరు ఇమామ్ వెనుక ఏమీ చదవకండి. అయితే సూరయె ఫాతిహ మాత్రం తప్పక పఠించండి. ఎందుకంటే ఫాతిహ సూర చదవనిదే ఎవరి నమాజూ సక్రమం కాదు. (అబూదావూద్, తిర్మిజీ, నసాయి)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఇలా సెలవిచ్చారు : "ఎవరయితే నమాజ్ చేశారో, అందులో ఉమ్ముల్ ఖుర్ఆన్ అంటే ఫాతిహ సూరా పఠించకపోతే ఆ నమాజు నాసిరకం, నాసిరకం, నాసిరకం ఇంకా అసంపూర్ణము."

"మేము ఇమామ్ వెనుక ఉన్నప్పుడు ఏమి చెయ్యాలి?" అని హజ్రత్ అబూ హురైరా (రజి)ను అడుగగా, ఆయన, జవాబిచ్చారు, "మీరు మనసులో ఫాతిహ సూరా చదువుకోండి" ఎందుకంటే, అల్లాహ్ ఇలా ఆదేశించినట్లు దైవప్రవక్త (స) ద్వారా నేను విన్నాను.

నేను నమాజ్‌ను నాకూ నా దాసునికి మధ్య చెరి సగం పంచివేశాను. నా దాసుడు 'అల్‌హమ్దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్' అన్నప్పుడు అల్లాహ్ దానికి బదులిస్తాడు. "హమ్దనీ రబ్బీ" "నా దాసుడు నా స్తోత్రం చేశాడు", దాసుడు 'అర్రహ్మానిర్రహీం' అని అన్నప్పుడు 'అస్నా అలయ్య అబ్దీ' అంటాడు. దాసుడు, 'మాలికి యౌమిద్దీన్' అని అన్నప్పుడు, "ముజ్జదనీ అబ్బీ" (నా దాసుడు నా ఘనతను వెల్లడించాడు) అని అల్లాహ్ బదులిస్తాడు. దాసుడు 'ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్' అని అన్నప్పుడు అల్లాహ్ 'హాజా బైనీ వ బైన అబ్‌దీ వ అబ్‌దీ మాసాల్' (ఈ ఒప్పందం నాకూ నా దాసుని మధ్య ఉన్నది. నా దాసుడు అడిగినదంతా అతడి కోసం ఉంది) అని అల్లాహ్ బదులిస్తాడు. నా దాసుడు, "ఇహ్‌దినస్ సిరాతల్ ముస్తఖీమ్ సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిమ్ గైరిల్ మగ్‌జూబి అలైహిమ్ వలజ్జాల్లీన్" అన్నప్పుడు 'హాజల్ అబ్‌దీ వల్ అబ్‌దీ మాసాల్' (ఇది నా దాసుడి కోసమే. ఇంకా నా దాసుడు అడిగినదంతా అతడికి లభిస్తుంది' అని అల్లాహ్ బదులిస్తాడు. (సహీహ్ ముస్లిం – హ.నెం.580) ఆమీన్ : అంగీకరించు.

ఫాతిహ సూరా చివరిలో ఆమీన్ అని పలికే విషయంలో ప్రవక్త (స) గట్టిగా తాకీదు చేశారు. దాని శ్రేష్ఠతను వివరించారు. కనుక ఇమామ్ మరియు ముఖ్తదీలు ప్రతి ఒక్కరూ ఆమీన్ అని పలికాలి. దైవప్రవక్త (స) (జహరీ నమాజ్‌లలో) బిగ్గరగా ఆమీన్ అని పలికేవారు. సహాబాలు కూడా పలికేవారు. దీంతో మస్జిదె నబవీ (స) ప్రతిధ్వనించేది (ఇబ్నెమాజ, బుఖారీ). కాబట్టి బిగ్గరగా ఆమీన్ పలకటం సున్నతె రసూల్ (స) మరియు సహాబాల విధానం. ఆమీన్ అంటే అర్థం, స్వీకరించు అంటే ఓ అల్లాహ్! మేము చేసిన దుఆను స్వీకరించు అని భావం. (సహీహ్ బుఖారీ – కితాబుస్సలాత్)

సూరయె ఫాతిహకు సూరతుష్షిఫా అనే పేరు కూడా ఉంది. దారమిలో హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) ఉల్లేఖనంలో “సూరయె ఫాతిహ అన్ని రకాల విషాలకు విరుగుడు” అని ఉంది. ఇంకా ఆ సూరాకు సూరతుర్రఖియ అనే పేరు కూడా ఉంది. హజ్రత్ అబూ సయీద్ (రజి) పాము కాటుకు గురయిన వ్యక్తిపై ఫాతిహ సూరా పఠించి ఊదగా అతడు స్వస్థత పొందాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్). సూరయె ఫాతిహ ఒక దుఆ (ప్రార్థన). బఖరా సూరా నుండి అన్ నాస్ వరకు పూర్తి ఖుర్ఆన్ ఆ దుఆకు జవాబు. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్ (ఓ ప్రభూ! మాకు సన్మార్గం చూపు) అన్నదే దుఆ. సన్మార్గంలోని సుగుణం ఏమంటే దాని ద్వారా ఇహలోకంలో విజయం లభిస్తుంది. పరలోకంలోనూ ముక్తి లభిస్తుంది.

దివ్య ఖుర్ఆన్ బోధనలు సన్మార్గం చూపుతాయి. దివ్య ఖుర్ఆన్‌లో సిరాతె ముస్తఖీమ్ (సన్మార్గం) యొక్క వివరణ ఉంది. దాని సిద్ధాంతాలు, సూత్రాలూ వివరించబడ్డాయి. స్నేహము, ఐకమత్యాన్ని దివ్య ఖుర్ఆన్ సన్మార్గం అంటుంది. మరి మనలో స్నేహం, ఐకమత్యము కొరవడ్డాయి.

వమన్ య్యతసిమ్ బిల్లాహి ఫఖద్ హుదియ ఇలా సిరాతిమ్ముస్తఖీమ్. యా అయ్యుహల్లజీన ఆమనుత్తఖుల్లాహ హఖ్ఖతుఖాతిహీ వలా తమూతున్న ఇల్లా వ అన్‌తుమ్ ముస్లిమూన్. వ తసిమూ బిహబ్లిల్లాహి జమీఅవ్వ లాతఫర్రఖూ వజ్‌కురూనిఅమతల్లాహి అలైకుమ్ ఇజ్ కున్‌తుమ్ అదా అన్ ఫఅల్లఫ బైన ఖులూబికుమ్ ఫఅస్‌బహ్‌తుమ్ బినిమతి హీ ఇఖ్వానా, వ కున్‌తుమ్ అలా షఫాహుఫ్రతిమ్మినన్నారి ఫఅన్‌ఖజకుమ్ మిన్‌హా కజాలిక యుబయ్యినుల్లాహు లకుమ్ ఆయాతిహీ లఅల్లకుమ్ తత్తఖూన్. (ఆలి ఇమ్రాన్ : 101 – 103).

అనువాదం : ఎవరయితే దైవధర్మాన్ని దృఢంగా అంటిపెట్టుకుని ఉంటాడో నిస్సందేహంగా అతనికి సన్మార్గం చూపబడింది. (అంటే అతడికి సన్మార్గం లభించినట్లే). విశ్వాసులారా! దైవానికి ఎంతగా భయపడాలో అంతగానూ భయపడండి. ప్రాణం పోయేంత వరకూ ముస్లింగానే ఉండాలి సుమా! మీరందరూ కలసి దైవధర్మం అనే త్రాటిని దృఢంగా పట్టుకోండి. విభేదాలకు లోను కాకండి. మీపై కలిగిన దైవానుగ్రహాన్ని గుర్తుంచుకోండి. మీరు పరస్పరం ఒకరికొకరు శత్రువులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీ హృదయాలలో ప్రేమను నింపాడు. ఆయన దాక్షిణ్యం వల్ల మీరు సోదరులు అయిపోయారు. మీరు అగ్ని గుండానికి దగ్గర దాకా పోయారు. అల్లాహ్ మిమ్మల్ని రక్షించాడు. ఇంకా ఈ విధంగా అల్లాహ్ తన ఆదేశాలను వివరిస్తాడు. తద్వారా మీరు సన్మార్గం పొందాలని.

పైన చెప్పబడిన ఆయత్‌లలో అల్లాహ్ సెలవిచ్చాడు : “ముస్లిములారా! అందరూ ఏకం అయిపోండి. మీలో ఐకమత్యం, ఏకీభావం ఉండాలి. ఇదే సిరాతె ముస్తఖీమ్, ఇదే సన్మార్గము.

నేడు ప్రపంచ ముస్లిములు విఫలురు కావడానికి కారణం వారిలో ఐకమత్యం, ఏకీభావం లేకపోవడమే.

శత్రువు విజయంలోని గొప్ప రహస్యం ముస్లింల విభేదాలే. ఏ రోజునయితే ముస్లింలు సంఘటితం అయిపోతారో ఆ రోజు నుండే వారు సఫలురు కాగలగుతారు. అల్లాహ్ విభేదాలను, చీలికలను అగ్నితో పోల్చాడు. ఒక ఇంటికి నిప్పు అంటుకుంటే అది ఆ ఇంటిని దగ్ధం చేసి వేస్తుంది. అదేవిధంగా ఒక జాతిలో విభేదాలు, చీలికలు ఏర్పడితే అది సంపూర్తిగా సర్వ నాశనం అయిపోతుంది.

ఈనాడు దైవతిరస్కారులు, ముష్రికులు ఏకం అవుతున్నారు. ముస్లింలు ఏకం ఎందుకు కాలేకపోతున్నారు? ముస్లింలు కూడ ఏకం కావాలి.

అల్లామా ఇఖ్‌బాల్ (రహ్మలై) ఎంత బాగా చెప్పాడు : మునఫ్ఫిత్ ఏక్ హై ఇస్ ఖోమ్ కీ సుఖ్‌సాన్ భీ ఏక్, ఏక్ హీ సబ్‌కా నబీ, దీన్ భీ ఈమాన్ భీ ఏక్. హరమ్ పాక్ భీ అల్లాహ్ భీ ఖుర్ఆన్ భీ ఏక్, క్యా బడీ బాత్ థీ హోతే జో ముసల్మాఁ భీ ఏక్, ఫిరఖ బందీహై కహీ ఔర్ కహీ జాతే హై, క్యా జమానె మె పనప్‌నేకీ యహీ బాతే హై?

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# అల్ బఖరా సూరా పరిచయం

ఇది మదీనాలో అవతరించిన సూరా, ఇందులో 286 ఆయత్‌లు ఉన్నాయి. దైవప్రవక్త హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ హి(జత్ చేసి మదీనాకు తరలి వెళ్ళినప్పుడు ఈ సూరా అవతరించింది.

"యూదులారా! దివ్య ఖుర్‌ఆన్‌ను, హ(జత్ ముహమ్మద్ (స)నూ విశ్వసించండి. ఇందులోనే మీకు మేలు ఉంది" అని ఈ సూరాలో ముఖ్యంగా యూదులను సంబోధించడం జరిగింది. కాని యూదులు విశ్వసించలేదు. పైగా జిత్తులమారితనం, వంచన, మోసం, ఆడినమాట తప్పటం, ప్రాపంచిక వ్యామోహం, అవిధేయత ప్రదర్శించారు. అందుకే అల్లాహ్ ముస్లింలను యూదుల అలవాట్లు, ఆచారాలను, వారి నడవడికను అవలంబించరాదని ఉపదేశించాడు. ఈ ఉపదేశాన్ని పాటించకపోతే, నష్టం పొందగలరు అని హెచ్చరించాడు.

## అల్ బఖరా సూరా శ్రేష్ఠత

దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "సూరయె బఖరా, సూరయె ఆలె ఇమ్రాన్ చదివే వారిపై అంతిమ దినంనాడు నీడ కల్పిస్తాయి". ఆ రోజు 50 వేల సంవత్సరాలకు సరిపడే రోజు, సూర్యుడు మన తలకు సమీపంగా ఉంటాడు. ఎండకు ప్రజలు మల మల మాడుతూ ఉంటారు. (ముస్లిం, తఫ్సీర్ సత్తారీ) దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "బఖరా సూరాను చదవండి, ఎందుకంటే దీన్ని నేర్చుకోవడం, చదవటం శుభప్రదం, చదవకపోవడం నిరాశకు గురి చేస్తుంది." (ముస్లిం–హ.నెం.1337). అంటే ఖియామత్ నాడు, దాన్ని చదివిన వారికి ఉన్నత స్థానాలు లభించి, గొప్ప గొప్ప బహుమానాలు లభించగా, చదవనివాడు, "అయ్యో! దాన్ని నేనెందుకు చదవకపోతిని, ఒకవేళ చదివి దాని బోధనల ప్రకారం ఆచరించి ఉంటే నేను కూడా ప్రతిఫలాన్ని, పుణ్యాన్ని పొంది ఉండేవాణ్ణి కదా!" అని విచారిస్తాడు (తఫ్సీర్ సత్తారీ). దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "బఖరా సూరా దివ్య ఖుర్‌ఆన్‌కు మూపురం లాంటిది. ఉన్నత స్థానం గలది. ఆ సూరా యొక్క ఒక్కొక్క ఆయత్‌తో పాటు ఎనభయ్యేసి దైవదూతలు అవతరించేవారు. అందులో ఆయతుల్ కుర్సీ కూడ ఉంది. అది దైవపీఠం (అర్ష్) క్రింది నుండి అవతరించింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ముస్నద్ అహ్మద్, తిర్మిజి, నసాయి (హదీసు గ్రంథాలు) లోని ఉల్లేఖనంలో దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "మీ ఇళ్ళను శ్మశాన వాటికగా చేసుకోకండి. సూరయె బఖరా చదవబడే ఇళ్ళల్లో షైతాన్ ప్రవేశించజాలదు. (ఒకవేళ ఇంట్లో షైతాన్ లేదా జిన్ ప్రభావం ఉంటే అది కూడ దూరం అయిపోతుంది). ఒక సైన్యానికి, సూరయె బఖరా కంఠస్థం చేసిన వ్యక్తిని ఆయన (స) నాయకుడుగా నియమించారు. ఈ సూరాలో ఆవుకు సంబంధించిన ఒక సంఘటన ప్రస్తావించబడినందువల్ల ఈ సూరాను బఖరా సూరా అంటారు.

హ(జత్ మూసా (అ) కాలంలో ఒక ఇస్రాయీలీయుడు హత్య గావించబడ్డాడు. హంతకుడు ఎవరో తెలియలేదు. ప్రజలు మూసా (అ) వద్దకు వచ్చారు. అల్లాహ్ మూసా (అ)కు వహీ ద్వారా తెలియపర్చాడు, "ప్రజలు ఒక ఆవును జిబహ్ చేయాలి. దాని మాంసం ఒక ముక్కను తీసుకొని శవంపై కొడితే దైవాజ్ఞతో ఆ మృతుడు బ్రతికింపబడతాడు. తనను చంపిన వారెవరో తెలియజేస్తాడు." ఈ సంఘటన ద్వారా అల్లాహ్ చనిపోయిన తర్వాత తిరిగి బ్రతికించగలడని రుజువు అయ్యింది.

## 2. అల్ బఖరా సూరా

**ఆయత్‌లు : 286** **అవతరణ : మదీనాలో**

*అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

(1) అలిఫ్ లామ్ మీమ్ (2) ఇది అల్లాహ్ గ్రంథం. ఇందులో ఏమాత్రం అనుమానానికి ఆస్కారం లేదు. ఇది దైవానికి భయపడే వారికి మార్గదర్శనం చేస్తుంది. (3) వారు అగోచర విషయాలను విశ్వసించేవారు. నమాజును స్థిరపరచే వారు. ఇంకా మేము ప్రసాదించిన సొమ్ము నుండి ఖర్చుపెడతారు. (4) నీపై అవతరించబడిన దానినీ (ఖుర్ఆన్‌ను) నీకు పూర్వం అవతరించబడిన గ్రంథాలను విశ్వసిస్తారు, ఇంకా పరలోకాన్ని దృఢంగా నమ్ముతారు. (5) వీరే తమ ప్రభువు తరఫు నుండి సన్మార్గంపై ఉన్నారు. సఫలురైన వారు వీరే.

آياتها 286 ‏ 2 سُوْرَةُ الْبَقَرَةِ مَدَنِيَّةٌ ‏ ركوعاتها 40

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓ ﴿1﴾

ذٰلِكَ الْكِتٰبُ لَا رَيْبَ ۛ فِيْهِ ۛ هُدًى لِّلْمُتَّقِيْنَ ﴿2﴾

الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِالْغَيْبِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ

وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ﴿3﴾

وَالَّذِيْنَ يُؤْمِنُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمَآ اُنْزِلَ مِنْ

قَبْلِكَ ۚ وَبِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ﴿4﴾

اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ رَّبِّهِمْ ۚ وَاُولٰٓئِكَ هُمُ

الْمُفْلِحُوْنَ ﴿5﴾

**వివరణ:**

దివ్య ఖుర్ఆన్ అల్లాహ్ గ్రంథం. మానవులందరికీ సన్మార్గం చూపుతుంది. అయితే ఖుర్ఆన్ విషయాలపై, దాని బోధనలపై దైవానికి భయపడేవారు మాత్రమే ఆచరిస్తారు. మిగిలినవారు ఖుర్ఆన్ చూపే మార్గాన్ని వదలి, మనోవాంఛలు చూపే మార్గం లేదా తాతముత్తాతలు చూపిన మార్గంపై నడుస్తారు.

అజాన్ ద్వారా అందరికీ నమాజు కోసం పిలుపు ఇవ్వబడుతుంది. కాని అందరూ నమాజు చేయడానికి రారు. కేవలం దైవానికి భయపడేవారు మాత్రమే వస్తారు. కీ. శే. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారు తర్జుమానుల్ ఖుర్ఆన్‌లో ముత్తఖీన్ (దైవానికి భయపడేవారు) గురించి ఇలా వ్రాశారు : "హుదల్లిల్ ముత్తఖీన్" ఖుర్ఆన్ దైవానికి భయపడే మానవులకు సాఫల్యం, గౌరవాల మార్గాన్ని తెరుస్తుంది. జీవితంలోని అన్ని విషయాలలో రెండు రకాల మనుషుల్ని మనం చూస్తుంటాము. కొందరి స్వభావాలు జాగరూకతతో ఉంటాయి. మరికొందరివి నిర్లక్ష్య స్వభావాలు. జాగరూక స్వభావులు ప్రతి విషయంలో ఆచితూచి అడుగువేస్తారు. మంచీ చెడుల విచక్షణ పాటిస్తారు. ధర్మా ధర్మాలను గమనిస్తారు. ఏ విషయంలోనైతే దోషాన్ని కనిపెడతారో దాన్ని విడిచిపెడతారు. దేనిలోనైతే మేలును చూస్తారో దానిని అవలంబిస్తారు. అందుకు వ్యతిరేకంగా నిర్లక్ష్యపరులైన వారి స్వభావాలు పగ్గాలు లేనివి. తమకు ఏ మార్గం నచ్చితే దాన్నే అనుసరిస్తారు. అది ధర్మమైనది కావాల్సిన పనిలేదు. ఏ పని వారికి తోచితే దాన్ని చేసివేస్తారు. అది సత్యవంతం కావలసిన పనిలేదు. ఏ ఆహారం ఎదుటకు వస్తే దానిని తినేస్తారు. అది హలాల్ కానవసరం లేదు. ధర్మం-అధర్మం, మంచీ-చెడు, రుజువు అయినా, రుజువు లేకపోయినా దేన్నీ వారు లక్ష్యపెట్టరు.

ఏ పరిస్థితినయితే మనం ఇక్కడ "జాగరూకత" అంటున్నామో దానినే దివ్య ఖుర్ఆన్ "తఖ్వా"తో అభివర్ణించింది. ముత్తఖీ (దైవభీతిపరుడు) అయినవాడు తన ఆలోచన, ఆచరణల్లో నిర్లక్ష్యం వహించక, ప్రతి

విషయాన్ని సరైన విధంగా గ్రహించి ఆచరించే శ్రద్ధ కలిగి ఉంటాడు. చెడు నుంచి నష్టాన్నుండి తప్పించుకోగోరతాడు. మంచీ చెడుల శోధన కలిగి ఉంటాడు. ఇటువంటి వారే ధర్మబోధతో ప్రయోజనం పొందగలుగుతారు, సఫలురు కాగలరు అని దివ్య ఖుర్ఆన్ అంటోంది. ముత్తఖీలు అయినవారికి ఖుర్ఆన్, అభివృద్ధీ, సఫలతల మార్గం చూపుతుంది.

## ముత్తఖీలు అంటే ఎవరు?

హజ్రత్ ఉబై, హజ్రత్ ఉమర్‌తో ముళ్ళదారిలో ఎలా నడుస్తారు? అని అడగ్గా, హజ్రత్ ఉమర్ (రజి) సమాధానంగా, "ముళ్ళదారిలో జాగ్రత్తగా ముళ్ళను తప్పించుకుంటూ నడుస్తాను" అన్నారు. అందుకు హజ్రత్ ఉబై, "తఖ్వా" అంటే ఇదే" అని బదులిచ్చారు.

## ధార్మిక ఉదాహరణ

బఖరా సూరా 3వ ఆయత్‌లో ఇలా ఉంది : ముత్తఖీలయిన వారు నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు, ఎందుకంటే దైవభక్తిపరులు అంతిమ దిన శిక్ష నుండి కాపాడబడాలని కోరుకుంటారు. మరి నిర్లక్ష్యపరులయిన వారు నమాజు చేయరు. జకాత్ చెల్లించరు. ఎందుకంటే వారు పరలోకం పట్ల అశ్రద్ధతో ఉంటారు. పరలోకం పట్ల గల అశ్రద్ధ, నిర్లక్ష్యం వారికి తప్పనిసరిగా నష్టం చేకూరుస్తుంది.

## ప్రాపంచిక ఉదాహరణ

ఇద్దరు షుగర్ పేషెంట్లు ఉన్నారు. ఒకడు చక్కెర మరియు తీపి పదార్థాల పట్ల పత్యం పాటిస్తాడు. కనుక అతడు ప్రయోజనం పొందుతాడు. మరొకడు అజాగ్రత్తగా ఉంటూ, బాగా తీపి పదార్థాలు తింటాడు. మరణానికి చేరువ అవుతాడు. ముత్తఖీ (దైవభీతిపరుడు) ఎవరంటే ప్రాపంచిక నష్టాన్నుండి, పరలోక శిక్ష నుండి రక్షించుకోగోరేవాడు. ప్రవక్త (స) ప్రియ సహచరులు దైవభీతిపరులైన వారే, ఉహుద్ యుద్ధంలో జరిగిన నష్టానికి, ఎదురైన అపజయానికి కారణాలు అన్వేషించారు.

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు, "మీరు మీ నాయకునికి అవిధేయత చూపారు. అందువల్ల నష్టం కలిగింది." దైవప్రవక్త (స) 50 మంది సహాబాలను ఒకచోట నియమించారు. వారికి ఒక నాయకుడు ఉన్నారు. సహబాలు, ఇక ముందెన్నడూ నాయకునికి అవిధేయత చూపము అని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత వారు ఎటువెళ్ళినా వారికి విజయమే లభించింది.

ఇదేవిధంగా సారాయి వలన ఇహపరాలలో నష్టం కలుగుతుందని చెప్పబడగా, ప్రియ సహచరులు (రజి) సారాయి త్రాగడం మానివేశారు. ఎందుకంటే వారు ఇహపరాల నష్టం నుండి తప్పించుకోగోరేవారు, గత రెండు వందల ఏళ్ళ నుండి ప్రపంచంలో ముస్లింలు వధించబడుతున్నారు. సర్వనాశనం కావించబడుతున్నారు. 20 ఏండ్లుగా ఇరాక్ సర్వనాశనం చేయబడుతోంది. ఇటీవల అఫ్ఘానిస్తాన్ సర్వనాశనం చేయబడింది. అందుకు మనం దుఃఖించటమో, ఆరోపణలు చేయడమో చేస్తుంటాం. ఈ రెండు మార్గాలూ తప్పే.

దైవభీతిపరులు కేవలం ఆరోపణలు చేస్తూ కూర్చోరు. పైగా ఈ నష్టం ఎందుకు కలిగిందా అని ఆలోచిస్తారు. ఆలోచించినట్లయితే మనం సంఘటితంగా లేనందువల్లే ఈ నష్టం కలిగిందని సమాధానం లభిస్తుంది.

కనుక వెంటనే ముస్లింలు అందరూ సంఘటితులై తమను తాము శత్రువుల దాడి నుండి కాపాడుకుంటారు. అమెరికా విషయంలో దాని శక్తిలోని రహస్యం ఏమిటో ఆలోచిస్తారు. అమెరికా వద్ద విజ్ఞానపరమైన శక్తి ఉందని జవాబు లభిస్తుంది. కనుక ముస్లింలు అందరూ వైజ్ఞానిక రంగంలో పురోగమించినట్లయితే 25 ఏళ్ళలో బ్రహ్మాండమయిన శక్తిగా ఎదుగుతారు. శత్రువుల దాడి నుండి ఆత్మరక్షణ చేసుకోగలుగుతారు.

(6) నిస్సందేహంగా తిరస్కారులను నీవు భయపెట్టినా, భయపెట్టకపోయినా ఒక్కటే. వారు మాత్రం విశ్వసించరు. (7) అల్లాహ్ వారి హృదయాలపై, వారి చెవులపై ముద్ర వేసేశాడు. వారి కళ్ళపై తెరపడిపోయింది. వారికోసం ఘోరమైన శిక్ష ఉంది. (8) మరికొందరు (కపటులు), మేము అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించాం అంటారు. వాస్తవానికి వీరు విశ్వసించలేదు.

(9) వీరు అల్లాహ్‌ను, విశ్వాసులను మోసగింప చూస్తున్నారు. యదార్థానికి వీరే స్వయంగా మోసపోతున్నారు. కాని వీరు గ్రహించటం లేదు.

(10) వీరి హృదయాలలో (కాపట్య) రోగం ఉంది. ఆ రోగాన్ని అల్లాహ్ మరింత పెంచాడు. వీరికోసం దుఃఖ భరితమైన శిక్ష ఉంది. ఎందుకంటే వీరు అసత్యం పలుకుతారు.(11) భూమిపై కల్లోలాన్ని వ్యాపింపచేయకండి అని వీరితో అన్నప్పుడు "మేమయితే సంస్కరణ చేపట్టాం" అని అంటారు.

(12) జాగ్రత్త! అసలు కల్లోల కారకులు వీరే. కాని వీరు గ్రహించటం లేదు. (13) మీరు కూడ విశ్వసించండి అని వీరితో అన్నప్పుడు ఆ మూర్ఖులు విశ్వసించినట్లుగా మేమూ విశ్వసించాలా? అని జవాబిస్తారు. జాగ్రత్త! వీరే అసలు మూర్ఖులు. కాని ఆ విషయం వీరికి తెలియదు.(14) విశ్వాసులతో కలసినప్పుడు "మేము కూడా విశ్వాసులమే" అంటారు. తమ పెద్దల దగ్గరకు పోయినప్పుడు, "మేము మీ వెంటే ఉన్నాము, వాళ్ళతో కేవలం పరిహాసమాడుతున్నాము" అంటారు. (15) అల్లాహ్ కూడ వారితో పరిహాసమాడుతున్నాడు. వారి తలబిరుసుతనాన్ని మరింత పెంచుతూ పోతున్నాడు. (16) హితబోధకు బదులు మార్గభ్రష్టతను ఖరీదు చేసేవారు వీరే. వారికి ఈ వ్యాపారం లాభసాటి కాదు. వీరు సన్మార్గం పొందినవారు కాలేదు.

إِنَّ الَّذِينَ كَفَرُوا سَوَاءٌ عَلَيْهِمْ ءَأَنذَرْتَهُمْ أَمْ
لَمْ تُنذِرْهُمْ لَا يُؤْمِنُونَ ﴿6﴾
خَتَمَ اللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَعَلَىٰ سَمْعِهِمْ ۖ وَعَلَىٰ
أَبْصَارِهِمْ غِشَاوَةٌ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿7﴾ ع 1/7/1
وَمِنَ النَّاسِ مَن يَقُولُ آمَنَّا بِاللَّهِ وَبِالْيَوْمِ
الْآخِرِ وَمَا هُم بِمُؤْمِنِينَ ﴿8﴾
يُخَادِعُونَ اللَّهَ وَالَّذِينَ آمَنُوا وَمَا يَخْدَعُونَ إِلَّا
أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿9﴾
فِي قُلُوبِهِم مَّرَضٌ فَزَادَهُمُ اللَّهُ مَرَضًا ۖ
وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْذِبُونَ ﴿10﴾
وَإِذَا قِيلَ لَهُمْ لَا تُفْسِدُوا فِي الْأَرْضِ قَالُوا
إِنَّمَا نَحْنُ مُصْلِحُونَ ﴿11﴾
أَلَا إِنَّهُمْ هُمُ الْمُفْسِدُونَ وَلَٰكِن لَّا يَشْعُرُونَ ﴿12﴾
وَإِذَا قِيلَ لَهُمْ آمِنُوا كَمَا آمَنَ النَّاسُ قَالُوا
أَنُؤْمِنُ كَمَا آمَنَ السُّفَهَاءُ ۗ أَلَا إِنَّهُمْ هُمُ
السُّفَهَاءُ وَلَٰكِن لَّا يَعْلَمُونَ ﴿13﴾
وَإِذَا لَقُوا الَّذِينَ آمَنُوا قَالُوا آمَنَّا وَإِذَا خَلَوْا
إِلَىٰ شَيَاطِينِهِمْ قَالُوا إِنَّا مَعَكُمْ إِنَّمَا نَحْنُ
مُسْتَهْزِئُونَ ﴿14﴾
اللَّهُ يَسْتَهْزِئُ بِهِمْ وَيَمُدُّهُمْ فِي طُغْيَانِهِمْ
يَعْمَهُونَ ﴿15﴾
أُولَٰئِكَ الَّذِينَ اشْتَرَوُا الضَّلَالَةَ بِالْهُدَىٰ فَمَا
رَبِحَت تِّجَارَتُهُمْ وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿16﴾

దైవప్రవక్త (స) విజ్ఞానార్జనను విధిగా చేయవలసిన పని అని సెలవిచ్చారు.

అల్లామా హాలీ, తన గ్రంథం "ముసద్దసె హాలీ"లో 100 ఏళ్ళ క్రితం పేర్కొన్నారు, "ఏ అబ్ బహ్‌రో బర్ద్ రహే హై గవాహి, కె హై ఇల్మ్‌మే జోరే దస్తె ఇలాహీ". అంటే ప్రచండ శక్తి విజ్ఞానంలో ఉందని ప్రపంచానికంతటికీ స్పష్టమయింది. ఒక జాతి అభివృద్ధి సాధించటానికి 25 ఏళ్ళ వ్యవధి చాలు. మనం 5 ఏళ్ళ పిల్లవాడిని మొదటి తరగతిలో చేర్పిస్తే పి.హెచ్.డి. చేసేసరికి పిల్లవాడి వయస్సు 25కి చేరుకుంటుంది. 25 ఏళ్ళలో జాతి విద్యావంతమవుతుంది.

జాతి పురోభివృద్ధికి 25 ఏళ్ళు చాలు. కాని మనం 200 ఏళ్ళు కోల్పోయాము గదా. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై అమెరికా దాడిచేసి జపానుకు తీవ్రనష్టం కలిగించింది. అప్పుడు జపాను వారు ఆలోచించారు, తమకు నష్టం కలగటానికి కారణం ఏమిటి? అమెరికాకు గల శక్తిలోని రహస్యం ఏమిటి? విజ్ఞానం కారణంగా అమెరికా విజయం సాధించింది అన్న జవాబు లభిస్తుంది.

ప్రజలందరూ సైన్స్, టెక్నాలజీ రంగాలలో ప్రవేశించి రాత్రింబవళ్ళు కృషి చేయాలని జపాన్ చక్రవర్తి దేశమంతటా ప్రకటించాడు.

జపనీయులు కేవలం 25 ఏళ్ళలో వైజ్ఞానిక రంగంలో బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించారు. నేడు ప్రపంచంలో జపానీయులకు అమిత గౌరవం లభిస్తోంది.

ఖుర్ఆన్ ప్రకారం జాగరూకులై మెలిగేవారికి, నష్టాన్నుండి తప్పించుకునే వారికి మాత్రమే సకల విజయాలూ సంప్రాప్తమవుతాయి. నష్టాన్నుండి తప్పించుకోగోరువారు తమ లోపాల్ని దూరం చేసుకుంటారు. ముస్లింలలో ఐకమత్యం, విజ్ఞానం, ఆచరణ, నైతికతల్లో లోపం ఉంది. మనం సంఘటితులమై, విజ్ఞానవంతులం, కార్యసాధకులం, నీతిమంతులం అయిపోయినట్లయితే ప్రపంచంలో ప్రచండశక్తిగా ఎదగగలం. అన్ని విధాల నష్టాల నుండి ఆత్మరక్షణ చేసుకోగలుగుతాము.

**వివరణ :**

6 & 7 : ఈ ఆయతులలో తిరస్కారులైన వారు దైవగ్రంథాన్ని విశ్వసించరనీ, సత్యాన్ని అంగీకరించరనీ, మేధతో ఆలోచించరనీ, కళ్ళతో దృష్టాంతాలను వీక్షించరనీ, చెవులతో సత్యవచనాన్ని వినరనీ తెలియచేయబడుతోంది.

8 - 16 : మొదట ముత్తఖీలను గురించి చెప్పబడింది. ఇప్పుడు మునాఫికీన్ (కపటుల) గురించి చెప్పబడుతోంది. తిరస్కారాన్ని దాచిపెట్టి విశ్వాసాన్ని ప్రదర్శించేవారు, మేలును బహిరంగపరచి కీడును దాచిపెట్టేవారు కపటులు. మక్కాలో చిత్తశుద్ధి గలవారు ఉండేవారు. మదీనాలో చిత్తశుద్ధి గలవారితో పాటు కపటులు కూడా ముస్లింలలో వచ్చి చేరారు. ఒక రకంగా కపటులు, గట్టిగా ఇస్లాం వ్యతిరేకులు, కేవలం కలతలు రేపడానికే ఇస్లాంలో చేరారు. కొందరు కపటులు ప్రాపంచిక ప్రయోజనం ఆశించేవారు, మరికొందరు కపటులు ఇస్లాంనయితే సత్యధర్మంగా భావించేవారు కాని అజ్ఞానకాలపు ఆచారాలను, విధానాలను వదలి ఇస్లామీయ బోధనల ప్రకారం నడుచుకొనే ధైర్యం లేనివారు.

17 & 18 : ఈ కపటుల ఉదాహరణ ఇలా ఉంది. ఒక వ్యక్తి నిప్పు రాజేశాడు. ఆ వెలుతురులో ప్రతి వస్తువూ కనబడసాగింది. అయినా కొందరు, మాకు ఏ వస్తువూ కనబడటం లేదు. నలుపు, తెలుపుల వ్యత్యాసం తెలియటం లేదు అంటారు. అప్పుడు అల్లాహ్ దీపాన్ని ఆర్పివేస్తే, పూర్తిగా చీకటి అలుముకుంది. ఇప్పుడు ఏమీ కనబడదు. వారికి వెలుతురులోనే ఏమీ కనబడలేదు. ఇప్పుడు చీకటిలో ఏమీ కనబడటం లేదు. వీరు గ్రుడ్డివారు, చెవిటివారు, మూగవారు.

مَثَلُهُمْ كَمَثَلِ الَّذِى اسْتَوْقَدَ نَارًا ۚ فَلَمَّآ
اَضَآءَتْ مَا حَوْلَهٗ ذَهَبَ اللّٰهُ بِنُوْرِهِمْ وَتَرَكَهُمْ
فِىْ ظُلُمٰتٍ لَّا يُبْصِرُوْنَ ﴿17﴾

صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَرْجِعُوْنَ ۙ ﴿18﴾
اَوْ كَصَيِّبٍ مِّنَ السَّمَآءِ فِيْهِ ظُلُمٰتٌ وَّرَعْدٌ
وَّبَرْقٌ ۚ يَجْعَلُوْنَ اَصَابِعَهُمْ فِىْٓ اٰذَانِهِمْ مِّنَ
الصَّوَاعِقِ حَذَرَ الْمَوْتِ ؕ وَاللّٰهُ مُحِيْطٌۢ
بِالْكٰفِرِيْنَ ﴿19﴾

يَكَادُ الْبَرْقُ يَخْطَفُ اَبْصَارَهُمْ ؕ كُلَّمَآ اَضَآءَ
لَهُمْ مَّشَوْا فِيْهِ ۙ وَاِذَآ اَظْلَمَ عَلَيْهِمْ قَامُوْا ؕ
وَلَوْ شَآءَ اللّٰهُ لَذَهَبَ بِسَمْعِهِمْ وَاَبْصَارِهِمْ ؕ اِنَّ
اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿20﴾ ع 2 13 2

(17) వారి (కపటుల) ఉదాహరణ, (చీకటి రాత్రులు) నిప్పు రాజేసిన వ్యక్తిలాంటిది. అతడి చుట్టుప్రక్కల వస్తువులు ప్రకాశించసాగాయి. అల్లాహ్ వాటి ప్రకాశాన్ని హరింపజేశాడు. వారిని చీకటిలో వదలివేశాడు. ఇప్పుడు వారు ఏ వస్తువునూ చూడలేరు.(18) వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు. ఇప్పుడు వారు (సన్మార్గానికి) మరలజాలరు.(19) లేక ఈ కపటుల ఉదాహరణ, ఆకాశాన్నుండి కురిసే వర్షం లాంటిది. అందులో చీకట్లు, ఉరుములు మెరుపులు ఉన్నాయి. గర్జనలు, ఫెళ ఫెళారావాల కారణంగా, చావుకి భయపడి తమ వ్రేళ్ళను చెవులలో దోపుకుంటారు. అల్లాహ్ తిరస్కారులను చుట్టుముడతాడు.

(20) సమీపంలోనే పిడుగుపాటు వారి కంటి చూపును హరించనున్నది. ఉరుముతో మెరుపు మెరిసినపుడు వారు ఆ వెలుతురులో నడక నారంభిస్తారు. చీకటి ఆవరించినప్పుడు నిలబడి ఉండిపోతారు. అల్లాహ్ తాను కోరితే వారి చెవుల వినికిడి శక్తిని, కళ్ళతో చూసే శక్తిని తిరిగి లాక్కుంటాడు. ఆయన అన్నింటిపై అధికారం కలవాడు.

అల్లాహ్ తిరస్కారులకు, ముష్రికులకు, కపటులకు మనసు, మేధ, కళ్ళు, ముక్కు ఇచ్చాడు. వీళ్లు గనుక ఆలోచించి, అర్థం చేసుకుని ఉంటే సత్యాన్ని గ్రహించేవారు. కాని వారు మనస్సు మేధ, కళ్ళు, ముక్కులను ఉపయోగించక పోయినందువల్ల అల్లాహ్ వారి హృదయాలపై సీలు వేశాడు. కళ్ళపై పరదా కప్పాడు. ఇక ఇప్పుడు వీరు సత్యం వైపు మరలజాలరు.

19 : ఎప్పుడయినా జాతి నిర్మాణం లేదా సంస్కరణా కార్యం ఆరంభమయినప్పుడు మొదట కొన్ని పరీక్షలు కష్టాలు కూడా ఎదురవుతాయి. ఆ తర్వాత వృద్ధీ, విజయాలు ప్రస్ఫుటమవుతాయి. వానలు కురిసి పండ్లు, పూలు, పంటలు కళకళలాడతాయి. ప్రజలకు ఎంతో లాభం కలుగుతుంది. వర్షం కురిసినప్పుడు ఉరుములు, మెరుపులతో కురుస్తోంది. ఇది సహజమే. మబ్బులు కమ్ముకుని చీకట్లు ఆవరిస్తాయి.

ఇప్పుడు వివేకవంతుడయిన వ్యక్తి దృష్టి భూమిపై పడుతుంది. పండ్లు, పూలూ పండించటానికి ఇది అనువయిన సమయం అని గ్రహిస్తాడు. అతడు ఆ భూమిలో ఎంతో కష్టపడి, బాగా సంపాదిస్తాడు. పిరికివాడు, ఉరుములకు

| | |
|---|---|
| (21) ప్రజలారా! మిమ్మల్నీ మీకు పూర్వం వారినీ పుట్టించిన మీ ప్రభువును ఆరాధించండి. తద్వారా మీరు భయభక్తులు కలవారు కాగలుగుతారు. | يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱعۡبُدُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُمۡ<br>وَٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ ﴿21﴾ |
| (22) ఆయన మీ కోసం భూమిని పానుపుగానూ, ఆకాశాన్ని కప్పుగాను చేశాడు. ఇంకా ఆకాశాన్నుండి, నీళ్ళు కురిపించాడు. తద్వారా అనేక రకాల పంటలు పండించి మీకు ఉపాధి కల్పించాడు. ఇది మీకు తెలిసినప్పుడు అల్లాహ్‌కు సాటి కల్పించకండి. | ٱلَّذِي جَعَلَ لَكُمُ ٱلۡأَرۡضَ فِرَٰشٗا وَٱلسَّمَآءَ<br>بِنَآءٗ وَأَنزَلَ مِنَ ٱلسَّمَآءِ مَآءٗ فَأَخۡرَجَ بِهِۦ مِنَ<br>ٱلثَّمَرَٰتِ رِزۡقٗا لَّكُمۡۖ فَلَا تَجۡعَلُواْ لِلَّهِ أَندَادٗا<br>وَأَنتُمۡ تَعۡلَمُونَ ﴿22﴾ |
| (23) ఇంకా మేము మా దాసునిపై అవతరింపజేసిన గ్రంథంపై అనుమానం ఉంటే, ఇటువంటిదే మరో సూరాను మీరు తయారుచేసి తీసుకురండి. ఇందుకోసం అల్లాహ్‌ను తప్ప, మీ సహాయకుల నందరినీ పిలుచుకోండి. మీరే గనక సత్యవంతులు అయితే. | وَإِن كُنتُمۡ فِي رَيۡبٖ مِّمَّا نَزَّلۡنَا عَلَىٰ عَبۡدِنَا<br>فَأۡتُواْ بِسُورَةٖ مِّن مِّثۡلِهِۦ وَٱدۡعُواْ شُهَدَآءَكُم<br>مِّن دُونِ ٱللَّهِ إِن كُنتُمۡ صَٰدِقِينَ ﴿23﴾ |
| (24) ఒకవేళ మీరు గనక ఈ పని చెయ్యలేకపోతే, మరి మీరు (ఎన్నటికీ) చేయలేరు. ఎంత మాత్రమూ చేయలేరు, కనుక మనుష్యులూ, రాళ్ళు ఇంధనం కాగల ఆ అగ్నికి భయపడండి. అది సత్యాన్ని తిరస్కరించేవారి కోసం సిద్ధం చెయ్యబడింది. | فَإِن لَّمۡ تَفۡعَلُواْ وَلَن تَفۡعَلُواْ فَٱتَّقُواْ ٱلنَّارَ ٱلَّتِي<br>وَقُودُهَا ٱلنَّاسُ وَٱلۡحِجَارَةُۖ أُعِدَّتۡ<br>لِلۡكَٰفِرِينَ ﴿24﴾ |

భయపడి ఇంట్లోనే కూర్చుండిపోతాడు. గర్జనలు, పెద్ద శబ్దాలకు భయపడి వానవల్ల ఎటువంటి ప్రయోజనమూ పొందలేడు. ఎందుకంటే అతని దృష్టి వానపై లేదు. ఉరుములు మెరుపులపై ఉంది. సత్యం కోసం, ఇస్లాం కోసం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేడు. ఇస్లాం కోసం కాస్తంత త్యాగం చేసే ధైర్యం లేదు. సత్యం కోసం కొంత నష్టం భరించే శక్తి లేదు. వర్షం దేవుని కారుణ్యం అయినట్లే ఇస్లాం కూడ, దైవకారుణ్యం, శుభమూనూ.

21. అల్లాహ్ మానవులందరికీ చెబుతున్నాడు : మీ సృష్టికర్త, ఉపాధి ప్రదాత అయిన వాడినే ఆరాధించండి. అల్లాహ్ తప్ప మరో సృష్టికర్త, ఉపాధి ప్రదాత ఎవరూ లేరు. కనుక ఇతరుల్ని ఆరాధించకండి.

23. ఒకవేళ మీరు ఖుర్‌ఆన్ దైవగ్రంథం అనే విషయంలో అనుమానిస్తూ, అది మానవ లిఖితం అని అనేమాట అయితే మీరు ప్రపంచ మానవులందరి తోడ్పాటుతో ఖుర్‌ఆన్‌లోని ఏదైనా ఒక సూరాకు జవాబివ్వండి. మీరు జవాబు ఇవ్వలేనట్లయితే, ఖుర్‌ఆన్ దైవగ్రంథమని ఒప్పుకోండి.

وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ جَنّٰتٍ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ؕ كُلَّمَا رُزِقُوْا مِنْهَا مِنْ ثَمَرَةٍ رِّزْقًا ۙ قَالُوْا هٰذَا الَّذِىْ رُزِقْنَا مِنْ قَبْلُ ۙ وَاُتُوْا بِهٖ مُتَشَابِهًا ؕ وَلَهُمْ فِيْهَآ اَزْوَاجٌ مُّطَهَّرَةٌ ۙ وَّهُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿25﴾

25) విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గం ఉందని వారికి శుభవార్త నివ్వండి. వారు తినడానికి ఫలాలు ఇవ్వబడినప్పుడల్లా అవి భూలోకంలోని పళ్ళను పోలి ఉంటాయి. 'ఇవే మాకు ఇంతకు ముందు కూడ (భూలోకంలో) ఇవ్వబడ్డాయి' అని వారంటారు. వారి కోసం స్వర్గంలో పరిశుద్ధులైన భార్యలు ఉంటారు. ఇంకా వారు శాశ్వతంగా స్వర్గంలోనే ఉంటారు.

اِنَّ اللّٰهَ لَا يَسْتَحْىٖٓ اَنْ يَّضْرِبَ مَثَلًا مَّا بَعُوْضَةً فَمَا فَوْقَهَا ؕ فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا فَيَعْلَمُوْنَ اَنَّهُ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ۚ وَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَيَقُوْلُوْنَ مَاذَآ اَرَادَ اللّٰهُ بِهٰذَا مَثَلًا ۘ يُضِلُّ بِهٖ كَثِيْرًا ۙ وَّيَهْدِىْ بِهٖ كَثِيْرًا ؕ وَمَا يُضِلُّ بِهٖٓ اِلَّا الْفٰسِقِيْنَ ۙ﴿26﴾

(26) దోమ లేక అంతకన్నా అల్పమయిన వస్తువులను ఉదాహరణగా చెప్పడానికి అల్లాహ్ సిగ్గుపడడు. విశ్వాసులయితే ఆ ఉదాహరణ నిస్సందేహంగా సత్యమని నమ్ముతారు. "అల్లాహ్‌కు ఈ ఉదాహరణతో పనేంటి?" అని తిరస్కారులయిన వారు అంటారు. ఈ ఉదాహరణ ద్వారా అల్లాహ్ అనేకులను దారి తప్పిస్తాడు. ఇంకా అనేకమందికి రుజుమార్గం చూపిస్తాడు. దుర్మార్గులను, చెడ్డవారిని మాత్రమే దారి తప్పిస్తాడు.

الَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْۢ بَعْدِ مِيْثَاقِهٖ ۖ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيُفْسِدُوْنَ فِى الْاَرْضِ ؕ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿27﴾

(27) వీరు అల్లాహ్‌తో దృఢంగా చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారు. అల్లాహ్ కలపవలసిందిగా ఆదేశించిన దానిని వీరు విడదీస్తారు. భూమిపై కల్లోలం రేపుతారు. వీరే (ఈ దుర్మార్గులే) నష్టంలో ఉంటారు.

25. స్వర్గంలోని ఫలాల్ని చూశాక వారికి ఇహలోకంలోని ఫలాలు గుర్తుకు వస్తాయి. చూడ్డానికి అవి ఇక్కడి పళ్ళను పోలి ఉంటాయి. కాని రుచిలో, రంగులో, సైజులో, ఆకారంలో బొత్తిగా వేరుగా ఉంటాయి. స్వర్గంలోని భాగ్యాల విషయంలో హదీసులు ఉన్నాయి. హదీసె ఖుద్సీలో అల్లాహ్ సెలవిచ్చాడని దైవప్రవక్త (స) చెప్పారు, "నేను నా సజ్జనులయిన దాసుల కోసం స్వర్గంలో ఏర్పాటు చేసిన అనుగ్రహ భాగ్యాలను ఏ కళ్ళు ఇంతవరకూ చూడలేదు. ఏ చెవులూ వినలేదు. ఎవరి హృదయంలోను వాటి భావన కలలో కూడా రాలేదు." (బుఖారీ, ముస్లిం)

26. తిరస్కారులు మొదట ఖుర్ఆన్ దైవగ్రంథం కాదనీ, అది మానవ కల్పితమనీ అనుమానించారు. కాని దాని ఛాలెంజ్‌కు జవాబియ్యలేకపోయారు. ఇప్పుడు ఇందులో దోమ, ఈగల ప్రస్తావన ఉంది. కనుక దైవగ్రంథం కాదన్నారు. వివరించడానికి ఈ ఉదాహరణ చాలా బాగుంది. ఒక పాలు త్రాగే పసివాడు ఈగను తోలగలడు. కాని విగ్రహాలకు తమపై వాలే ఈగను కూడ తోలగల శక్తిలేదు. పసిపిల్లవాని కన్నా బలహీనమైన విగ్రహం దైవం ఎట్లా కాగలదు?

كَيْفَ تَكْفُرُوْنَ بِاللّٰهِ وَكُنْتُمْ اَمْوَاتًا
فَاَحْيَاكُمْ ۚ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ثُمَّ
اِلَيْهِ تُرْجَعُوْنَ ﴿28﴾

(28) మీరు అల్లాహ్‌ను ఎలా తిరస్కరిస్తారు? మీరు నిర్జీవులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీకు ప్రాణం పోశాడు. తిరిగి ఆయనే మీకు మరణాన్నిస్తాడు, ఆయనే మిమ్మల్ని తిరిగి బ్రతికిస్తాడు. మీరంతా ఆయన వైపుకే మరలించబడతారు.

هُوَ الَّذِيْ خَلَقَ لَكُمْ مَّا فِي الْاَرْضِ جَمِيْعًا ۗ ثُمَّ
اسْتَوٰٓى اِلَى السَّمَآءِ فَسَوّٰىهُنَّ سَبْعَ سَمٰوٰتٍ ؕ
وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿29﴾ ع 3 9 3

(29) ఆయనే మీ కోసం భూమిలోని అన్ని వస్తువులనూ పుట్టించాడు. ఆకాశం వైపు శ్రద్ధ వహించాడు. దాన్ని సరిగ్గా ఏడు ఆకాశాలుగా చేశాడు. ఆయన ప్రతి వస్తువునూ బాగా ఎరుగును.

وَاِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ اِنِّيْ جَاعِلٌ فِي الْاَرْضِ
خَلِيْفَةً ؕ قَالُوْٓا اَتَجْعَلُ فِيْهَا مَنْ يُّفْسِدُ فِيْهَا
وَيَسْفِكُ الدِّمَآءَ ۚ وَنَحْنُ نُسَبِّحُ بِحَمْدِكَ
وَنُقَدِّسُ لَكَ ؕ قَالَ اِنِّيْٓ اَعْلَمُ مَا لَا تَعْلَمُوْنَ ﴿30﴾

(30) ఇంకా మీ ప్రభువు దూతలతో "నేను భూమిపై ఒక ఖలీఫా (ప్రతినిధి)ని సృష్టించబోతున్నాను" అని చెప్పినప్పుడు వారు, "భూమిలో కల్లోలం సృష్టించే, రక్తపాతానికి పాల్పడే ప్రతినిధిని ఎందుకు పుట్టిస్తున్నావు? మేము నీ ఘనతను, పరిశుద్ధతను కొనియాడుతున్నాము కదా!" అన్నారు. "నేను ఎరిగిన దానిని మీరెరుగరు'' అని అల్లాహ్ సెలవిచ్చాడు.

30. అల్లాహ్ తాను భూమిపై ఒక ప్రతినిధిని సృష్టించబోతున్నానని తెలిపినపుడు, దైవదూతలు, "అతడు భూమిపై కల్లోలం, తిరుగుబాటు లేవదీస్తాడు. రక్తపాతానికి ఒడిగడతాడుగదా" అన్నారు. నేనెరిగిన దానిని మీరెరుగరు అని అల్లాహ్ జవాబిచ్చాడు. దైవదూతలు ఖలీఫాని ఎరుగరు. కాబట్టి కల్లోలం రేపుతాడని భావించారు. ఖలీఫాని అల్లాహ్ ఎరుగును. అతడు కల్లోలం వ్యాపింపజేయడని అల్లాహ్‌కు తెలుసు. ఎందుకంటే ఖలీఫా సంఘానికి నాయకుడు. అతడు సంఘం ఎదుట దైవాజ్ఞల్ని వివరిస్తాడు. పూర్తి సంఘం అతడికి విధేయత చూపుతుంది. కాబట్టి ఖలీఫా మరియు సంఘం దైవాదేశాల్ని పాలిస్తారు. దైవ చట్టానికి అనుగుణంగా జీవితం గడుపుతారు. మరి అలాంటప్పుడు కల్లోలం ఎందుకు రేగుతుంది?

హ॥జ్రత్ ముహమ్మద్ (స), దైవప్రవక్త మరియు సంఘానికి నాయకులు. ఆయన (స) ప్రజలను ఖుర్ఆన్, హదీసుల చట్టంపై నడిపారు. దైవకృప వల్ల అన్ని వైపులా శాంతీ, రక్షణ ఏర్పడ్డాయి. కల్లోలం, తిరుగుబాటు మచ్చుకైనా లేకుండా పోయాయి. ఆయన (స) తర్వాత హ॥జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి), ముస్లింల ఖలీఫా అయ్యారు. ఆయన కూడ ఖుర్ఆన్ హదీసుల బోధనల ప్రకారం తానూ నడిచారు. ముస్లింలనూ నడిపారు. అన్ని వైపులా న్యాయం, సమానత్వం వెల్లివెరిసింది. ఆయన తర్వాత హ॥జ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) ముస్లింల అమీరు అయ్యారు. ఆయనతో పాటు ముస్లింలందరూ దైవచట్టాన్ని అమలు చేశారు. అందువల్ల అన్నిచోట్ల శాంతీ, సుఖాలు వర్ధిల్లాయి. ఎక్కడా ఎటువంటి కలతలు, కల్లోలాలు సంభవించలేదు. మనకు ఖలీఫా గానీ, అమీరుగానీ లేనప్పుడు, అల్లాహ్ మన జీవితానికి అందించిన వ్యవస్థా విధానం ఏదీ లేనప్పుడు కలతలు, కలహాలు జరగటం సహజమేకదా! అందుకు

| | |
|---|---|
| وَعَلَّمَ اٰدَمَ الۡاَسۡمَآءَ كُلَّهَا ثُمَّ عَرَضَهُمۡ عَلَى الۡمَلٰٓـئِكَةِ فَقَالَ اَنۡۢبِـــُٔوۡنِىۡ بِاَسۡمَآءِ هٰٓؤُلَآءِ اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ﴿31﴾ | (31) అల్లాహ్ ఆదమ్‌కు అన్ని వస్తువుల పేర్లను నేర్పాడు. తరువాత వాటిని దూతల ఎదుట ఉంచి, "మీరే గనక సత్యవంతులయితే ఆ వస్తువుల పేర్లను తెలుపండి" అన్నాడు. (32) ఆ దైవదూతలందరూ పలికారు, "ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. నీవు మాకు ఎంతగా నేర్పించావో అంతే జ్ఞానం మాకు ఉంది. నిస్సందేహంగా నీవే అన్నీ ఎరిగినవాడివి, ఉపాయశాలివి. |
| قَالُوۡا سُبۡحٰنَكَ لَا عِلۡمَ لَنَآ اِلَّا مَا عَلَّمۡتَنَا ؕ اِنَّكَ اَنۡتَ الۡعَلِيۡمُ الۡحَكِيۡمُ﴿32﴾ | |
| قَالَ يٰٓـاٰدَمُ اَنۡۢبِئۡهُمۡ بِاَسۡمَآئِهِمۡ ۚ فَلَمَّاۤ اَنۡۢبَاَهُمۡ بِاَسۡمَآئِهِمۡ ۙ قَالَ اَلَمۡ اَقُل لَّـكُمۡ اِنِّىۡٓ اَعۡلَمُ غَيۡبَ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ۙ وَاَعۡلَمُ مَا تُبۡدُوۡنَ وَمَا كُنۡتُمۡ تَكۡتُمُوۡنَ﴿33﴾ | (33) ఆ వస్తువుల పేర్లను తెలుపమని అల్లాహ్ ఆదమ్‌తో అన్నాడు. ఆదమ్ వాటి పేర్లను తెలుపగా అల్లాహ్ పలికాడు : నేను భూమి ఆకాశాల అగోచర వస్తువులన్నింటినీ ఎరుగుదునని, మీరు బహిరంగపరిచేవీ, మీరు దాచి ఉంచేవీ అన్నింటినీ ఎరుగుదునని నేను మీకు ముందే చెప్పలేదా! |

స్పష్టమయిన నిదర్శనం, ఇస్లాంకు పూర్వం, దైవప్రవక్త (స)కు పూర్వం కలతలు, కల్లోలాలు, హత్యలూ, అరాచకాలు విచ్చలవిడిగా కొనసాగాయి. మద్యపానం, వ్యభిచారం సర్వసామాన్యమై ఉండేవి. దైవప్రవక్త (స) ప్రవక్తగా వచ్చి, ఇస్లాం చట్ట విధానాన్ని నడిపించగా అన్నివైపులా శాంతీ, రక్షణ వెల్లివిరిసాయి. చెడులు అంతమై మేళ్ళు సర్వవ్యాప్తం అయ్యాయి. ఈనాడు మనకు ఒక అమీరు (నాయకుడు) ఉండాలి. అతడు మనల్ని దైవాదేశం పైన నడపాలి. మనం ఇస్లామీ చట్టంపై నడవగలగాలి. అలా జరిగితే (ఇన్షాఅల్లాహ్) దైవ చిత్తమయితే ఎటుచూసినా దైవకారుణ్యమే కారుణ్యం కానవస్తుంది.

ఈనాడు మనం స్వేచ్ఛా జీవితం గడుపుతున్నాం. మనకు ఒక అమీరు లేదు. మన జీవితం ఖుర్ఆన్ హదీసుల ప్రకారమూ లేదు. మన జీవితంలో స్వార్థం ఉంది. మన కోరికలున్నాయి. ప్రాపంచిక ఆచారాలూ రివాజులూ ఉన్నాయి.

ఇటువంటి జీవితం సరికాదు. దీన్నుండి, మనం తౌబా చేయాలి. దైవప్రవక్త (స) ఆదేశించారు, "ముగ్గురు ముస్లింలు ఒక నగరంలో గాని, ఒక అడవిలో గానీ ఉంటే తమలో ఒకరిని అమీరుగా చేసుకోవాలి." (సహీహ్ ఇబ్నె హిబ్బాన్–సం. 1, పేజి–14)

ఇంకా దైవచట్టం ప్రకారం అమీరుకు లోబడి జీవితం గడిపితే ఇన్షాఅల్లాహ్ ఎటు చూసినా శాంతీ సుఖమూ ఉంటాయి. సంఘ జీవితంలో శాంతి ఉంది. విశృంఖల జీవితంలో కల్లోలం ఉంది.

31. విజ్ఞానం ఆవశ్యకత, శ్రేష్ఠతల ప్రాముఖ్యతను దైవప్రవక్త (స) నొక్కి వక్కాణించారు. విద్యార్జన ప్రతి ముస్లింపై విధిగా ఉంది. చెప్పడానికి, ఆచరించటానికి పూర్వం విద్య అవసరం. ఏం చెప్పాలి? ఏం ఆచరించాలి? కనుక అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని తెలుసుకోండి. (సహీహ్ బుఖారీ – కితాబుల్ ఇల్మ్).

నిస్సందేహంగా ఉలమా (విద్వాంసులు) ప్రవక్తల వారసులు. ఎవరియితే విద్యార్జన కోసం బయలుదేరుతారో

| | |
|---|---|
| (34) ఆదమ్‌కు సజ్దా చేయమని మేము దూతలను ఆదేశించినప్పుడు వారందరూ సజ్దాలో (సాష్టాంగ) పడిపోయారు. కాని ఇబ్లీస్ తిరస్కరించాడు. అహంకారంతో తిరస్కారులలో చేరిపోయాడు. | وَاِذۡ قُلۡنَا لِلۡمَلٰٓـئِكَةِ اسۡجُدُوۡا لِاٰدَمَ فَسَجَدُوۡٓا اِلَّاۤ اِبۡلِيۡسَؕ اَبٰى وَاسۡتَكۡبَرَٞ وَكَانَ مِنَ الۡكٰفِرِيۡنَ ﴿34﴾ |

(బుఖారీ) వారికి అల్లాహ్ స్వర్గమార్గం సులభం చేశాడు (బుఖారీ). "వెళ్ళు, నీ భార్యాపిల్లలకు, ఇంటిలోని వారికి విద్య నేర్పించు" అని దైవప్రవక్త (స) మాకు ఆదేశించారని హ॥జ్రత్ మాలిక్ ఇబ్నుల్ హువైరిస్ అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 5549)

దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "తన బానిస స్త్రీకి విద్యనేర్పి, మంచీ మర్యాద నేర్పి, ఆ తర్వాత ఆమెకు స్వేచ్ఛనిచ్చి, ఆమెను వివాహం చేసుకున్న వ్యక్తికి రెండు విధాల పుణ్యం లభిస్తుంది" (ఒకటి స్వేచ్ఛ ప్రసాదించి, పెళ్ళి చేసుకున్నందుకు, మరొకటి విద్య నేర్పినందుకు). (బుఖారీ – హ.నెం. 2358) సహాబాలు విద్యకు ప్రాధాన్యం ఇచ్చేవారు. వారూ విద్యను అభ్యసించేవారు. తమ భార్యాబిడ్డలకూ విద్య నేర్పేవారు. తమ సేవకురాళ్ళకూ, విద్య నేర్పేవారు. అల్లాహ్ సృష్టితాలలో దైవదూతలు, జిన్నులు మరియు మానవులు ప్రముఖ ప్రాణులు. వీరిలో ఉత్తమ ప్రాణులు ఎవరు? అన్న ప్రశ్న తలయెత్తగా అల్లాహ్ వారికి ఒక పరీక్ష పెట్టాడు. అది విద్యాజ్ఞానానికి సంబంధించినది. అల్లాహ్ దైవదూతలకు ఆ వస్తువుల పేర్లను అడగ్గా వారు చెప్పలేకపోయారు. వారికి ఆ వస్తువులకు సంబంధించిన జ్ఞానం లేదు మరి!

ఆదమ్‌ను ఆ వస్తువుల పేర్లు చెప్పమన్నప్పుడు వెంటనే ఆ వస్తువుల పేర్లను తెలిపారు. ఇలా ఆదమ్ విజ్ఞానం కారణంగా ప్రాణులందరిలోకెల్లా శ్రేష్ఠునిగా నిర్ణయించబడ్డారు.

కాబట్టి శ్రేష్ఠత, ఉత్తమ స్థానం జ్ఞానం కారణంగానే లభించింది. విద్య కారణంగానే దైవదూతలకన్నా శ్రేష్ఠులుగా, విద్య కారణంగానే జిన్నాతులకంటే శ్రేష్ఠులుగా పరిగణింపబడ్డారు. ఈ సంఘటన ఖుర్ఆన్‌లో పలుచోట్ల పలుమార్లు ప్రస్తావించబడింది. ఖుర్ఆన్ 1400 వందల ఏళ్ళ నుండి మన వద్ద ఉంది. వాస్తవానికి మిగతా అందరికన్నా ముస్లింలు విద్యా రంగంలో ముందు ఉండవలసింది. ప్రపంచంలోని అన్ని కళలలో అందరికీ ఆచార్యులు కావలసింది.

నేటికయినా ముస్లింలు విద్య వైపు శ్రద్ధవహించి 100 శాతం విద్యారంగంలో ప్రవేశించినట్లయితే ఇన్షాఅల్లాహ్ 20, 25 సంవత్సరాలలో ముస్లింలు ప్రపంచానికి ఇమామ్‌లు కాగలుగుతారు.

క్రైస్తవులు భారతదేశంలో 3 శాతమే ఉన్నారు. కాని 40 శాతం విద్యా సంస్థలు వారి అధీనంలో ఉన్నాయి. మంచి స్కూళ్ళు, కాలేజీలు వాళ్ళు నడుపుతున్నారు. మనం ముస్లింలం. జనాభాలో 20 శాతం ఉన్నాం. కాని విద్య అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉన్నాం. అంటే మెజారిటీ ముస్లింలు నిరక్షరాస్యులు. ఇంతపెద్ద సంఖ్యలో విద్యాగంధం సోకని జాతి ఏవిధంగా విజయం సాధించగలుగుతుంది? ఏవిధంగా ప్రపంచంలో గౌరవం పొందగలుగుతుంది?

దైవప్రవక్త (స) కాలంలో 100 శాతం ముస్లింలు అక్షరాస్యులు పిల్లలూ, వృద్ధులూ, యువకులూ, స్త్రీలు కూడా ఉన్నారు. అప్పటి తిరస్కారులు 95 శాతం అజ్ఞానులు. ఈనాడు ముస్లింలు 100 శాతం అక్షరాస్యత సాధించవలసిన అవసరం ఉంది.

ధార్మిక విద్య, ప్రాపంచిక విద్య రెండు రకాల విద్యనూ అభ్యసించాలి. మనకు ధార్మికతా కావాలి, ప్రాపంచికతా కావాలి.

| | |
|---|---|
| (35) ఆదమ్ (అ)తో మేము పలికాము : "నీవూ నీ భార్యా స్వర్గంలో ఉండండి. మీ ఇష్టం వచ్చినచోట బాగా తినండి, కాని ఆ చెట్టు దరిదాపులకు వెళ్ళకండి లేదంటే మీరు దుర్మార్గులలో చేరిపోగలరు. | وَقُلْنَا يَٰٓـَٔادَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ وَكُلَا مِنْهَا رَغَدًا حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ﴿35﴾ |
| (36) కాని షైతాను వారిని ఏమార్చాడు. వారిని అక్కడ్నించి తొలగించాడు. "దిగిపోండి, మీరు పరస్పరం శత్రువులు, ఒక నిర్ణీతకాలం వరకు మీరు భూమిపై ఉండి, ప్రయోజనం పొందాలి." | فَاَزَلَّهُمَا الشَّيْطٰنُ عَنْهَا فَاَخْرَجَهُمَا مِمَّا كَانَا فِيْهِ وَقُلْنَا اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ وَلَكُمْ فِى الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿36﴾ |
| (37) ఆదమ్ (అ) తన ప్రభువు నుండి దుఆ చేసే కొన్ని వాక్యాలను నేర్చుకున్నారు. అల్లాహ్ ఆయన తౌబా (పశ్చాత్తాపాన్ని) అంగీకరించాడు. నిస్సందేహంగా ఆయన తౌబా స్వీకరించేవాడూ, కరుణించేవాడూను. | فَتَلَقّٰٓى اٰدَمُ مِنْ رَّبِّهٖ كَلِمٰتٍ فَتَابَ عَلَيْهِ اِنَّهٗ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿37﴾ |

34. అల్లాహ్, ఆదమ్‌ను ఖలీఫాగా చేసినట్లు విద్యా భాగ్యంతో సుసంపన్నం చేసినట్లు గత ఆయత్‌లలో వివరించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఆదమ్‌కు సజ్దా చేయమని అల్లాహ్ దూతలకు ఆదేశించిన విషయం తెలియచేయబడుతోంది. దీనిని బట్టి మానవుని శ్రేష్ఠత, ఆధిక్యత వెల్లడి అవుతోంది. దూతలు ఆదమ్‌కు చేసిన సజ్దా ఆరాధనా పూర్వకమయింది కాదు. అది వినయ విధేయతలతో కూడిన అభివాదమే. అలా చేయటం ఆరంభ కాలంలో ధర్మసమ్మతమైనది. ఇప్పుడు మాత్రం సమ్మతం కాదు. ఇప్పుడు అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ ఏ విధమయిన సజ్దా అయినా చేయకూడదు.

36) ఒకసారి ఆదమ్ (అ) మరియు మూసా (అ) కలుసుకున్నారు. మూసా (అ) ఆదమ్ (అ)ను అడిగారు. "అందర్నీ కష్టాలపాలుచేసి, స్వర్గం నుంచి తొలగింపజేసింది తమరే కదూ?" అందుకు మూసా (అ) అన్నారు – "నీవు మూసా (అ)వి కదూ! అల్లాహ్ తన ప్రవక్తగా చేసి తనకు ప్రియతమునిగా చేసుకున్నది నిన్నేగదూ, నీపై తౌరాత్ (గ్రంథాన్ని) అవతరింపజేశాడు." హజ్రత్ మూసా (అ) అన్నారు, "అవును, నిజమే." ఆదమ్ (అ) అడిగారు, "నీవు తౌరాత్‌లో, అల్లాహ్ ఈ విషయాన్ని నా జాతకంలో నేను పుట్టక మునుపే రాసేశాడని చదవలేదా?"

మూసా (అ) అన్నారు, "అవును". (ఈ విషయం తౌరాత్‌లో ఉంది). దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "ఈవిధంగా జరిగిన సంవాదనలో మూసా (అ)దే పైచేయి అయింది." (బుఖారీ)

ఇప్పటి వరకు ఆయత్‌ల వివరణ :

ఆయత్ నెం. 1 నుండి 39 వరకు ఉపోద్ఘాతం. ఇందులో ముత్తఖీలు, తిరస్కారులు, మునాఫిక్‌లు, యూదుల ప్రస్తావన ఉంది. ఆదమ్ (అ) ప్రాతినిధ్యంతో అసూయతో కూడిన షైతాను వ్యతిరేకత వరకు ఈ ఉపోద్ఘాతం పూర్తి అయింది. దైవదూతలు ఆదమ్ ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకించటం, ఆక్షేపణకు జవాబు దొరికాక సంతృప్తి చెందటం, దైవప్రవక్త (స) ఆహ్వానం, సందేశంలోని కొన్ని అంశాలు గ్రహించని కారణంగా ఆరంభంలో ఆయన (స) దైవదౌత్యం (రిసాలత్) విషయంలో, వ్యతిరేకించిన వారి వ్యతిరేకతకు సమాధానం. కాని వారు సహృదయులు, ధర్మనిరతి గలవారు. అసూయాపరులు, మంకుపట్టు గలవారు కాదు. అందువలన అసలు వాస్తవం తేట తెల్లం కాగానే ఆయన (స)కు సహాయకులు అయి, సమర్థించారు.

| | |
|---|---|
| (38) "మీరంతా ఇక్కడ్నించి వెళ్ళిపోండి. మీ దగ్గరకు నా హితబోధ వచ్చినప్పుడల్లా దాన్ని అనుసరించే వారికి ఎటువంటి భయమూ, విచారమూ ఉండవు" అని మేము చెప్పాము. | قُلْنَا اهْبِطُوْا مِنْهَا جَمِيْعًا ۚ فَاِمَّا يَاْتِيَنَّكُمْ مِّنِّيْ هُدًى فَمَنْ تَبِعَ هُدَايَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿38﴾ |
| (39) మరి తిరస్కరించేవారూ, మా వాక్యాలను ధిక్కరించే వారు నరకవాసులు, వారు శాశ్వతంగా అందులోనే ఉంటారు. | وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ۧ ﴿39﴾ ع 4 10 4 |
| (40) ఓ ఇస్రాయీలు సంతతివారలారా! మీపై నా అనుగ్రహాన్ని గుర్తుచేసుకోండి. నాతో చేసుకున్న ఒప్పందాన్నీ, ప్రమాణాన్నీ పూర్తిచేయండి. అలా చేస్తే నేను మీకు చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తాను. నాకు భయపడండి. | يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ اذْكُرُوْا نِعْمَتِيَ الَّتِيْٓ اَنْعَمْتُ عَلَيْكُمْ وَاَوْفُوْا بِعَهْدِيْٓ اُوْفِ بِعَهْدِكُمْ ۚ وَاِيَّايَ فَارْهَبُوْنِ ﴿40﴾ |

తద్భిన్నంగా, వంశం, అధికారం కారణంగా వచ్చిన దర్పం, గర్వం, లేదా అసూయ కారణంగా దైవప్రవక్త (స) ను వ్యతిరేకించిన యూదులు, ఖురైష్ నాయకులు వ్యతిరేకత, షైతాన్ వ్యతిరేకతకు నమూనా. షైతాను శత్రుత్వం, అసూయ ఎంత అధికంగా ఉన్నప్పటికీ ఆదమ్ (అ) ఔన్నత్యం పెద్దరికం, ఖిలాఫత్ చెక్కుచెదరలేదు. అదేవిధంగా యూదులు, ముష్రికుల వ్యతిరేకత, విరోధం ఉన్నప్పటికీ దైవప్రవక్త (స) ప్రవక్త పదవి, దైవదౌత్యం స్థిరంగా ఉన్నాయి. ఇంకా విజయం కూడా లభించింది అన్న విషయం ఆదమ్ (అ) వృత్తాంతం వల్ల స్పష్టం అవుతోంది. దైవదూతలను ఆదమ్ (అ) కు సజ్దా చేయమని అల్లాహ్ ఆదేశించినప్పుడు వెంటనే వారు సజ్దాలో పడిపోయిన ప్రస్తావన ఈ సంఘటనలో ఉంది. మానవుడు దైవదూతల వలెనే వెంటనే దైవాదేశాన్ని పాటించటం అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. ఈ సంఘటనలో ఆదమ్ (అ) ప్రస్తావన ఉంది. అల్లాహ్ ఆదమ్ (అ) ను చెట్టు దరిదాపులకు పోవద్దని శాసించినప్పుడు వారు చెట్టు దగ్గరకు ఎందుకు వెళ్ళారు? ఆదమ్ (అ) మరియు హవ్వా (అ) తమ తప్పును అంగీకరించి తౌబా, ఇస్తగ్‌ఫార్ చేయగా అల్లాహ్ వారి తప్పును క్షమించాడు. మానవుడు తన తప్పును అంగీకరించడం అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. తౌబా, ఇస్తగ్‌ఫార్ చేస్తే అల్లాహ్ క్షమించడానికి సిద్ధం.

అదేవిధంగా ఈ సంఘటనలో షైతాన్ ప్రస్తావన ఉంది. "నేను ఆజ్ఞాపించినప్పటికీ నీవు ఆదమ్ (అ) కు సజ్దా ఎందుకు చేయలేదు" అని అడిగినప్పుడు షైతాన్ తన తప్పును అంగీకరించలేదు. "నేను అధికుణ్ణి, యోగ్యుణ్ణి. ఆదమ్ (అ) విషయంలో నీ ఆదేశం నాకిష్టం లేదు" అన్నాడు. అందుకు అల్లాహ్ ఆగ్రహించాడు. శాపనార్థాలు పెట్టి ఆకాశాన్నుండి భూమిపైకి విసిరివేశాడు. మనిషి తప్పుచేసి, తన తప్పును ఒప్పుకోక, తప్పుమీద తప్పు చేస్తూ పోతే – అల్లాహ్‌కు ఇటువంటి షైతానీ స్వభావం నచ్చదు. ఈనాడు చాలామంది ముస్లింలు నమాజ్ చేయడం లేదు. ఈ విషయాన్ని వారి దృష్టికి తెచ్చినప్పటికీ నమాజ్ చేయరు. అంటే తప్పుమీద తప్పు చేస్తూ ఉన్నారు. ఇదీ షైతానీ చేష్ట.

40. గత ఆయత్‌లలో హజ్రత్ ఆదమ్ (అ) పై దైవానుగ్రహాల ప్రస్తావన ఉంది. ఇప్పుడు బనీ ఇస్రాయీల్‌కు ప్రసాదించబడిన మహాభాగ్యాలను ఉదాహరిస్తూ యూదులకు ఖుర్‌ఆన్‌ను, దైవప్రవక్త (స) ను విశ్వసించమని

وَاٰمِنُوْا بِمَآ اَنْزَلْتُ مُصَدِّقًا لِّمَا مَعَكُمْ وَلَا
تَكُوْنُوْٓا اَوَّلَ كَافِرٍ بِهٖ ۪ وَلَا تَشْتَرُوْا بِاٰيٰتِيْ ثَمَنًا
قَلِيْلًا ؗ وَاِيَّايَ فَاتَّقُوْنِ ﴿41﴾
وَلَا تَلْبِسُوا الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُوا الْحَقَّ
وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿42﴾
وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَارْكَعُوْا مَعَ
الرّٰكِعِيْنَ ﴿43﴾
اَتَاْمُرُوْنَ النَّاسَ بِالْبِرِّ وَتَنْسَوْنَ اَنْفُسَكُمْ
وَاَنْتُمْ تَتْلُوْنَ الْكِتٰبَ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿44﴾
وَاسْتَعِيْنُوْا بِالصَّبْرِ وَالصَّلٰوةِ ؕ وَاِنَّهَا لَكَبِيْرَةٌ
اِلَّا عَلَى الْخٰشِعِيْنَ ۙ﴿45﴾
الَّذِيْنَ يَظُنُّوْنَ اَنَّهُمْ مُّلٰقُوْا رَبِّهِمْ وَاَنَّهُمْ اِلَيْهِ
رٰجِعُوْنَ ﴿46﴾ ع 5 7 5
يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ اذْكُرُوْا نِعْمَتِيَ الَّتِيْٓ اَنْعَمْتُ
عَلَيْكُمْ وَاَنِّيْ فَضَّلْتُكُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿47﴾
وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِيْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْـًٔا
وَّلَا يُقْبَلُ مِنْهَا شَفَاعَةٌ وَّلَا يُؤْخَذُ مِنْهَا عَدْلٌ
وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿48﴾
وَاِذْ نَجَّيْنٰكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ
سُوْٓءَ الْعَذَابِ يُذَبِّحُوْنَ اَبْنَآءَكُمْ وَيَسْتَحْيُوْنَ
نِسَآءَكُمْ ؕ وَفِيْ ذٰلِكُمْ بَلَآءٌ مِّنْ رَّبِّكُمْ
عَظِيْمٌ ﴿49﴾

(41) మరియు మీ గ్రంథాలను ధృవీకరిస్తూ నాచే అవతరింపబడిన గ్రంథాన్ని విశ్వసించండి. ఇంకా మీ గ్రంథాన్ని ధృవీకరించే ఈ గ్రంథం అంటే ఖుర్‌ఆన్‌ను విశ్వసించండి, దాన్ని తిరస్కరించడంలో తొందరపడకండి, కొద్ది మూల్యం కోసం నా ఆయత్‌లను అమ్మకండి. నాకే భయపడండి. (42) సత్యాన్ని అసత్యంతో కలగలపకండి. తెలిసీ సత్యాన్ని దాచకండి. (43) నమాజును స్థాపించండి. జకాత్‌ను చెల్లించండి, ఇంకా రుకూ చేసేవారితో రుకూ చేయండి. (44) మీరు ఇతరులకైతే సత్కార్యానికి ఆజ్ఞాపిస్తారు. కాని మిమ్మల్ని మీరు విస్మరిస్తారేమిటి? మీరు దైవగ్రంథాన్ని (తౌరాత్) పఠిస్తారు. అయినా మీరు బుద్ధిని ఉపయోగించరే! (45) ఇంకా సహనం మరియు నమాజ్ ద్వారా సహాయం పొందండి. నిస్సందేహంగా ఈ పని కష్టతరమే. కాని అల్లాహ్‌కు భయపడే వారికోసం మాత్రం కష్టతరం కాదు. (46) ఎందుకంటే తాము తమ ప్రభువును కలుసుకోబోతున్నామనీ, ఆయన వైపునకే మరలిపోనున్నామనీ వారికి తెలుసు. (47) యూదులారా! నేను మీకు చేసిన ఉపకారాన్ని, మీకు ప్రపంచ ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠులుగా చేసిన విషయాన్ని గుర్తు చేసుకోండి. 48) ఇంకా ఎవరూ ఎవరికీ సహాయపడలేని, ఎవరి సిఫారసూ చెల్లని, శిక్షకు బదులుగా పరిహారం అంగీకరించబడని, వారికి ఎక్కడి నుండీ సహాయం లభించని ఆ దినానికి భయపడండి.

(49) ఇంకా మిమ్మల్ని కఠినంగా బాధిస్తూ మీ మగ పిల్లలను వధిస్తూ, ఆడపిల్లలను విడిచిపెట్టేవాడు అయిన ఫిరౌన్ మనుషుల నుండి మీకు విమోచనం కల్పించాము. ఈ విపత్తు నుండి విముక్తి మీ ప్రభువు దయవల్లనే లభించింది.

| | |
|---|---|
| (50) ఇంకా మీ కోసం సముద్రాన్ని చీల్చి దారి చేశాము. సముద్రాన్ని దాటించాము. ఫిరౌను, అతని సైన్యాన్ని మీరు చూస్తుండగానే ముంచి వేశాము. (51) మరియు హ్రజత్ మూసా (అ)కు 40 రాత్రుల వాగ్దానం చేశాము. తర్వాత మీరు ఆవు దూడను ఆరాధించసాగారు. దుర్మార్గులయిపోయారు. (52) కాని (ఈ తప్పు చేసినా) మీరు కృతజ్ఞులవుతారని మేము మిమ్మల్ని క్షమించాము. (53) మరియు మేము హ్రజత్ మూసా (అ)కు మీ మార్గదర్శకత్వానికి గ్రంథం మరియు మహిమలను ఇచ్చాము. | وَاِذْ فَرَقْنَا بِكُمُ الْبَحْرَ فَاَنْجَيْنٰكُمْ وَاَغْرَقْنَآ اٰلَ فِرْعَوْنَ وَاَنْتُمْ تَنْظُرُوْنَ ﴿50﴾ وَاِذْ وٰعَدْنَا مُوْسٰٓى اَرْبَعِيْنَ لَيْلَةً ثُمَّ اتَّخَذْتُمُ الْعِجْلَ مِنْۢ بَعْدِهٖ وَاَنْتُمْ ظٰلِمُوْنَ ﴿51﴾ ثُمَّ عَفَوْنَا عَنْكُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿52﴾ وَاِذْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَالْفُرْقَانَ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿53﴾ |

పిలుపు ఇవ్వబడుతోంది. హ్రజత్ ముహమ్మద్ (స) ప్రవక్తగా వచ్చినప్పుడు మీరు ఆయన్ని విశ్వసిస్తామని, ఆయనకు తోడ్పడతామని, ప్రాపంచిక భోగలాలసతకు, అసూయకు లోనయి ఆయన దైవదౌత్యాన్ని తిరస్కరించం అని, ధర్మాన్ని అధర్మంతో ముడివెయ్యము, కలగాపులగం చేయము అనీ, తౌరాత్‌లో వాగ్దానం తీసుకోబడిందని గుర్తుచేయబడింది.

41 - 49. గత ఆయత్‌లలో ఖుర్‌ఆన్‌ను ముహమ్మద్ (స)ను విశ్వసించమని యూదులకు హితవు చెప్పబడుతోంది. మీరు ఎటువంటి మనుష్యులు? మీ మనుష్యులు కొందరు ముస్లింలు అవుతూ ఉంటే ఇస్లాం సత్యధర్మం అని, ముహమ్మద్ (స) సత్యవంతుడయిన ప్రవక్త అనీ, ఇస్లాంపై నిలకడగా ఉండండి అనీ అంటారు. మరి స్వయంగా, మీరు ఎందుకు విశ్వసించరు? అని ఇప్పుడు యూదు పండితులను గద్దించడం జరుగుతోంది.

వాస్తవానికి మీరు తౌరాతును చదువుతారు. తౌరాత్‌లో "హ్రజత్ ముహమ్మద్ (స) దైవప్రవక్త" అని స్పష్టంగా ప్రకటించబడింది. రేపు తుదిదినం నాడు, మీరు అల్లాహ్‌కు ఏమని సమాధానమిస్తారు? అక్కడ మీ సహాయకుడు అంటూ ఎవరూ ఉండరు.

49 – 54. ఇంతకు పూర్వపు ఆయత్‌లలో యూదులను మందలించడం జరిగింది. ఈ ఆయత్‌లలో వివరంగా అనుగ్రహాల ప్రస్తావన ఉంది. ఫిరౌను యూదులను ఎంతో హింసించాడు. యూదుల కుమారుల్ని పుట్టగానే తల్లిదండ్రుల ఎదుటే వధించేవాడు. ఆడపిల్ల పుడితే మాత్రం సజీవంగా విడిచిపెట్టేవాడు. ఎందుకంటే వారు పెద్దవారయ్యాక ఫిరౌనుకు ఊడిగం చెయ్యాలని. అల్లాహ్ యూదుల కోసం సముద్రంలో దారిచేసి వారిని దాటించాడు. తౌబా చేసిన మీదట వారి బహుదైవత్వాన్ని క్షమించివేశాడు.

ఇంతకు పూర్వపు ఆయత్‌లలో బనీ ఇస్రాయీల్ వారిపై అల్లాహ్ అనుగ్రహాల ప్రస్తావన ఉంది. ఇది ఈ ఆయత్‌లలో యూదులు అనుగ్రహాలకు జవాబుగా కృతజ్ఞతకు బదులు అవిధేయతతో తలబిరుసుతనంతో ఇచ్చారు.

తూర్ కొండ నుండి హ్రజత్ మూసా (అ) గ్రంథంతో తిరిగి వచ్చినప్పుడు బనీ ఇస్రాయీల్ వారు ఇదెలా సాధ్యం? అని అభ్యంతరం చెప్పారు. అందుకు అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు చెందిన 70 మందిని తూర్ కొండకు తీసుకురమ్మని మూసా (అ)ను ఆదేశించాడు. హ్రజత్ మూసా (అ) 70 మందిని తీసుకుని తూర్ కొండ పైకి

وَاِذۡ قَالَ مُوۡسٰى لِقَوۡمِهٖ يٰقَوۡمِ اِنَّكُمۡ ظَلَمۡتُمۡ
اَنۡفُسَكُمۡ بِاتِّخَاذِكُمُ الۡعِجۡلَ فَتُوۡبُوۡٓا اِلٰى
بَارِٮِٕكُمۡ فَاقۡتُلُوۡٓا اَنۡفُسَكُمۡ ؕ ذٰلِكُمۡ خَيۡرٌ لَّكُمۡ
عِنۡدَ بَارِٮِٕكُمۡ ؕ فَتَابَ عَلَيۡكُمۡ ؕ اِنَّهٗ هُوَ
التَّوَّابُ الرَّحِيۡمُ ﴿54﴾

(54) మూసా (అ) తన జాతి వారితో, మీరు దూడను దైవంగా చేసుకొని మీపై మీరు దౌర్జన్యం చేసుకున్నారు. కనుక మిమ్మల్ని పుట్టించిన వాని ఎదుట పశ్చాత్తాపపడండి. ఈ అపరాధానికి పాల్పడిన మీలోని వారిని చంపండి. అల్లాహ్ సమక్షంలో మీకు మేలు దీని ద్వారానే జరుగుతుంది. మరి ఆయన మీ తౌబాను అంగీకరించాడు. ఆయన క్షమించేవాడూ, కరుణించేవాడూను.

وَاِذۡ قُلۡتُمۡ يٰمُوۡسٰى لَنۡ نُّؤۡمِنَ لَكَ حَتّٰى نَرَى اللّٰهَ
جَهۡرَةً فَاَخَذَتۡكُمُ الصّٰعِقَةُ وَاَنۡتُمۡ تَنۡظُرُوۡنَ ﴿55﴾
ثُمَّ بَعَثۡنٰكُمۡ مِّنۡۢ بَعۡدِ مَوۡتِكُمۡ لَعَلَّكُمۡ
تَشۡكُرُوۡنَ ﴿56﴾
وَظَلَّلۡنَا عَلَيۡكُمُ الۡغَمَامَ وَاَنۡزَلۡنَا عَلَيۡكُمُ
الۡمَنَّ وَالسَّلۡوٰى ؕ كُلُوۡا مِنۡ طَيِّبٰتِ مَا
رَزَقۡنٰكُمۡ ؕ وَمَا ظَلَمُوۡنَا وَلٰكِنۡ كَانُوۡٓا اَنۡفُسَهُمۡ
يَظۡلِمُوۡنَ ﴿57﴾

(55) "ఓ మూసా! మేము అల్లాహ్‌ను కళ్ళారా చూడనిదే విశ్వసించము" అని మీరు అన్నప్పుడు (ఈ అపరాధానికి) మీపై పిడుగుపడింది. మీరు చూస్తూ ఉండిపోయారు. (56) మీరు మరణించిన తర్వాత మేము మిమ్మల్ని తిరిగి బ్రతికించాము. మీరు కృతజ్ఞులు కావాలని. (57) మేము మీపై మబ్బును నీడగా చేశాము. మీపై మన్ వ సల్వాను అవతరింపజేశాము. (ఇంకా ఇలా చెప్పాము), మాచే ఇవ్వబడిన పరిశుద్ధ వస్తువులను తినండి. వారు మాకెటువంటి నష్టమూ కలిగించలేదు. తమకు తామే నష్టం కలిగించుకున్నారు.

وَاِذۡ قُلۡنَا ادۡخُلُوۡا هٰذِهِ الۡقَرۡيَةَ فَكُلُوۡا مِنۡهَا
حَيۡثُ شِئۡتُمۡ رَغَدًا وَّادۡخُلُوا الۡبَابَ سُجَّدًا
وَّقُوۡلُوۡا حِطَّةٌ نَّغۡفِرۡ لَكُمۡ خَطٰيٰكُمۡ ؕ وَسَنَزِيۡدُ
الۡمُحۡسِنِيۡنَ ﴿58﴾

(58) మేము మీతో అన్నాము, "ఆ ఊరిలో ప్రవేశించండి, ఎక్కడ నుండయినా, ఏదయినా తినండి, సాష్టాంగపడుతూ ప్రవేశించండి. తౌబా ఇస్తగ్‌ఫార్ చేస్తూ ఉండండి. అలాచేస్తే మీ పాపాలు క్షమించబడతాయి. ఇంకా సత్కార్యాలు చేసేవారికి మరింత ఎక్కువగా ఇస్తాము.

వెళ్లారు. ఉపవాసం పాటించమని పరిశుద్ధంగా ఉండాలని వారికి చెప్పారు. జాతివారు హ్రజత్ మూసా (అ)తో "మేము కూడా అల్లాహ్‌కు మీకూ జరిగే సంభాషణ వినగోరుతున్నామని తెలుపగా హ్రజత్ మూసా (అ) వారితో "సరే, మీరు అల్లాహ్ సంభాషణను వినవచ్చు" అన్నారు. మూసా (అ) తూర్ కొండను సమీపించగానే ఆయనపై మేఘం ఆవరించింది. ఆ కొండను కూడ ఆచ్ఛాదితం చేసింది.

మూసా (అ) జాతివారు ఆయన్ను సమీపించడానికి మబ్బులో ముందుకు నడిచారు. జాతివారు అల్లాహ్ సంభాషణ విన్నారు. అల్లాహ్ మూసా (అ)కు కొన్ని విషయాలను ఆదేశిస్తున్నాడు. మరికొన్ని విషయాలను నిషేధిస్తున్నాడు. ఆ మబ్బు విడిపోయిన తర్వాత జాతి వారిని హ్రజత్ మూసా (అ) చూశారు. వారు మూసా (అ)తో

فَبَدَّلَ الَّذِيْنَ ظَلَمُوْا قَوْلًا غَيْرَ الَّذِيْ قِيْلَ لَهُمْ
فَاَنْزَلْنَا عَلَى الَّذِيْنَ ظَلَمُوْا رِجْزًا مِّنَ السَّمَآءِ
بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ﴿59﴾ ع 6 13 6

59) తర్వాత ఆ దుర్మార్గులు వారికి చెప్పబడిన మాటను మార్చివేశారు. మేము కూడ ఆ దుర్మార్గులపై వారి దౌష్ట్యం, అవిధేయతల కారణంగా ఆకాశం నుండి శిక్షను అవతరింపచేశాము.

وَاِذِ اسْتَسْقٰى مُوْسٰى لِقَوْمِهٖ فَقُلْنَا اضْرِبْ
بِّعَصَاكَ الْحَجَرَ ؕ فَانْفَجَرَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ
عَيْنًا ؕ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ مَّشْرَبَهُمْ ؕ كُلُوْا
وَاشْرَبُوْا مِنْ رِّزْقِ اللّٰهِ وَلَا تَعْثَوْا فِى الْاَرْضِ
مُفْسِدِيْنَ ﴿60﴾

60) మరియు మూసా (అ) తన జాతి వారికోసం నీరు కావాలన్నప్పుడు మేము, “నీ కర్రతో రాయి మీద కొట్టు” అన్నాము. (మూసా (అ) తన లాఠీతో రాయి మీద కొట్టారు) అప్పుడు 12 ఊటలు ధారగా వెలువడ్డాయి. ప్రతి తెగవారు తమ తమ ఊటను గుర్తించారు. (మేము చెప్పాము) అల్లాహ్ ప్రసాదించిన ఆహారాన్ని తినండి, తాగండి, భూమిలో కల్లోలం వ్యాపింపచేయకండి.

وَاِذْ قُلْتُمْ يٰمُوْسٰى لَنْ نَّصْبِرَ عَلٰى طَعَامٍ وَّاحِدٍ
فَادْعُ لَنَا رَبَّكَ يُخْرِجْ لَنَا مِمَّا تُنْۢبِتُ الْاَرْضُ
مِنْۢ بَقْلِهَا وَقِثَّآئِهَا وَفُوْمِهَا وَعَدَسِهَا
وَبَصَلِهَا ؕ قَالَ اَتَسْتَبْدِلُوْنَ الَّذِىْ هُوَ اَدْنٰى
بِالَّذِىْ هُوَ خَيْرٌ ؕ اِهْبِطُوْا مِصْرًا فَاِنَّ لَكُمْ مَّا
سَاَلْتُمْ ؕ وَضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ وَالْمَسْكَنَةُ ۗ
وَبَآءُوْ بِغَضَبٍ مِّنَ اللّٰهِ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَانُوْا
يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ النَّبِيّٖنَ بِغَيْرِ
الْحَقِّ ؕ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ ﴿61﴾ ع 7 2 7

61) అప్పుడు వారన్నారు, “ఓ మూసా (అ) మేము ఒకే రకమయిన భోజన పదార్థంతో ఎంతమాత్రం సరిపెట్టుకోము. కనుక మాకు భూమిలో పండే ఆకుకూరలు, దోసకాయలు, గోధుమలు, మసూరి పప్పు మరియు ఉల్లిపాయలు ఇవ్వమని నీ ప్రభువును ప్రార్థించు.”

అప్పుడు అతనన్నాడు, “ఉత్తమమయిన వస్తువుకు బదులు అల్పమయిన దాన్ని ఎందుకు కోరుకుంటారు? సరే, నగరంలోకి వెళ్ళండి. అక్కడ మీరు కోరుకునే ఈ వస్తువులు దొరుకుతాయి.” వారిపై అవమానం, దైన్యం రుద్దబడింది. వారు దైవాగ్రహానికి పాత్రులు అయ్యారు. ఇలా ఎందుకు జరిగిందంటే, వీరు దైవాదేశాలను ఖాతరు చేసేవారు కాదు. దైవప్రవక్తలను అధర్మంగా చంపేవారు. ఇది వారి అవిధేయత, హద్దుమీరిపోయి ప్రవర్తించినందుకు పర్యవసానం.

“మేము అల్లాహ్‌తో మీ సంభాషణ అయితే విన్నాం. ఇప్పుడు అల్లాహ్‌ను మా కళ్ళారా చూడగోరుతున్నాం. అలా చూడనిదే నిన్ను విశ్వసించేది లేదు” అన్నారు. ఇది బహుచెడ్డ అపరాధం. మూసా (అ) తానే అల్లాహ్‌ను చూడలేకపోయారు. మరి ఇతరులు ఎలా చూడగలుగుతారు. కనుక వారి ఈ కోరిక వల్ల వారిపై పిడుగు పడి, అందరూ చనిపోయారు. ఈ సంఘటన వల్ల మూసా (అ) కంగారుపడ్డారు. జాతివారికి ఏమని సమాధానం చెప్పాలా అని భయపడ్డారు. అల్లాహ్‌ను ప్రార్థించగా అల్లాహ్ వారందరినీ మరల బ్రతికించాడు.

(62) ముస్లింలయినా, యూదులయినా, క్రైస్తవులయినా, సాబియీలయినా, ఎవరయినా అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించి సత్కార్యాలు చేసినట్లయితే వారికి ప్రతిఫలం, పుణ్యం వారి ప్రభువు వద్ద దొరుకుతుంది. వారికి ఎటువంటి భయంకానీ, దుఃఖం విచారం కానీ కలుగవు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا وَالنَّصَارَىٰ
وَالصَّابِئِينَ مَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَعَمِلَ
صَالِحًا فَلَهُمْ أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿62﴾

(63) మరియు మేము మీపై తూర్ కొండను ఎత్తి నిలిపినపుడు, మీనుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, మేము అన్నాము, "మేము మీకిచ్చిన దానిని దృఢంగా పట్టుకోండి, అందులో ఉన్న దాని నుండి గుణపాఠం గ్రహించండి. తద్వారా మీరు (దైవాగ్రహం నుండి) కాపాడబడగలందులకు, అంటే తౌరాత్ బోధనల ప్రకారం ఆచరించండి, లేకపోతే మీకు భద్రత లేదు.

وَإِذْ أَخَذْنَا مِيثَاقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ الطُّورَ
خُذُوا مَا آتَيْنَاكُمْ بِقُوَّةٍ وَاذْكُرُوا مَا فِيهِ
لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿63﴾

(64) కాని దీని తర్వాత కూడ మీరు మరలిపోయారు. తర్వాత దైవానుగ్రహం, ఆయన కారుణ్యం మీపై కలుగక పోతే మీరు నష్టపోయేవారే.

ثُمَّ تَوَلَّيْتُمْ مِنْ بَعْدِ ذَٰلِكَ فَلَوْلَا فَضْلُ اللَّهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهُ لَكُنْتُمْ مِنَ الْخَاسِرِينَ ﴿64﴾

(65) నిస్సందేహంగా శనివారం విషయంలో హద్దుమీరిపోయిన వారి గురించి కూడ మీకు తెలుసు. మేము కూడ అన్నాము, "మీరు అవమానం పాలయి కోతులు కండి." (66) మేము మీకు పూర్వం వారికి, మీ తర్వాతి వారికీ గుణపాఠానికి కారణంగా చేశాము. నిష్ఠాపరుల కోసం ఇందులో హితబోధ ఉంది.

وَلَقَدْ عَلِمْتُمُ الَّذِينَ اعْتَدَوْا مِنْكُمْ فِي
السَّبْتِ فَقُلْنَا لَهُمْ كُونُوا قِرَدَةً خَاسِئِينَ ﴿65﴾
فَجَعَلْنَاهَا نَكَالًا لِمَا بَيْنَ يَدَيْهَا وَمَا خَلْفَهَا
وَمَوْعِظَةً لِلْمُتَّقِينَ ﴿66﴾

67) మరియు హజ్రత్ మూసా (అ) తన జాతి వారితో "అల్లాహ్ మిమ్మల్ని ఒక ఆవును బలి ఇవ్వవలసిందిగా ఆజ్ఞాపిస్తున్నాడు" అని తెలిపినపుడు ఆయన జాతి వారు "మాతో పరిహాసం ఎందుకు ఆడుతున్నావు" అని అంటే ఆయన ఇలా అన్నారు, "నేను అజ్ఞానుల వంటి పనులు చేయించడాన్నుండి అల్లాహ్ శరణు కోరుతున్నాను."

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَنْ
تَذْبَحُوا بَقَرَةً قَالُوا أَتَتَّخِذُنَا هُزُوًا قَالَ أَعُوذُ
بِاللَّهِ أَنْ أَكُونَ مِنَ الْجَاهِلِينَ ﴿67﴾

57. 'మన్' అనేది ఒక తీయని పదార్థం. ధనియాల గింజలా ఉంటుంది. రాత్రిళ్ళు మంచులాగా కురిసేది. సల్వా, పూరేడు పిట్టవంటి ఒక జాతి పక్షి. దీనిని ప్రజలు కబాబ్ చేసుకుని కాల్చి తినేవారు. ఈ ప్రజలు లక్షల సంఖ్యలో ఉండేవారు.

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا هِيَ ۚ قَالَ إِنَّهُ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ لَّا فَارِضٌ وَلَا بِكْرٌ عَوَانٌۢ بَيْنَ ذَٰلِكَ ۖ فَافْعَلُوا مَا تُؤْمَرُونَ ﴿68﴾

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا لَوْنُهَا ۚ قَالَ إِنَّهُ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ صَفْرَاءُ فَاقِعٌ لَّوْنُهَا تَسُرُّ النَّاظِرِينَ ﴿69﴾

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا هِيَ إِنَّ الْبَقَرَ تَشَابَهَ عَلَيْنَا وَإِنَّا إِن شَاءَ اللَّهُ لَمُهْتَدُونَ ﴿70﴾

قَالَ إِنَّهُ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ لَّا ذَلُولٌ تُثِيرُ الْأَرْضَ وَلَا تَسْقِي الْحَرْثَ مُسَلَّمَةٌ لَّا شِيَةَ فِيهَا ۚ قَالُوا الْآنَ جِئْتَ بِالْحَقِّ ۚ فَذَبَحُوهَا وَمَا كَادُوا يَفْعَلُونَ ﴿71﴾ ع 8 10 8

وَإِذْ قَتَلْتُمْ نَفْسًا فَادَّارَأْتُمْ فِيهَا ۖ وَاللَّهُ مُخْرِجٌ مَّا كُنتُمْ تَكْتُمُونَ ﴿72﴾

(68) జాతివారు మూసా (అ) తో "ఆ ఆవు లక్షణాలను మాకు తెలుపవలసిందిగా అల్లాహ్‌ను ప్రార్థించండి" అన్నారు. మూసా (అ) జవాబిచ్చారు, "వినండి, ఆవు బాగా ముసలిదీ కాకూడదు. మరీ చిన్నదీ కాకూడదు. రెండింటికీ మధ్యస్థంగా ఉండాలి. ఇక మీకు ఇవ్వబడిన ఆదేశాన్ని అమలుపర్చండి." (69) తిరిగి వారు చెప్పారు, "దాని రంగు ఎలా ఉండాలో తెలుపమని నీ ప్రభువును ప్రార్థించు." "ఆవు ఎరుపు రంగులో ఉండాలి. చక్కని రంగులో చూడముచ్చటగా ఉండాలి" అని అల్లాహ్ తెలియచేస్తున్నాడు అని హజ్రత్ మూసా (అ) పలికారు. (70) మళ్ళీ వారన్నారు, దాని లక్షణాలు ఎలా ఉండాలో మా కోసం మీ ప్రభువును దర్యాప్తు చేయండి. ఎందుకంటే అటువంటి ఆవులు చాలా ఉన్నాయి. కనుక తెలియటం లేదు. అల్లాహ్ కోరితే ఈసారి సరిగ్గా అర్థం చేసుకుంటాము. (71) ఆ ఆవు పొలంలో దుక్కి దున్నేది కాకూడదు, పొలాల నీరు తోడేది కాకూడదు. ఆరోగ్యంతో, ఎటువంటి లోటులేనిదై ఉండాలి అని ఆయన తెలుపగా వారు అన్నారు, ఇప్పుడు మీరు పూర్తి వివరాల్ని తెలిపారు. వారు జిబహ్ చేసేట్టు లేరు అని అనిపించింది. చివరికి వారు ఆవును జిబహ్ చేశారు. (72) ఇంకా మీరు ఒక మనిషిని వధించి ఒకరిపైనొకరు హత్యారోపణ చేసుకోసాగినపుడు, మీరు దాచి పెట్టాలనుకున్న దానిని, అల్లాహ్ వెల్లడించదలిచాడు.

58. దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు : "బనీ ఇస్రాయీల్ వారిని ఆజ్ఞాపించడం జరిగింది. వారు నగర ద్వారంలో ప్రవేశించేటప్పుడు వంగి ప్రవేశించాలి. నోటితో "హిత్తతున్" అని పలకాలి" అంటే పాపాల క్షమాపణ కోరాలి. కాని వీరు తమ పిరుదులు నేలకు రాసుకునేలా దేక్కుంటూ "హిత్తతున్" అని పలికేబదులు "హబ్బతున్ ఫి షఅరతిన్" (వెన్నులో గింజ) అనసాగారు. (బుఖారీ – హ.నెం.3151)

60. తువా మైదానంలో లక్షలాది మందికి మంచినీటి సమస్య ఎదురయ్యింది. అల్లాహ్ మూసా (అ) ను లాఠీతో రాయి మీద కొట్టు అని ఆజ్ఞాపించగా హజ్రత్ మూసా (అ) అలాగే చేశారు. 12 ఊటలలో నుండి నీరు ఎగజిమ్మింది. యాఖూబ్ (అ) గారికి 12 మంది కుమారులు, ఒక్కొక్కరి సంతతి కోసం ఒక్కొక్క ఊట నిర్ణయించబడింది. ఈ రాయి సినాయ్ ద్వీపకల్పంలో ఇప్పటికీ ఉంది. యాత్రికులు (టూరిస్టులు) దాన్ని చూసి వస్తుంటారు. ఈ రాయిలో 12 రంధ్రాలు ఉన్నాయి. వాటి నుండి అప్పట్లో నీరు ప్రవహించేది.

(73) అపుడు మేము అన్నాము. ఆ ఆవు మాంసపు ముక్కను ఆ శవానికి తాకిస్తే ఆ మృతుడు సజీవుడవుతాడు. ఇదేవిధంగా అల్లాహ్ చనిపోయిన వారిని బ్రతికిస్తాడు. మీరు బుద్ధితో తెలివితేటలను ఉపయోగించాలని అల్లాహ్ తన చిహ్నాలను మీకు చూపుతాడు.

(74) మరి ఆ తరువాత మీ హృదయాలు రాయిలాగా ఇంకా అంతకన్నా ఎక్కువగా కఠినమయ్యాయి. కొన్ని రాళ్ళ నుండి కాలువలు ప్రవహిస్తాయి. మరికొన్నింటి నుండి నీరు వస్తుంది ఇంకా కొన్ని దైవ భయం చేత కంపించి క్రిందకు పడిపోతాయి. మరియు అల్లాహ్ మీ చేష్టల గురించి తెలియని వాడు కాదు.

(75) యూదులు నీవు చెప్పినందువల్ల విశ్వసిస్తారని ఇప్పటికీ నమ్ముతున్నావా? వారిలో ఒక వర్గం దైవవాణిని విని, ఆ తరువాత ఉద్దేశ్యపూర్వకంగా దాని అర్థాన్ని మార్చివేసినారు.

(76) ఈ కపటులయిన యూదులు ముస్లింలను కలుసుకున్నప్పుడు "మేము విశ్వసించాము" అని చెప్పేవారు. వారు పరస్పరం కలుసుకున్నప్పుడు "అల్లాహ్ మీపై వెల్లడి చేసిన విషయాన్ని (ముహమ్మద్ (స) నిజమైన దైవప్రవక్త అనీ, ఆయన్ని విశ్వసించండి అనీ) చెప్పివేస్తున్నారా? అలా అయితే వారు మీ ప్రభువు వద్ద మిమ్మల్ని వాదనలో ఓడించేయగలరు. మీకు ఈ మాత్రం బుద్ధి లేదా?" అని అంటారు. (77) వారు దాచిపెదుతున్న దానిని, వారు వెల్లడిస్తున్న దానినీ, అన్ని విషయాలనూ అల్లాహ్ ఎరుగును అని వారికి తెలియదా? (78) వారిలో ఒక వర్గం వారు నిరక్షరాస్యులు. తప్పుడు ఆశలు తప్ప వారికి తౌరాత్ గురించిన పరిజ్ఞానం లేదు. వారి వద్ద కేవలం ఊహ, అనుమానం మాత్రమే ఉన్నాయి.

فَقُلْنَا اضْرِبُوهُ بِبَعْضِهَا ۚ كَذَٰلِكَ يُحْيِ اللَّهُ
الْمَوْتَىٰ وَيُرِيكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿73﴾

ثُمَّ قَسَتْ قُلُوبُكُمْ مِنْ بَعْدِ ذَٰلِكَ فَهِيَ
كَالْحِجَارَةِ أَوْ أَشَدُّ قَسْوَةً ۚ وَإِنَّ مِنَ الْحِجَارَةِ لَمَا
يَتَفَجَّرُ مِنْهُ الْأَنْهَارُ ۚ وَإِنَّ مِنْهَا لَمَا يَشَّقَّقُ
فَيَخْرُجُ مِنْهُ الْمَاءُ ۚ وَإِنَّ مِنْهَا لَمَا يَهْبِطُ مِنْ
خَشْيَةِ اللَّهِ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿74﴾

أَفَتَطْمَعُونَ أَنْ يُؤْمِنُوا لَكُمْ وَقَدْ كَانَ فَرِيقٌ
مِنْهُمْ يَسْمَعُونَ كَلَامَ اللَّهِ ثُمَّ يُحَرِّفُونَهُ مِنْ بَعْدِ
مَا عَقَلُوهُ وَهُمْ يَعْلَمُونَ ﴿75﴾

وَإِذَا لَقُوا الَّذِينَ آمَنُوا قَالُوا آمَنَّا وَإِذَا خَلَا
بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ قَالُوا أَتُحَدِّثُونَهُمْ بِمَا فَتَحَ
اللَّهُ عَلَيْكُمْ لِيُحَاجُّوكُمْ بِهِ عِنْدَ رَبِّكُمْ ۚ أَفَلَا
تَعْقِلُونَ ﴿76﴾

أَوَلَا يَعْلَمُونَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا
يُعْلِنُونَ ﴿77﴾

وَمِنْهُمْ أُمِّيُّونَ لَا يَعْلَمُونَ الْكِتَابَ إِلَّا أَمَانِيَّ
وَإِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ﴿78﴾

فَوَيْلٌ لِّلَّذِينَ يَكْتُبُونَ الْكِتَابَ بِأَيْدِيهِمْ ثُمَّ
يَقُولُونَ هَٰذَا مِنْ عِندِ اللَّهِ لِيَشْتَرُوا بِهِ ثَمَنًا
قَلِيلًا ۖ فَوَيْلٌ لَّهُم مِّمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ
لَّهُم مِّمَّا يَكْسِبُونَ ﴿79﴾

(79) తమ స్వహస్తాలతో లిఖించిన గ్రంథాన్ని దైవగ్రంథమని చెప్పి, ప్రాపంచిక తుచ్ఛ ప్రయోజనాన్ని పొందజూసే వారికి 'వినాశం' కలదు. వారి ఈ స్వహస్త లిఖిత రచన కూడా వారి వినాశానికి దారితీస్తుంది. వారి ఈ సంపాదన కూడా వారి వినాశానికి కారణభూతం అవుతుంది.

وَقَالُوا لَن تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَّعْدُودَةً ۚ قُلْ
أَتَّخَذْتُمْ عِندَ اللَّهِ عَهْدًا فَلَن يُخْلِفَ اللَّهُ عَهْدَهُ ۖ
أَمْ تَقُولُونَ عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿80﴾

(80) వీరు ఇలా అంటారు, మేమయితే కేవలం కొన్ని రోజులు మాత్రమే నరకంలో ఉంటాము (ఒక వారం). వారిని అడగండి, "అల్లాహ్ మీకేదయినా వాగ్దానం చేశాడా? ఒకవేళ చేసి ఉంటే అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు. (ఒక వారం శిక్షను గురించి అల్లాహ్ ఎటువంటి వాగ్దానమూ చేసి యుండలేదు) పైగా మీరు ఎరుగని విషయాలను అల్లాహ్‌కు ఆపాదిస్తున్నారు.

63 – 66. పూర్వపు ఆయత్‌లలో యూదులపై అల్లాహ్ అనుగ్రహాలను గురించి చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదుల తలబిరుసుతనం, దైవ అవిధేయత గురించి చెప్పడం జరిగింది. యూదులు కృతఘ్నతకు పాల్పడ్డారు. అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగపరిచారు. శనివారం నాడు చేపల వేట నిషేధించబడింది. వారు ఈ ఆజ్ఞలు ఉల్లంఘించారు. అందుచేత అల్లాహ్ వారిని కోతులుగా మార్చాడు. ఏ జాతి అయినా దైవం, దైవప్రవక్త పట్ల అవిధేయతకు పాల్పడితే అందుకు శిక్ష ఇదే.

67 – 72. ఇంతకుముందు ఆయత్‌లలో యూదుల తలబిరుసుతనం, అవిధేయత, కృతఘ్నత గురించి ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులు ఏవిధంగా హ్రజత్ మూసా (అ)ను వ్యతిరేకించేవారో, ఏవిధంగా ఆయనతో వాదోపవాదాలు చేసేవారో తెలియచేయబడుతోంది. వాస్తవానికి కిక్కురుమనకుండా ప్రవక్త విధేయత పాటించాలన్న ఉత్తర్వు ఉంది. ఆవు మాంసపు తునకతో మృతుడు సజీవుడు కావటం

73, 74. బనీ ఇస్రాయీల్ వారిలో ఒక ధనికుడు ఉండేవాడు. అతనికి సంతానం లేదు. అతని సోదరుని కుమారుడు వారసుడు. ఆస్తికోసం అన్న కొడుకు బాబాయిని హత్య చేశాడు. వారే ఈ హత్య చేశారని ఆరోపించాడు. ఆ కుటుంబాలు ఒకరిపైనొకరు కత్తులు దూశారు. మీరు మీరూ ఎందుకు కలహించుకుంటారు? మీ మధ్య దైవప్రవక్త హ్రజత్ మూసా (అ) ఉన్నారు కదా అని కొందరు బుద్ధిమంతులు సలహా ఇచ్చారు. అందరూ కలసి హ్రజత్ మూసా (అ) దగ్గరకు వచ్చారు. జరిగిన సంగతి యావత్తూ వినిపించారు. హ్రజత్ మూసా (అ) అల్లాహ్‌ను ప్రార్థించిన మీదట, ఆవును జిబహ్ చేసి దాని మాంసఖండంతో మృతుని శరీరంపై కొడితే మృతుడు సజీవుడు అవుతాడనీ, తనను ఎవరు హత్య చేశారో తెలుపుతాడనీ అల్లాహ్ ఆదేశించాడు. ఈ ఆదేశాన్ని వారికి హ్రజత్ మూసా (అ) వినిపించగా, ఆ జాతివారు, "మాతో పరిహాసమాడుతున్నావా" అన్నారు. ఆవు ఎలా ఉండాలో, ఎంత వయసుది కావాలో, ఏ రంగుది కావాలో, పొలంలో నాగలి దున్నే ఆవు కావాలో అల్లాహ్‌ను అడగమన్నారు.

అటువంటి ఆవు అతి కష్టం మీద లభించింది. అందుకు భారీ మూల్యం చెల్లించవలసి వచ్చింది. అది ఒక

بَلٰى مَنْ كَسَبَ سَيِّئَةً وَّاَحَاطَتْ بِهٖ خَطِيْٓـئَتُهٗ
فَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿81﴾
وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ اُولٰٓئِكَ
اَصْحٰبُ الْجَنَّةِۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿82﴾ ع 9 11 9
وَاِذْ اَخَذْنَا مِيْثَاقَ بَنِىْٓ اِسْرَآءِيْلَ لَا تَعْبُدُوْنَ
اِلَّا اللّٰهَ وَبِالْوَالِدَيْنِ اِحْسَانًا وَّذِى الْقُرْبٰى
وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَقُوْلُوْا لِلنَّاسِ حُسْنًا
وَّاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ ؕ ثُمَّ تَوَلَّيْتُمْ
اِلَّا قَلِيْلًا مِّنْكُمْ وَاَنْتُمْ مُّعْرِضُوْنَ ﴿83﴾
وَاِذْ اَخَذْنَا مِيْثَاقَكُمْ لَا تَسْفِكُوْنَ دِمَآءَكُمْ
وَلَا تُخْرِجُوْنَ اَنْفُسَكُمْ مِّنْ دِيَارِكُمْ ثُمَّ
اَقْرَرْتُمْ وَاَنْتُمْ تَشْهَدُوْنَ ﴿84﴾

(81) నిస్సందేహంగా ఎవరు దుష్కార్యాలు చేసినా, అతడి అవిధేయతలు అతడ్ని చుట్టుముడతాయి. అతడు శాశ్వతంగా నరకవాసియే.

(82) ఇంకా విశ్వసించి, సత్కార్యాలు ఎవరయితే చేస్తారో వారు స్వర్గవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

(83) మరియు మేము బనీ ఇస్రాయీల్ (యూదులు)తో, ‘‘మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించకూడదని, తల్లిదండ్రులతో సద్వ్యవహరణ నెరపాలనీ, అదేవిధంగా బంధువులు, అనాథలు, నిరుపేదలను ఆదరించా లనీ మరియు ప్రజలతో మంచిమాటలు పలకాలనీ, నమాజ్‌లను స్థాపించాలనీ, జకాత్ చెల్లిస్తూ ఉండాల”నీ వాగ్దానం తీసుకున్నాము. కాని కొద్దిమంది తప్ప అందరూ వాగ్దానం నుండి మరలిపొయ్యారు. ముఖం త్రిప్పుకున్నారు. (84) ఇంకా మేము పరస్పరం రక్తం చిందించుకోరాదనీ, మరియు తమ వారిని దేశ బహిష్కారం చేయకూడ దనీ మీ నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, దానికి మీరు అంగీకరించారు. అందుకు మీరు సాక్షులు అయ్యారు.

వ్యక్తి దగ్గర ఉంది. అయితే అతను ఒక షరతు మీద అమ్మడానికి సిద్ధపడ్డాడు. దాని తోలు నిండా బంగారం ఇస్తేనే అమ్ముతాను, లేకపోతే లేదు అన్నాడు. ఇంత భారీ మూల్యం చెల్లించి ఆవును కొన్నాడు. దాన్ని జిబహ్ చేసి ఒక మాంసపు ముక్కను మృతుని శరీరంపై ఉంచారు. అప్పుడు మృతుడు తిరిగి బ్రతికాడు. “నిన్ను ఎవరు హత్య చేశారు?” అని ప్రశ్నించగా, “నా వారసుడు, ఆ నా అన్న కొడుకు నన్ను చంపాడు” అన్నాడు. ఇలా చెప్పిన తర్వాత అతడు తిరిగి మరణించాడు. ప్రజలు మృతుని అన్న కొడుకుని పట్టుకుని అతడ్ని వధించారు. ఇది గొప్ప మహత్యం. అంతిమదినం తథ్యం అనీ, అల్లాహ్ చనిపోయిన వారిని తిరిగి బ్రతికిస్తాడనీ, లెక్క తీసుకుంటాడనీ ఈ సంఘటన ద్వారా స్పష్టం అయ్యింది. యూదులు గనుక దైవప్రవక్తతో వాదోపవాదాలు చేయకుండా వెంటనే ఆదేశాన్ని శిరసావహిస్తే కష్టపడవలసి వచ్చేది కాదు. వెంటనే ఏదో ఒక ఆవును జిబహ్ చేసి, దాని ముక్కను మృతుని శరీరంపై ఉంచినట్లయితే, ఆ చనిపోయిన వాడు తిరిగి బ్రతికి, తనని చంపినవాడెవరో తెలియచేసేవాడు కదా! కాని, వాళ్ళు ఆవును గురించి ఎన్నో ప్రశ్నలు వేసి ఎన్నో కష్టాల పాలయ్యారు. ఒకటేమో అటువంటి ఆవును అన్వేషించే కష్టం. రెండవది దాని తోలునిండా బంగారం చెల్లించడం. అంటే ఒక ఆవు ఖరీదు లక్షల రూపాయలకు సమానం అయిపోయింది. ముస్లింలకు ఈ సంఘటనలో గుణపాఠం ఉంది. మనం దైవం, దైవప్రవక్తల ఆదేశాలను కిమ్మనకుండా పాటించినట్లయితే ఇహపరాలలో విజయం పొందగలం. అన్యథా కష్టాలు కొనితెచ్చుకున్న వారవుతాం.

ثُمَّ اَنْتُمْ هٰۤؤُلَاۤءِ تَقْتُلُوْنَ اَنْفُسَكُمْ وَتُخْرِجُوْنَ
فَرِيْقًا مِّنْكُمْ مِّنْ دِيَارِهِمْ ۡ تَظٰهَرُوْنَ عَلَيْهِمْ
بِالْاِثْمِ وَالْعُدْوَانِ ؕ وَاِنْ يَّاْتُوْكُمْ اُسٰرٰى
تُفٰدُوْهُمْ وَهُوَ مُحَرَّمٌ عَلَيْكُمْ اِخْرَاجُهُمْ ؕ
اَفَتُؤْمِنُوْنَ بِبَعْضِ الْكِتٰبِ وَتَكْفُرُوْنَ
بِبَعْضٍ ۚ فَمَا جَزَآءُ مَنْ يَّفْعَلُ ذٰلِكَ مِنْكُمْ اِلَّا
خِزْىٌ فِى الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَيَوْمَ الْقِيٰمَةِ يُرَدُّوْنَ
اِلٰٓى اَشَدِّ الْعَذَابِ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا
تَعْمَلُوْنَ ﴿85﴾

(85) అయినా పరస్పరం హత్యలు చేశారు. మీలోని ఒక వర్గాన్ని దేశ బహిష్కారం కూడ చేశారు. ఇంకా పాపం, మరియు దౌర్జన్యపు పనులలో వారికి వ్యతిరేకంగా మరొకరి పట్ల పక్షపాతం వహించారు. అయితే వారు ఖైదీలుగా మీ దగ్గరకు వచ్చినప్పుడు మీరు వారి పరిహారం చెల్లించారు. కాని వారిని బహిష్కరించడం మీపై హరాం చేయబడింది అన్న విషయాన్ని మీరు పట్టించుకోలేదు. కొన్ని ఆదేశాలను విశ్వసించి మరి కొన్నింటిని తిరస్కరిస్తున్నారా? మీలో నుండి ఎవరయితే ఇలా చేశారో దానికి శిక్ష, ఇహలోకంలో అవమానం లభించి ప్రళయదినాన వారు కఠిన శిక్షకు అర్హులు కావటం తప్ప అందుకు శిక్ష ఏముంది? అల్లాహ్ మీ కర్మలను ఎరుగనివాడు కాదు.

75 – 79. ఇంతకు పూర్వం వచ్చిన ఆయత్‌లలో యూదులు దైవాదేశాల పట్ల అవిధేయత చూపేవారనీ, హ(జత్ మూసా (అ)తో వాదోపవాదాలు చేసేవారనీ ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో, యూదులు దైవవాణిలో మార్పులూ చేర్పులూ చేసేవారనీ చెప్పబడింది. తౌరాత్‌లో ముహమ్మద్ (స) గురించి స్పష్టమయిన నిదర్శనాలు ఉన్నాయి కాని వారు వాటిని మార్చివేశారు. ఉదాహరణకు అందమైన ముఖం గలవారు బదులు, చామన ఛాయ గలవారు అనీ, చక్కని కండ్లు బదులు, నీలికన్నులవారు, మధ్యస్థమైన ఎత్తుకు బదులు బాగా ఎత్తుగల వారనీ వ్రాసేశారు. అంటే ప్రజలు ఆయన్ని గుర్తించకూడదనీ, ఆయన్ని విశ్వసించకూడదనీ వీరి ఉద్దేశ్యం.

ఇంకా యూదులు తాము అల్లాహ్ సంతతివారమనీ, ఆయనకు ప్రియమైన వారమనీ, వారి వంశం ప్రవక్తల వంశమనీ, అందులో వేలాది మంది ప్రవక్తలు ఉన్నారనీ, వారు తమను కాపాడతారనీ గర్వించేవారు. ఇంకా అల్లాహ్ శిక్షలలో అతి పెద్దది నరకం. మొదట తాము నరకంలోకే ప్రవేశించం. ఒకవేళ నరకంలో ప్రవేశించినా 7 రోజులకు మించి నరకంలో ఉండము, తిరిగి స్వర్గానికి వస్తాము అని విర్రవీగేవారు.

80, 81. మోక్షం కోసం యూదులైతే చాలు అని యూదులు భావిస్తారు. ఎందుకంటే వారు ప్రవక్తల వంశంతో సంబంధం కలవారు. విశ్వాసం, సత్కార్యాలు చేయవలసిన అవసరం లేదు. ఇదేవిధంగా మోక్షం కోసం క్రైస్తవులము అయితే చాలు, ఈసా (అ) తమను రక్షిస్తారు. విశ్వాసం, సత్కార్యాలు చేయడంతో తమకు పనిలేదని క్రైస్తవులు భావిస్తారు. ఇదేవిధంగా కొందరు ముస్లింలు కూడ మోక్షం కోసం ఔలియాల వసీలా ఉంటే చాలు విశ్వాసం సదాచరణ అవసరం లేదు అని భావిస్తున్నారు. ఎవరయినా సరే మోక్షం కోసం విశ్వాసం, సదాచరణ అవసరం. ఇంకా ఎవరయితే సదాచరణ చేయకుండా మరణిస్తారో అతడు నరకంలో ప్రవేశిస్తాడు అని ఈ ఆయత్‌లలో అల్లాహ్ స్పష్టం చేశాడు.

నరకబాధ నుండి తప్పించుకోవడానికి ధనవంతులు జకాత్ ఇవ్వడం అవసరం. పిల్లలు తల్లిదండ్రుల సేవ

أُولٰٓئِكَ الَّذِيْنَ اشْتَرَوُا الْحَيٰوةَ الدُّنْيَا بِالْاٰخِرَةِ ز فَلَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ يُنْصَرُوْنَ ﴿86﴾ ع 10 4 10

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَقَفَّيْنَا مِنْۢ بَعْدِهٖ بِالرُّسُلِ ز وَاٰتَيْنَا عِيْسَى ابْنَ مَرْيَمَ الْبَيِّنٰتِ وَاَيَّدْنٰهُ بِرُوْحِ الْقُدُسِ ط اَفَكُلَّمَا جَآءَكُمْ رَسُوْلٌۢ بِمَا لَا تَهْوٰٓى اَنْفُسُكُمُ اسْتَكْبَرْتُمْ ج فَفَرِيْقًا كَذَّبْتُمْ ز وَفَرِيْقًا تَقْتُلُوْنَ ﴿87﴾

وَقَالُوْا قُلُوْبُنَا غُلْفٌ ط بَلْ لَّعَنَهُمُ اللّٰهُ بِكُفْرِهِمْ فَقَلِيْلًا مَّا يُؤْمِنُوْنَ ﴿88﴾

وَلَمَّا جَآءَهُمْ كِتٰبٌ مِّنْ عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ لِّمَا مَعَهُمْ لا وَكَانُوْا مِنْ قَبْلُ يَسْتَفْتِحُوْنَ عَلَى الَّذِيْنَ كَفَرُوْا ۚ فَلَمَّا جَآءَهُمْ مَّا عَرَفُوْا كَفَرُوْا بِهٖ ز فَلَعْنَةُ اللّٰهِ عَلَى الْكٰفِرِيْنَ ﴿89﴾

(86) పరలోకం బదులు ప్రాపంచిక జీవితం కొనితెచ్చుకున్న వారు వీరే. (ఇటువంటి వారి కోసం) వారి శిక్షను తగ్గించటమూ జరగదు. వారికి ఏ విధమైన సహాయమూ చేయబడదు. (87) మరియు మేము మూసా (అ)కు తౌరాత్‌ను ఇచ్చాము. ఆయన తర్వాత విరామం ఇస్తూ, ప్రవక్తలను పంపుతూ వచ్చాం. ఇంకా మరియం కుమారుడైన ఈసా (అ)కు ప్రవక్త పదవి యొక్క స్పష్టమయిన నిదర్శనాలను ప్రసాదించాము. ఇంకా మేము పవిత్ర ఆత్మ, (జిబ్రయీల్ (అ) ద్వారా ఆయనకు సహాయం చేశాము. ఎప్పుడయినా ఏ ప్రవక్త అయినా స్పష్టమయిన ఆదేశాలతో మీ వద్దకు వచ్చినప్పుడు, మీ మనస్సుకు నచ్చకపోతే మీరు విర్రవీగుతూ కొందరు దైవప్రవక్తలను అసత్యవాదులుగా చిత్రించారు. మరికొందరు ప్రవక్తల్ని హత్య చేసేవారు. 88) ఇంకా యూదులు (గర్వాధికృతతో) ఇలా పలికేవారు, ''మా హృదయాలు గలీబులలో (సురక్షితంగా) ఉన్నాయి. అల్లాహ్, వారి తిరస్కార వైఖరి కారణంగా వారిని శపించాడు. కనుక బహు కొద్దిమంది మాత్రమే విశ్వసించేవారు. (89) ఇంకా వారి వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించే గ్రంథం అల్లాహ్ తరఫు నుండి వచ్చేసినపుడు, అంతకు పూర్వం తిరస్కారులకు వ్యతిరేకంగా విజయం, దైవసహాయం కోసం ప్రార్థనలు చేసేవారు. మరి వారి వద్దకు అది వచ్చేసినపుడు, దాన్ని వారు గుర్తించారు. అయినా దాన్ని వ్యతిరేకించారు. కాబట్టి ఇటువంటి తిరస్కారులపై అల్లాహ్ అభిశాపం ఉంది.

చేయడం అవసరం. దైవప్రవక్త (స) కు నమాజ్ అవసరం అయినప్పుడు మనకు అవసరం ఎందుకు కాదూ? దైవప్రవక్త (స) సంతానానికి నమాజ్ అవసరం అయినప్పుడు మనకు ఎందుకు కాదు? దైవప్రవక్త (స) సహాబా, అబూబకర్ (రజి), ఉమర్ (రజి) వంటివారికి నమాజ్ అవసరం అయినప్పుడు మనకు ఎందుకు అవసరం కాదు? అల్లాహ్ పట్ల భయం వల్లనే ఆచరణ వస్తుంది.

యూదులు ఆచరణ శూన్యులు అవడానికి కారణం వారి మనస్సుల్లో దైవభీతి లేకపోవడం వల్లనే. ఈనాడు

بِئْسَمَا اشْتَرَوْا بِهٖٓ اَنْفُسَهُمْ اَنْ يَّكْفُرُوْا بِمَآ
اَنْزَلَ اللّٰهُ بَغْيًا اَنْ يُّنَزِّلَ اللّٰهُ مِنْ فَضْلِهٖ عَلٰى مَنْ
يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۚ فَبَآءُوْ بِغَضَبٍ عَلٰى غَضَبٍ ۗ
وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ مُّهِيْنٌ ﴿90﴾

وَاِذَا قِيْلَ لَهُمْ اٰمِنُوْا بِمَآ اَنْزَلَ اللّٰهُ قَالُوْا نُؤْمِنُ
بِمَآ اُنْزِلَ عَلَيْنَا وَيَكْفُرُوْنَ بِمَا وَرَآءَهٗ ۚ
وَهُوَ الْحَقُّ مُصَدِّقًا لِّمَا مَعَهُمْ ۗ قُلْ فَلِمَ
تَقْتُلُوْنَ اَنْۢبِيَآءَ اللّٰهِ مِنْ قَبْلُ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿91﴾

وَلَقَدْ جَآءَكُمْ مُّوْسٰى بِالْبَيِّنٰتِ ثُمَّ اتَّخَذْتُمُ
الْعِجْلَ مِنْۢ بَعْدِهٖ وَاَنْتُمْ ظٰلِمُوْنَ ﴿92﴾

(90) వారు తమను తాము అమ్ముకున్నారు. ఇది ఎంత చెడ్డ విషయం? అల్లాహ్ తన కృపవలన తన దాసులలో తాను కోరుకున్న వానిపై అవతరింపచేశాడు అన్న అసూయతో అల్లాహ్ అవతరింపచేసిన హితవును తిరస్కరిస్తున్నారు. కనుక వీరు దైవాగ్రహానికి పాత్రులు అయ్యారు. ఇటువంటి తిరస్కారులకు అవమానకరమైన శిక్ష ఉంటుంది. (91) “అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసించండి'' అని వారికి చెప్పబడినప్పుడు వారు, “మాపై అవతరింప చేయబడిన దానినే విశ్వసిస్తాము, దానిని తప్ప మరే దానినీ విశ్వసించము” అని అంటారు. వాస్తవానికి అది సత్యంపై ఆధారపడిన గ్రంథం. వారి వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించే గ్రంథం. అయినప్పటికీ వారు దాన్ని తిరస్కరిస్తారు. మీరే గనక విశ్వసించిన వారయినట్లయితే, దైవప్రవక్తలను ఎందుకు హత్య చేస్తున్నారు?” అని మీరు అడగండి. (92) మీ వద్దకు హజ్రత్ మూసా (అ) ఎన్నో స్పష్టమయిన నిదర్శనాలను తీసుకువచ్చారు. అయినా మీరు ఆయన పరోక్షంలో ఆవు దూడను ఆరాధ్యంగా చేసుకున్నారు. దుష్టులయిన వారంటే మీరే.

చాలామంది ముస్లింలు సదాచరణ చేయటం లేదు. కారణం : వారి హృదయాల్లో దైవభీతి లేదు. వారు ఔలియా అల్లాహ్ గారల వసీలా వల్లనే జీవిస్తున్నారు. వాటినే నమ్ముకొని ఉన్నారు.

మానవుడు ఇస్లామీ ఆదేశాలను పాటించాలి, మానవసంబంధమైన బలహీనతల వల్ల ఎవరివల్లనైనా ఏవయినా తప్పులు జరిగిపోతే, అల్లాహ్ కూడ క్షమించడానికి సిద్ధమే. దైవప్రవక్త (స) కూడ సిఫారసు చేస్తారు. కాని మనిషి తప్పక నియమం పాటించాలి. నమాజు, రోజా, హజ్, జకాత్, తల్లిదండ్రుల సేవ వగైరాలు చేయాలి. ఇంకా వ్యభిచారం, మద్యపానం, జూదం వగైరాలు వంటి నిషేధిత పనుల నుండి దూరంగా ఉండాలి.

ఇంకా నమాజ్‌ను క్రమం తప్పక పాటించని వారు మరణించిన తరువాత నరకానికి అప్పగించబడతారు.

83 – 86. గత ఆయత్‌లలో యూదులు బెదురు, భయం లేని వారయి పాపాలు చేసిన వైనం వివరించబడింది. ఇక ఈ ఆయత్‌లలో యూదుల అంతర్గత విరోధం, తలబిరుసుతనం, కల్లోలం, కలహాల ప్రస్తావన ఉంది. దానితో పాటు వారు అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగపర్చారు. ధర్మానికి సంబంధించిన కొన్ని ఆదేశాల్ని పాటించారు. మరికొన్ని ఆదేశాల్ని తిరస్కరించారు. తమ సోదరుల్ని హత్య చేయకూడదు అని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ

| | |
|---|---|
| وَإِذْ أَخَذْنَا مِيثَاقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ الطُّورَ ۖ خُذُوا مَا آتَيْنَاكُمْ بِقُوَّةٍ وَاسْمَعُوا ۖ قَالُوا سَمِعْنَا وَعَصَيْنَا وَأُشْرِبُوا فِي قُلُوبِهِمُ الْعِجْلَ بِكُفْرِهِمْ ۚ قُلْ بِئْسَمَا يَأْمُرُكُمْ بِهِ إِيمَانُكُمْ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿93﴾ قُلْ إِنْ كَانَتْ لَكُمُ الدَّارُ الْآخِرَةُ عِنْدَ اللَّهِ خَالِصَةً مِنْ دُونِ النَّاسِ فَتَمَنَّوُا الْمَوْتَ إِنْ كُنْتُمْ صَادِقِينَ ﴿94﴾ وَلَنْ يَتَمَنَّوْهُ أَبَدًا بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ ۗ وَاللَّهُ عَلِيمٌ بِالظَّالِمِينَ ﴿95﴾ | (93) మరియు మేము తూర్ కొండను మీపైకి ఎత్తివుంచి మేము మీకిచ్చిన గ్రంథం ప్రకారం, "దృఢంగా ఆచరించమని, శ్రద్ధగా వినండని మీ నుండి ప్రమాణం తీసుకున్నాము. (మీ పూర్వీకులు) పైకి "మేము విన్నాము" అని, మనసులో "మేము ఒప్పుకోము" అనీ అన్నారు. వారి తిరస్కారం వలన దూడను ఆరాధించడం వారి మనసుల్లో నాటుకుపోయింది. వారితో అనండి, "మీ విశ్వాసం బోధిస్తున్న కర్మలు చాలా చెడ్డవి. మీరు నిజంగానే విశ్వాసులు అయినట్లయితే (చెడు కర్మలు చేయకూడదు). (94) వారికి మీరు చెప్పేయండి, "పరలోక గృహం అల్లాహ్ సమక్షంలో కేవలం మీ కొరకే ఉండి, మరెవ్వరికోసమూ లేకపోయినట్లయితే రండి, నిజానికి సాక్ష్యంగా చావును కోరండి." (స్వర్గానికి హక్కుదారులు అయితే). (95) కాని వీరు ఎన్నటికీ చావును కోరుకోరు, కారణం ఏమంటే వారికి ముందూ, వెనుకా పాపకార్యాలే ఉన్నాయి. (పాపపు పనులు చేశారు) ఇంకా, అల్లాహ్ దుర్మార్గులను బాగా ఎరుగును. |

వీరు హత్యలు చేశారు. నమాజు చేయాలి కాని వారు క్రమం తప్పక పాటించేవారు కాదు. అటువంటి వారికి ప్రపంచంలో అవమానం, పరలోకంలో ఘోరశిక్షా ఉన్నాయి అన్న విషయం కూడ వివరించబడింది.

87 – 91. క్రితం చెప్పబడిన ఆయత్‌లలో యూదుల వాగ్దాన భంగం, అవిధేయతల గురించి చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ తన వరాలు, ఉపకారాలను ప్రస్తావిస్తున్నాడు. "నేను మీ హితవు కోసం హజ్రత్ మూసా (అ)కు గ్రంథాన్నిచ్చాను. ఆయన తర్వాత క్రమం తప్పక ప్రవక్తలను పంపుతూ వచ్చాను. కాని మీరు కొందరిని తిరస్కరిస్తూ, మరికొందరిని హత్యలు చేస్తూ వచ్చారు. ఇంకా హజ్రత్ ముహమ్మద్ (స)ను ప్రవక్తగా చేసి పంపినప్పుడు ఆయనకు కూడ వ్యతిరేకంగా అల్లరి చేష్టలు చేయసాగారు. ఆయన్ని కూడ విశ్వసించలేదు." హజ్రత్ ముహమ్మద్ (స) గురించి వారు ఇలా అన్నారు, "ఆయన మా వంశంలోని వాడు కాదు" అందుకు అల్లాహ్ ఇలా ప్రశ్నించాడు, "మీ వంశంలో వచ్చిన వందలాది ప్రవక్తల్ని మీరు ఎందుకు తిరస్కరించారు, మరికొందరిని ఎందుకు హత్య చేశారు? ఇటువంటి వారిపై అల్లాహ్ అభిశాపం ఉంది."

92 – 95. ఇంతకు ముందు వచ్చిన ఆయత్‌లలో, యూదులను, "మీరు ఖుర్‌ఆన్‌ను, హజ్రత్ ముహమ్మద్ (స)ను విశ్వసించండి" అని చెప్పబడింది. కాని వారు విశ్వసించి, దైవప్రవక్త (స)కు తోడ్పడే బదులు హజ్రత్ ముహమ్మద్ (స)ను తిరస్కరించారు. ఆయన (స)తో విరోధించారు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ యూదులపై తూర్ కొండను ఎత్తి ఆదేశాలను పాటిస్తామని వారిచేత ప్రమాణం తీసుకున్నాడు. అందుకు వారు సమ్మతించారు.

(96) ఇంకా మీరు వారిని బ్రతికివుండాలనే ఆశ కలవారుగా గ్రహిస్తారు. చివరికి ముష్రికులను మించి వారిలో ప్రతివ్యక్తీ తనకు వెయ్యేళ్లు జీవితం లభించాలని కోరుకుంటాడు. ఒకవేళ అతనికి ఇంత సుదీర్ఘమయిన ఆయుష్షు లభించినా (ఈ సుదీర్ఘ జీవితం) అతడ్ని శిక్ష నుండి కాపాడజాలదు. వారు చేస్తున్న దానిని అల్లాహ్ బాగా కనిపెట్టి ఉన్నాడు.

وَلَتَجِدَنَّهُمْ اَحْرَصَ النَّاسِ عَلٰى حَيٰوةٍ ۚ وَمِنَ
الَّذِيْنَ اَشْرَكُوْا ۚ يَوَدُّ اَحَدُهُمْ لَوْ يُعَمَّرُ اَلْفَ
سَنَةٍ ۚ وَمَا هُوَ بِمُزَحْزِحِهٖ مِنَ الْعَذَابِ اَنْ
يُّعَمَّرَ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ بِمَا يَعْمَلُوْنَ ﴿96﴾ ع 11 10 11

(97) మీరు (ఆ యూదులతో) చెప్పండి, జిబ్రీల్ (అ)కు శత్రువు అయినవాడు (వాడికి తెలియాలి) జిబ్రీల్ (అ) యే ఖుర్ఆన్‌ను అల్లాహ్ ఆదేశంపై మీ హృదయంపై అవతరింపచేశాడు. అది తనకు పూర్వం వచ్చిన గ్రంథాలను ధృవీకరిస్తుంది. ఇంకా విశ్వాసులకు అది హితబోధ మరియు శుభవార్త.

قُلْ مَنْ كَانَ عَدُوًّا لِّجِبْرِيْلَ فَاِنَّهٗ نَزَّلَهٗ عَلٰى
قَلْبِكَ بِاِذْنِ اللّٰهِ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ وَهُدًى
وَّبُشْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿97﴾

(98) అల్లాహ్‌కు, ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు జిబ్రీల్ (అ), మికాయీల్ (అ)కు విరోధి అయిన వారిపట్ల అల్లాహ్ కూడ నిస్సందేహంగా ఇటువంటి తిరస్కారుల విరోధియే.

مَنْ كَانَ عَدُوًّا لِّلّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَرُسُلِهٖ وَجِبْرِيْلَ
وَمِيْكٰىلَ فَاِنَّ اللّٰهَ عَدُوٌّ لِّلْكٰفِرِيْنَ ﴿98﴾

(99) (ఓ ముహమ్మద్ –స) మేము నీ వైపుకు ఎంతో స్పష్టమైన ఆయత్‌లను అవతరింపజేశాము. వాటిని అవిధేయులు తప్ప ఎవ్వరూ తిరస్కరించజాలరు.

وَلَقَدْ اَنْزَلْنَآ اِلَيْكَ اٰيٰتٍۢ بَيِّنٰتٍ ۚ وَمَا يَكْفُرُ بِهَآ
اِلَّا الْفٰسِقُوْنَ ﴿99﴾

(100) (ఎల్లప్పుడూ ఈవిధంగానే జరగలేదా?) ఆ యూదులు ఏదయినా ప్రమాణం చేసినప్పుడల్లా వారిలోని ఒక వర్గం దాన్ని పెడచెవిన పెట్టింది. పైగా వారిలో అధికులు అయితే దీన్ని విశ్వసించనే లేదు.

اَوَكُلَّمَا عٰهَدُوْا عَهْدًا نَّبَذَهٗ فَرِيْقٌ مِّنْهُمْ ؕ بَلْ
اَكْثَرُهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿100﴾

(101) అల్లాహ్ తరఫు నుండి ఏ ప్రవక్త అయినా వచ్చినప్పుడల్లా వారివద్ద ప్రస్తుతం ఉన్న గ్రంథాన్ని ధృవీకరించినా, ఈ గ్రంథం కలవారిలోని ఒక వర్గమే, అల్లాహ్ గ్రంథాన్ని వారు దాన్ని ఎరుగనే ఎరుగరన్న విధంగా విస్మరించారు.

وَلَمَّا جَآءَهُمْ رَسُوْلٌ مِّنْ عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ لِّمَا
مَعَهُمْ نَبَذَ فَرِيْقٌ مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ ۙ
كِتٰبَ اللّٰهِ وَرَآءَ ظُهُوْرِهِمْ كَاَنَّهُمْ لَا يَعْلَمُوْنَ ﴿101﴾

وَاتَّبَعُوْا مَا تَتْلُوا الشَّيٰطِيْنُ عَلٰى مُلْكِ
سُلَيْمٰنَ ۚ وَمَا كَفَرَ سُلَيْمٰنُ وَلٰكِنَّ الشَّيٰطِيْنَ
كَفَرُوْا يُعَلِّمُوْنَ النَّاسَ السِّحْرَ ۚ وَمَآ اُنْزِلَ عَلَى
الْمَلَكَيْنِ بِبَابِلَ هَارُوْتَ وَمَارُوْتَ ۭ وَمَا
يُعَلِّمٰنِ مِنْ اَحَدٍ حَتّٰى يَقُوْلَآ اِنَّمَا نَحْنُ فِتْنَةٌ فَلَا
تَكْفُرْ ۭ فَيَتَعَلَّمُوْنَ مِنْهُمَا مَا يُفَرِّقُوْنَ بِهٖ بَيْنَ
الْمَرْءِ وَزَوْجِهٖ ۭ وَمَا هُمْ بِضَاۗرِّيْنَ بِهٖ مِنْ اَحَدٍ
اِلَّا بِاِذْنِ اللّٰهِ ۭ وَيَتَعَلَّمُوْنَ مَا يَضُرُّھُمْ وَلَا
يَنْفَعُھُمْ ۭ وَلَقَدْ عَلِمُوْا لَمَنِ اشْتَرٰىهُ مَا لَهٗ فِي
الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ڜ وَلَبِئْسَ مَا شَرَوْا بِهٖٓ
اَنْفُسَھُمْ ۭ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿102﴾

(102) ఇంకా, వారు సులైమాన్ (అ) పరిపాలనా కాలంలో షైతానులు పఠించే వాక్యాల అన్వేషణలో పడిపోయారు. సులైమాన్ (అ) ఎన్నడూ ఇలాంటి అవిశ్వాసానికి ఒడిగట్టలేదు. అసలు ఈ అవిశ్వాస చేష్టకు పాల్పడినది షైతానులే. వారు ప్రజలకు చేతబడిని నేర్పేవారు. (మరి ఈ యూదులు కూడా ఈ క్షుద్రవిద్యనే అనుసరించారు) అది బాబిలోని యాలో హారూత్, మారూత్ అనే ఇద్దరు దైవదూతలపై అవతరింపజేయబడినది. ఇంకా మేమే స్వయంగా పరీక్షకు లోనయి ఉన్నాము. నీవు తిరస్కారివి కావద్దు అని చెప్పనంతవరకూ ఎవరికీ చేతబడిని నేర్పేవారు కాదు. అయినప్పటికీ ప్రజలు వారి నుండి కొన్ని విషయాలను నేర్చుకునేవారు. వాటిద్వారా భార్యా భర్తల మధ్య ఎడబాటు కల్పించేవారు. అయినాసరే, వారు ఎవరినీ అల్లాహ్ అభీష్టానికి వ్యతిరేకంగా నష్టం కలిగించలేరు. ఇంకా ప్రజలు తమకు లాభం కలిగించక నష్టం కలిగించే దానినే నేర్చుకునేవారు. వాస్తవానికి, దీన్ని నేర్చుకున్న వ్యక్తికి అంతిమ దినం నాడు ఎంటువంటి భాగమూ ఉండదని తెలుసు కున్నారు. వీరు తమ ప్రాణాలకు బదులుగా కొనుక్కున్న వస్తువు ఎంత చెడ్డది! అయ్యో! వీరు ఈ విషయాన్ని గ్రహిస్తే ఎంత బాగుండు!

కాని వాగ్దానాన్ని తోసిరాజన్నారు. ఇంకా తౌరాత్‌కూ, విశ్వాసానికీ వ్యతిరేకంగా దూడను ఆరాధించారు అన్న విషయం తెలియచేయబడుతోంది.

97. దైవప్రవక్త (స) యూదుల సమూహంతో జిబ్రీల్ నా మిత్రుడు అతడే నా దగ్గరకు వహీ (దైవసందేశం) తెస్తుంటాడు. అతడే దైవప్రవక్తలందరివద్దకూ దైవ సందేశాన్ని తెస్తూ వచ్చాడు. నిజం చెప్పండి. ప్రమాణం చేసి చెప్పండి. నా ఈ జవాబు సక్రమమయినదా? కాదా? అని అడిగినప్పుడు యూదులు ప్రమాణం చేసి చెప్పారు. “జవాబు అయితే సక్రమమే. కాని జిబ్రీల్ మా విరోధి. కఠినత్వం, హత్య, రక్తపాతాల విషయాలు తెస్తుంటాడు. కాబట్టి మేము అతడు చెప్పింది ఒప్పుకోం. మీ మాట కూడ ఒప్పుకోము. అయితే ఒక్క విషయం, మీ వద్దకు హజ్రత్ మికాయిల్ (అ) దైవ సందేశాన్ని తెస్తే, ఎందుకంటే అతను కారుణ్యం, వర్షాన్ని, పంటను తీసుకువచ్చేవాడు. ఇంకా మాకు మిత్రుడు. అటువంటి పక్షంలో మేము మీకు విధేయులమవుతాము, ధృవీకరిస్తాము” అని అన్నారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

وَلَوْ اَنَّهُمْ اٰمَنُوْا وَاتَّقَوْا لَمَثُوْبَةٌ مِّنْ عِنْدِ اللّٰهِ
خَيْرٌ ؕ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿103﴾ ع 12 7 12

(103) వీరే గనక విశ్వసించి (తఖ్వా) భయభక్తుల వైఖరి అవలంబించినట్లయితే అల్లాహ్ వద్ద వారికి ప్రతిఫలం, పుణ్యం లభించి ఉండేది. వారే గనక తెలుసుకుంటే అది ఎంతో ఉత్తమమయినది.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقُوْلُوْا رَاعِنَا وَقُوْلُوا انْظُرْنَا وَاسْمَعُوْا ؕ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ اَلِيْمٌ ﴿104﴾

(104) విశ్వాసులారా! మీరు ప్రవక్తతో 'రాయినా' అని అనకండి. "ఉన్‌జుర్‌నా" అని అనండి. (అంటే మా వైపు చూడండి అని) ఇంకా (ప్రవక్త మాటను) శ్రద్ధగా వినండి. తిరస్కారులకు బాధాకరమైన శిక్ష ఉంది.

مَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَلَا الْمُشْرِكِيْنَ اَنْ يُّنَزَّلَ عَلَيْكُمْ مِّنْ خَيْرٍ مِّنْ رَّبِّكُمْ ؕ وَاللّٰهُ يَخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿105﴾

(105) ఇంకా తిరస్కారులయిన వారు గ్రంథం కలవారిలోని వారైనా, ముష్రికులలోని వారైనా వారిలోని ఏ ఒక్కడూ నీ ప్రభువు తరపు నుండి ఏదయినా మేలు అవతరించడాన్ని కోరుకోడు. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని తన కారుణ్యానికి ప్రత్యేకించుకుంటాడు. ఆయన గొప్ప అనుగ్రహం కలవాడు.

مَا نَنْسَخْ مِنْ اٰيَةٍ اَوْ نُنْسِهَا نَاْتِ بِخَيْرٍ مِّنْهَآ اَوْ مِثْلِهَا ؕ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَیْءٍ قَدِيْرٌ ﴿106﴾

(106) మేము ఎప్పుడయినా ఏదయినా ఆయత్‌ను రద్దు చేసినా లేక మరపింపచేసినా దాని వంటి లేక దానికంటే ఉత్తమమైన దానిని అవతరింపచేస్తాము. అల్లాహ్ అన్నింటిపై ఆధిపత్యం కలవాడని మీకు తెలియదా?

اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِیٍّ وَّلَا نَصِيْرٍ ﴿107﴾

(107) భూమ్యాకాశాల అధికారం అల్లాహ్‌కు మాత్రమేనని, అల్లాహ్ తప్ప మరెవ్వరూ మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేవాడూ, సహాయకుడు లేడని మీరు ఎరుగరా?

اَمْ تُرِيْدُوْنَ اَنْ تَسْـَٔلُوْا رَسُوْلَكُمْ كَمَا سُئِلَ مُوْسٰى مِنْ قَبْلُ ؕ وَمَنْ يَّتَبَدَّلِ الْكُفْرَ بِالْاِيْمَانِ فَقَدْ ضَلَّ سَوَآءَ السَّبِيْلِ ﴿108﴾

(108) ఇంతకు పూర్వం మూసా (అ)ను ప్రశ్నించినట్లుగా మీరు మా ప్రవక్తను ప్రశ్నించ కోరుతున్నారా? (వినండి) విశ్వాసాన్ని తిరస్కారంతో మార్చేవాడు సన్మార్గం నుండి భ్రష్టుడు అవుతాడు.

وَدَّ كَثِيۡرٌ مِّنۡ اَهۡلِ الۡكِتٰبِ لَوۡ يَرُدُّوۡنَكُمۡ مِّنۡۢ
بَعۡدِ اِيۡمَانِكُمۡ كُفَّارًا ۖۚ حَسَدًا مِّنۡ عِنۡدِ
اَنۡفُسِهِمۡ مِّنۡۢ بَعۡدِ مَا تَبَيَّنَ لَهُمُ الۡحَـقُّ ۚ
فَاعۡفُوۡا وَاصۡفَحُوۡا حَتّٰى يَاۡتِىَ اللّٰهُ بِاَمۡرِهٖ ؕ اِنَّ اللّٰهَ
عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ﴿109﴾
وَاَقِيۡمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّکٰوةَ ؕ وَمَا تُقَدِّمُوۡا
لِاَنۡفُسِکُمۡ مِّنۡ خَيۡرٍ تَجِدُوۡهُ عِنۡدَ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ
بِمَا تَعۡمَلُوۡنَ بَصِيۡرٌ ﴿110﴾
وَقَالُوۡا لَنۡ يَّدۡخُلَ الۡجَـنَّةَ اِلَّا مَنۡ كَانَ هُوۡدًا اَوۡ
نَصٰرٰى ؕ تِلۡكَ اَمَانِيُّهُمۡ ؕ قُلۡ هَاتُوۡا بُرۡهَانَكُمۡ
اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ ﴿111﴾
بَلٰى ۚ مَنۡ اَسۡلَمَ وَجۡهَهٗ لِلّٰهِ وَهُوَ مُحۡسِنٌ فَلَهٗۤ اَجۡرُهٗ
عِنۡدَ رَبِّهٖ ۖ وَلَا خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ
يَحۡزَنُوۡنَ ﴿112﴾ ع 13 9 13
وَقَالَتِ الۡيَهُوۡدُ لَيۡسَتِ النَّصٰرٰى عَلٰى شَىۡءٍ ۖ
وَّقَالَتِ النَّصٰرٰى لَيۡسَتِ الۡيَهُوۡدُ عَلٰى شَىۡءٍ ۙ
وَّهُمۡ يَتۡلُوۡنَ الۡكِتٰبَ ؕ كَذٰلِكَ قَالَ الَّذِيۡنَ لَا
يَعۡلَمُوۡنَ مِثۡلَ قَوۡلِهِمۡ ۚ فَاللّٰهُ يَحۡكُمُ بَيۡنَهُمۡ
يَوۡمَ الۡقِيٰمَةِ فِيۡمَا كَانُوۡا فِيۡهِ يَخۡتَلِفُوۡنَ ﴿113﴾
وَمَنۡ اَظۡلَمُ مِمَّنۡ مَّنَعَ مَسٰجِدَ اللّٰهِ اَنۡ يُّذۡكَرَ
فِيۡهَا اسۡمُهٗ وَسَعٰى فِىۡ خَرَابِهَا ؕ اُولٰٓئِكَ مَا كَانَ
لَهُمۡ اَنۡ يَّدۡخُلُوۡهَآ اِلَّا خَآئِفِيۡنَ ؕ لَهُمۡ فِى
الدُّنۡيَا خِزۡىٌ وَّلَهُمۡ فِى الۡاٰخِرَةِ عَذَابٌ عَظِيۡمٌ ﴿114﴾

(109) గ్రంథం కలవారిలోని అధికులు మీరు విశ్వసించిన తర్వాత తిరిగి మిమ్మల్ని అవిశ్వాసులుగా మార్చివేయాలని కోరుతున్నారు. అందుకు కారణం వారి హృదయాలలో ఉన్న అసూయ మాత్రమే – సత్యవాక్కు ప్రస్ఫుటం అయినప్పటికీ (ముస్లింలారా) వారిని క్షమించండి. వారి పట్ల సడలింపుల వైఖరిని అవలంబించండి – స్వయంగా అల్లాహ్‌యే తన ఆదేశాన్ని పంపే వరకు. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారం కలిగి ఉన్నాడు. (110) మీరు నమాజును స్థాపించండి. జకాత్ చెల్లిస్తూ ఉండండి. ఏ మేలును అయితే మీరు మీ కోసం ముందుగా పంపుతారో, అదంతా అల్లాహ్ వద్ద పొందుతారు. ముమ్మాటికీ అల్లాహ్ మీ కర్మలను బాగా గమనిస్తున్నాడు. (111) (గ్రంథం కలవారు) కేవలం యూదుడు గానీ, క్రైస్తవుడు గానీ అయిన వ్యక్తే స్వర్గంలో ప్రవేశిస్తాడు అని అంటున్నారు. ఇవి వారి తప్పుడు కోర్కెలు. మీరు వారితో చెప్పండి, “మీరే గనుక ఈ వాదనలో సత్యవంతులయితే ఇందుకోసం ఏదయినా ఆధారం చూపండి. (112) (వినండి) అల్లాహ్‌కు నిజమయిన విధేయుడు, సద్వర్తనుడు ఎవరయినా అతడి ప్రతిఫలం అతడి ప్రభువు వద్ద తప్పక లభిస్తుంది. వారికి భయంగానీ, విచారంగానీ ఉండవు. (113) క్రైస్తవులు సత్యంపై లేరని యూదులు అంటారు. యూదులు సత్యంపై లేరని క్రైస్తవులు అంటారు. యదార్థానికి వీరంతా తౌరాత్ చదివేవారే. వీరిలాగే అజ్ఞానులు (ముష్రికులు) కూడ ఇదేవిధంగా అంటారు. తుదిదినం నాడు అల్లాహ్ వీరి విభేదాలను పరిష్కరిస్తాడు. (114) మస్జిద్‌లలో దైవస్తోత్రం చెయ్యడాన్నుండి ఆపి వాటి విధ్వంసానికి ప్రయత్నించే వానికన్నా దుర్మార్గుడెవ్వడు? అసలు వారు మస్జిదులలో భయపడుతూ ప్రవేశించాలి. ఇటువంటి వారికోసం ఇహలోకంలో అవమానం, పరలోకంలో ఘోరశిక్షా ఉన్నాయి.

| | |
|---|---|
| (115) తూర్పు పడమరల యజమాని అల్లాహ్‌యే. మీరు ఎటు ముఖం త్రిప్పినా అటు అల్లాహ్ సమ్ముఖం ఉంటుంది. నిస్సందేహంగా అల్లాహ్ విశాలత గలవాడు, సర్వమూ ఎరిగినవాడు. | وَلِلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ وَجْهُ اللّٰهِ اِنَّ اللّٰهَ وَاسِعٌ عَلِيْمٌ ﴿115﴾ |
| (116) మరియు వారు అల్లాహ్‌కు కుమారుడు ఉన్నాడు అంటున్నారు. అల్లాహ్ పవిత్రుడు. (అల్లాహ్‌కు కొడుకు ఎవ్వరూ లేరు) పైగా భూమ్యాకాశాలలో ఉన్న సమస్తానికి ఆయనే యజమాని, ఇవన్నీ ఆయనకే విధేయులై ఉన్నాయి. | وَقَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ بَلْ لَّهٗ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿116﴾ |
| (117) ఆయన ఆకాశాలనూ భూమినీ సృజించేవాడు. ఆయన ఏదయినా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు "అయిపో" అని మాత్రమే అంటాడు. ఆ పని అయిపోతుంది. | بَدِيْعُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِذَا قَضٰى اَمْرًا فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿117﴾ |
| (118) అల్లాహ్‌యే స్వయంగా మాతో ఎందుకు మాట్లాడడు? ఏదయినా నిదర్శనం మా వద్దకు ఎందుకు రావడం లేదు? అని మూర్ఖులు అంటారు. వారికి పూర్వం ఉన్నవారు కూడా ఇలాంటి మాటలనే చెప్పివున్నారు. వారి మాటలలాగే వారందరి హృదయాలు ఒకే పోలికతో ఉన్నాయి. నమ్మకం కలవారికోసం స్పష్టమయిన నిదర్శనాలు వివరించాము. | وَقَالَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ لَوْلَا يُكَلِّمُنَا اللّٰهُ اَوْ تَاْتِيْنَآ اٰيَةٌ كَذٰلِكَ قَالَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ مِّثْلَ قَوْلِهِمْ تَشَابَهَتْ قُلُوْبُهُمْ قَدْ بَيَّنَّا الْاٰيٰتِ لِقَوْمٍ يُّوْقِنُوْنَ ﴿118﴾ |

మునుపటి ఆయత్‌లలో యూదులు మంచివారు కాదనీ, చివరికి వారు జిబ్రాయిల్ (అ) ను తమ విరోధిగా ప్రకటించిన విషయం చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులు, విశ్వాసమూ, హితబోధలకు సంబంధించిన విషయాలను అనుసరించరనీ తెలుపబడుతోంది. తౌరాత్‌లో వారు ఖుర్‌ఆన్‌నూ, హజ్రత్ ముహమ్మద్ (స)నూ విశ్వసించాలన్న ఆదేశం ఉంది. కాని ఈ మంచిమాటను వారు తిరస్కరించారు. దానికి వ్యతిరేకంగా జాల విద్యను, మంత్రతంత్రాల విషయాలను నేర్చుకోవడంలో గొప్ప ఆసక్తి చూపసాగారు. వాటిద్వారా భార్యాభర్తలలో ఎడబాటు కల్పించేవారు.

104 - 110. మునుపటి ఆయత్‌లలో, ఈ విషయం చెప్పబడింది. యూదులు దైవగ్రంథం అయిన తౌరాత్‌ను చదివే, చదివించే, నేర్చే, నేర్చుకునే బదులు మంత్రవిద్యను నేర్చుకునే, నేర్పించే, దాని ద్వారా భార్యాభర్తలను విడదీసి, ప్రపంచంలోనూ ఉపద్రవాల్ని వ్యాపింపచేసే పనిలో నిమగ్నులయ్యారు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో చెప్పబడేదేమంటే అసూయ కారణంగా 'రఅనా' అనే బదులు 'రాయినా' అంటూ పలికేవారు. 'రాఅనా' అంటే మా

(119) నిస్సందేహంగా మేము మిమ్మల్ని సత్యజ్ఞానంతో శుభవార్తనిచ్చేవాడూ మరియు హెచ్చరించేవానిగా చేసి పంపాము. నరకవాసులను గురించి మిమ్మల్ని ప్రశ్నించడం జరుగదు.

إِنَّآ أَرۡسَلۡنَٰكَ بِٱلۡحَقِّ بَشِيرٗا وَنَذِيرٗاۖ وَلَا تُسۡـَٔلُ
عَنۡ أَصۡحَٰبِ ٱلۡجَحِيمِ ﴿119﴾

(120) మీరు వారి మతానికి లోబడనంతవరకూ, యూదులూ, క్రైస్తవులూ మీతో ఎంతమాత్రమూ రాజీపడరు. మీరు చెప్పివేయండి, "అల్లాహ్ చూపిన మార్గమే అసలు మార్గం. మరి మీరు జ్ఞానం వచ్చిన తర్వాత కూడ వారి కోర్కెలను అనుసరిస్తే అల్లాహ్ వద్ద మీకు రక్షకుడు గానీ, సహాయకుడుగానీ ఎవరూ ఉండరు."

وَلَن تَرۡضَىٰ عَنكَ ٱلۡيَهُودُ وَلَا ٱلنَّصَٰرَىٰ حَتَّىٰ
تَتَّبِعَ مِلَّتَهُمۡۗ قُلۡ إِنَّ هُدَى ٱللَّهِ هُوَ ٱلۡهُدَىٰۗ
وَلَئِنِ ٱتَّبَعۡتَ أَهۡوَآءَهُم بَعۡدَ ٱلَّذِي جَآءَكَ مِنَ
ٱلۡعِلۡمِ مَا لَكَ مِنَ ٱللَّهِ مِن وَلِيّٖ وَلَا
نَصِيرٍ ﴿120﴾

(121) మేము ఎవరికైతే గ్రంథాన్ని ఇచ్చామో వారు దానిని ఎలా చదవవలసిన హక్కు ఉన్నదో అలానే చదివేవారు మాత్రమే దీనిని విశ్వసిస్తారు. ఇంకా ఈ గ్రంథాన్ని తిరస్కరించే వారంటారా, ఇలాంటివారే నష్టపోయేవారు.

ٱلَّذِينَ ءَاتَيۡنَٰهُمُ ٱلۡكِتَٰبَ يَتۡلُونَهُۥ حَقَّ تِلَاوَتِهِۦٓ
أُوْلَٰٓئِكَ يُؤۡمِنُونَ بِهِۦۗ وَمَن يَكۡفُرۡ بِهِۦ فَأُوْلَٰٓئِكَ
هُمُ ٱلۡخَٰسِرُونَ ﴿121﴾ ع 14 9 14

(122) ఓ ఇస్రాయీల్ సంతతివారలారా! నేను మీకు ప్రసాదించిన వరాన్ని గుర్తు చేసుకోండి. ప్రపంచ జాతులన్నింటిపైనా మీకు శ్రేష్ఠతను ప్రసాదించాము.

يَٰبَنِيٓ إِسۡرَٰٓءِيلَ ٱذۡكُرُواْ نِعۡمَتِيَ ٱلَّتِيٓ أَنۡعَمۡتُ
عَلَيۡكُمۡ وَأَنِّي فَضَّلۡتُكُمۡ عَلَى ٱلۡعَٰلَمِينَ ﴿122﴾

(123) ఎవరూ ఇతరులెవ్వరికీ ఉపయోగపడని ఆ రోజుకు భయపడండి. ఆ రోజు అతని నుండి ఏవిధమయిన పరిహారమూ స్వీకరించబడదు. ఎటువంటి సిఫారసూ లాభం చేకూర్చదు. వారికి సహాయమూ చేయబడదు.

وَٱتَّقُواْ يَوۡمٗا لَّا تَجۡزِي نَفۡسٌ عَن نَّفۡسٖ شَيۡـٔٗا
وَلَا يُقۡبَلُ مِنۡهَا عَدۡلٞ وَلَا تَنفَعُهَا شَفَٰعَةٞ وَلَا
هُمۡ يُنصَرُونَ ﴿123﴾

వైపు చూడండి అని అర్థం. 'రాయినా' అంటే ఓ మా పశువుల కాపరీ అనే భావం వస్తుంది. యూదులు బహు దుర్బుద్ధి గలవారు. ముస్లింలతో, "మీరు యూదులు మాదిరిగా అయిపోకండి" అని చెప్పబడుతోంది. నేడు మనవాళ్లు కూడ ఖుర్ఆన్ నుండి హితవు, మార్గదర్శనం గ్రహించే బదులు దానిని తావీజులు ధరించేందుకు, ఒట్టు పెట్టుకునేందుకు ఉపయోగిస్తున్నారు.

111 - 115. మునుపటి ఆయత్‌లలో - యూదులకు దైవప్రవక్త (స) మరియు ముస్లింలపై ఈర్ష్యాసూయలు ఉన్నాయనీ, దైవప్రవక్త (స) ను, 'ఓ మా పశువుల కాపరీ!' అని పిలిచేవారని తెలియజేయబడింది. ఇక, ఈ ఆయత్‌లలో స్వర్గంలో ప్రవేశించడానికి, స్వర్గం ఎవరి వంశపారంపర్యపు జాగీరు కాదని యూదులకు, క్రైస్తవులకు తెలియజేయడం జరిగింది.

| | |
|---|---|
| (124) ఇంకా ఇబ్రాహీమ్ (అ) ను ఆయన ప్రభువు ఎన్నో పరీక్షలు పెట్టి చూశాడు. ఆ పరీక్షలన్నింటి లోనూ ఆయన పూర్తిగా తట్టుకున్నారు. (అల్లాహ్) సెలవిచ్చాడు, "నేను నిన్ను ప్రజలకు ఇమామ్ (నాయకుని)గా చేయగోరుతున్నాను." ఆయన అడిగారు, "నా సంతానం కోసమూ ఇదే వాగ్దానం ఉందా?" అల్లాహ్ సెలవిచ్చాడు, "దుర్మార్గులకు నా ఈ వాగ్దానం వర్తించదు." | وَإِذِ ابْتَلَىٰ إِبْرَاهِيمَ رَبُّهُ بِكَلِمَاتٍ فَأَتَمَّهُنَّ ۖ قَالَ إِنِّي جَاعِلُكَ لِلنَّاسِ إِمَامًا ۖ قَالَ وَمِن ذُرِّيَّتِي ۖ قَالَ لَا يَنَالُ عَهْدِي الظَّالِمِينَ ﴿124﴾ |

స్వర్గాన్ని ఆశించేవాడు అల్లాహ్‌కు నిజమయిన విధేయుడూ, సద్వర్తనుడు కావటం అవసరం. ప్రపంచంలో లక్షకు పైగా ప్రవక్తలు వచ్చారు. అందరూ ప్రపంచానికి సత్యతను పంచారు. తర్వాత ప్రజలు వర్గాలుగా, కులాలు, సంఘాలుగా చీలిపోయారు. సత్యత తమ వద్దే ఉందని వాదించసాగారు. యూదులు అంటారు. "ఎవరయినా యూదుడు అయితే చాలు, అతడు స్వర్గనివాసి అయిపోతాడు. అతడు దైవభక్తిపరుడు, సదాచరణ చేసేవాడు కావలసిన పనిలేదు." క్రైస్తవులు అన్నారు, "ఎవరైనా క్రైస్తవుడు అయితే చాలు స్వర్గానికి అర్హుడు అయిపోతాడు, విశ్వాసం, సత్కార్యాల అవసరం లేదు." ఇక ముస్లింలు కూడ చాలామంది వ్యక్తి ఆరాధనకు పాల్పడుతున్నారు. సమాధుల పూజారులు అవుతున్నారు. వ్యక్తి ఆరాధన, సమాధుల ఆరాధనలో మోక్షం లేదు. మోక్షం కోసం దైవభక్తిపరుడు, చేతలలో సదాచారుడు కావడం అవసరం. వాస్తవానికి దైవభక్తి తత్పరత, సదాచరణ చేయడమే ఇస్లాం. తనను ముస్లింగా చెప్పుకునే వ్యక్తి, దైవభక్తిపరుడు సదాచరణ చేసేవాడు కాకపోయినట్లయితే మరణించిన తర్వాత నరకంలో ప్రవేశిస్తాడు. ఎందుకంటే స్వర్గంలో ప్రవేశించడానికి విశ్వాసం, సదాచరణ షరతుగా ఉన్నాయి. ఈ విషయంపై మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇలా అన్నారు -

విశ్వజనీన సత్యం అంటే ఏమిటి?

విశ్వజనీన సత్యం అంటే దైవదాస్యం మరియు సదాచరణల సూత్రం. ఈ సూత్రమే దైవం ఏర్పరచిన ధర్మం. దీనినే ఇస్లాం పేరుతో పిలవడం జరుగుతోంది. దైవదాస్యం, సదాచరణ చేసే ఏ వ్యక్తి అయినా మోక్షం పొందగలడు. అతడు ఏ వర్గంలోనూ, జమాత్‌లోనూ చేరకపోయినా సరే.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (స) మక్కా నుండి మదీనాకు వస్తున్నారు. ఆయన (స) తన వాహనంపై ఉన్నారు. నఫిల్ నమాజ్ చేస్తున్నారు. వాహనం ఎటువైపుగా తిరిగితే ఆయన (నమాజ్‌లో) అటువైపే తిరిగి ఉంటున్నారు. అప్పుడు ఆయన ఈ ఆయత్‌ను పఠించి, "ఈ సందర్భంగానే ఈ ఆయత్ అవతరించింది" అని అన్నారు. (ముస్లిం)

116 – 120. మునుపటి మతాలలో స్వర్గం తమ కోసమే ప్రత్యేకించబడిందని యూదులు, క్రైస్తవులు చెప్పిన వైనం తెలియచేయబడింది. అల్లాహ్ ఈ అభిప్రాయం తప్పు అని చెప్పాడు. ఈ ఆయత్‌లలో అల్లాహ్‌కు సంతానం ఎవరూ లేరని, ఇలా అనేవారు అబద్ధాలకోరులనీ చెప్పబడింది. భూమీ ఆకాశాలలోని ప్రతి వస్తువుకూ అల్లాహ్‌యే యజమాని. ప్రతి వస్తువూ ఆయనకు విధేయత చూపుతోంది. పైగా ఆకాశం, భూమి ఎటువంటి నమూనా లేకుండానే సృష్టించేవాడూ ఆయనే. అంతేకాక అల్లాహ్ ఏదయినా పని చేయదలచుకుంటే ఆయన "కున్" అంటే చాలు వెంటనే ఆ పని అయిపోతుంది. అటువంటి వానికి సంతానంతో పని ఏముంది? ఉజైర్,

وَاِذۡ جَعَلۡنَا الۡبَيۡتَ مَثَابَةً لِّلنَّاسِ وَاَمۡنًا ؕ
وَاتَّخِذُوۡا مِنۡ مَّقَامِ اِبۡرٰهٖمَ مُصَلًّى ؕ وَعَهِدۡنَاۤ اِلٰٓى
اِبۡرٰهٖمَ وَاِسۡمٰعِيۡلَ اَنۡ طَهِّرَا بَيۡتِىَ لِلطَّآٮِٕفِيۡنَ
وَالۡعٰكِفِيۡنَ وَالرُّكَّعِ السُّجُوۡدِ ﴿125﴾

(125) మేము బైతుల్లాహ్ (దైవగృహం)ను ప్రజల కోసం, పుణ్యమూ, శాంతిభద్రతల ప్రదేశంగా చేశాము. మీరు ముఖామె ఇబ్రాహీంను ముసల్లా (నమాజు కోసం నిలబడే స్థలం)గా చేసుకోండి. నా గృహాన్ని ప్రదక్షిణం చేసేవారికోసం, ఏతెకాఫ్ పాటించే, రుకూ, సజ్దా చేసేవారి కోసం శుచిగా శుభ్రంగా ఉంచమని మేము ఇబ్రాహీం (అ) మరియు ఇస్మాయీల్ (అ)కు తాకీదు చేశాము.

وَاِذۡ قَالَ اِبۡرٰهٖمُ رَبِّ اجۡعَلۡ هٰذَا بَلَدًا اٰمِنًا
وَّارۡزُقۡ اَهۡلَهٗ مِنَ الثَّمَرٰتِ مَنۡ اٰمَنَ مِنۡهُمۡ بِاللّٰهِ
وَالۡيَوۡمِ الۡاٰخِرِ ؕ قَالَ وَمَنۡ كَفَرَ فَاُمَتِّعُهٗ قَلِيۡلًا
ثُمَّ اَضۡطَرُّهٗۤ اِلٰى عَذَابِ النَّارِ ؕ وَبِئۡسَ
الۡمَصِيۡرُ ﴿126﴾

(126) "ఓ ప్రభూ! ఈ ప్రదేశాన్ని శాంతి నగరంగా చెయ్యి. ఇక్కడ నివసించే వారిలో అల్లాహ్‌ను, పరలోకాన్ని విశ్వసించేవారికి ఫలాల ఆహారాన్నివ్వు" అని ప్రార్థించినపుడు అల్లాహ్ సెలవిచ్చాడు, "తిరస్కరించేవారికీ కొంత లాభాన్నిస్తాను. తర్వాత నరక యాతనలోకి నెట్టివేస్తాను. అది బహు చెడ్డ స్థావరం."

وَاِذۡ يَرۡفَعُ اِبۡرٰهٖمُ الۡقَوَاعِدَ مِنَ الۡبَيۡتِ
وَاِسۡمٰعِيۡلُ ؕ رَبَّنَا تَقَبَّلۡ مِنَّا ؕ اِنَّكَ اَنۡتَ
السَّمِيۡعُ الۡعَلِيۡمُ ﴿127﴾

(127) ఇబ్రాహీం (అ) ఇస్మాయీల్ (అ) దైవగృహం పునాదులను లేపుతున్నప్పుడు ప్రార్థించారు, "ఓ మా ప్రభూ! (మా ఈ సేవను) అంగీకరించు. నిస్సందేహంగా నీవే అందరి మొరలనూ వినేవాడవు, సర్వమూ ఎరిగినవాడవు."

رَبَّنَا وَاجۡعَلۡنَا مُسۡلِمَيۡنِ لَكَ وَمِنۡ ذُرِّيَّتِنَاۤ اُمَّةً
مُّسۡلِمَةً لَّكَ وَاَرِنَا مَنَاسِكَنَا وَتُبۡ عَلَيۡنَا ۚ
اِنَّكَ اَنۡتَ التَّوَّابُ الرَّحِيۡمُ ﴿128﴾

(128) ఓ ప్రభూ! మా ఇద్దర్నీ నీ విధేయులుగా చేసుకో. మా సంతానం నుండి నీ ముస్లిం సమాజం ఒకదాన్ని తయారుచేయి. (విధేయతగల జమాత్) మాకు నిన్ను ఆరాధించే పద్ధతులు నేర్పు. మా పశ్చాత్తాపాన్ని (తౌబా) అంగీకరించు. నిస్సందేహంగా నీవు తౌబాను అంగీకరించేవాడవు. దయతలచే వాడవు.

ఈసా (అ) ప్రవక్తలు అందరూ అల్లాహ్ దాసులు, ఆయన సృష్టితాలు. మౌలానా ఆజాద్ (రహ్మ) అంటున్నారు, అందరూ యూదులు అయిపోవాలని యూదులు కోరుకుంటారు. ఇదేవిధంగా అందరూ క్రైస్తవులు అయిపోవాలని క్రైస్తవులు కోరుకుంటారు. ఇది యదార్థ ప్రియత్వం కాదు. పైగా వర్గ ప్రియత్వమే. మత వర్గాలుగా ఏర్పడిన ఫలితం ఏమంటే యదార్థ ప్రియత్వం, వాస్తవ దృక్పథం స్థానే కేవలం వర్గ ఆరాధనా భావమే పనిచేస్తుంది. ప్రజలు ఒక మనిషి యొక్క విశ్వాసం, ఆచరణ ఎలా ఉన్నాయో చూడరు. కేవలం తమ వర్గ కూటమిలో చేరివున్నాడా లేదా అని మాత్రమే గమనిస్తారు. ప్రజల మనస్తత్వం ఇలా అయిపోతే ఇక ఆధారాలు, వాస్తవాలు ఏమీ పనిచేయవు. విషయం ఎంత సత్యమైనది, సమంజసమైనదయినప్పటికీ అటువంటి వారి దృష్టిలో వ్యర్థమైనదే అవుతుంది. ఓ ముహమ్మద్

رَبَّنَا وَابْعَثْ فِيْهِمْ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِكَ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَيُزَكِّيْهِمْ ؕ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿129﴾ ع 15 8 15

وَمَنْ يَّرْغَبُ عَنْ مِّلَّةِ اِبْرٰهٖمَ اِلَّا مَنْ سَفِهَ نَفْسَهٗ ؕ وَلَقَدِ اصْطَفَيْنٰهُ فِي الدُّنْيَا ۚ وَاِنَّهٗ فِي الْاٰخِرَةِ لَمِنَ الصّٰلِحِيْنَ ﴿130﴾

اِذْ قَالَ لَهٗ رَبُّهٗۤ اَسْلِمْ ۙ قَالَ اَسْلَمْتُ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿131﴾

وَوَصّٰى بِهَاۤ اِبْرٰهٖمُ بَنِيْهِ وَيَعْقُوْبُ ؕ يٰبَنِيَّ اِنَّ اللّٰهَ اصْطَفٰى لَكُمُ الدِّيْنَ فَلَا تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿132﴾

(129) మా ప్రభూ! నీ వాక్యాలు చదివి వినిపించే, గ్రంథజ్ఞానాన్ని నేర్పించే, విజ్ఞతా వివేచనలను విడమరచి చెప్పే, వారిని శుద్ధిపరిచే ప్రవక్తను వారి వర్గం నుండే పంపు. ముమ్మాటికీ నీవు ఆధిక్యతగల వాడివి, ఉపాయశాలివి. (130) మూర్ఖుడు మాత్రమే ఇబ్రాహీం ధర్మం నుండి ముఖం త్రిప్పుకుంటాడు. ఆయన్ని మేము ప్రపంచంలోనూ ఎన్నుకున్నాము, పరలోకంలోనూ ఆయన పుణ్యశీలురులతో ఉంటాడు. (131) ఆయన ప్రభువు ఆయనతో 'ముస్లిం అయిపో' (అంటే విధేయుడవు అయిపో) అని ఆదేశించినప్పుడు ఆయన వెంటనే అన్నాడు : "నేను సకల లోకాల ప్రభువుకు విధేయుడను అయిపోయాను." (132) ఇబ్రాహీం (అ) మరియు యాఖూబ్ (అ) తమ కుమారులతో, "కుమారులారా! మీకోసం అల్లాహ్ ఈ ధర్మాన్నే ఇష్టపడ్డాడు. కనుక ప్రాణాలున్నంత వరకూ ముస్లింలుగానే ఉండండి" (దైవవిధేయులు) అని ఉపదేశించారు.

(స)! యూదుత్వం లేక క్రైస్తవత్వ వర్గ కూటమిలో చేరనంతవరకూ యూదులూ క్రైస్తవులు మీ పట్ల ప్రసన్నులవరు – మీ విశ్వాసం, ఆచరణ ఎంత మంచిదయినా సమంజసమయినదైనా సరే.

121 – 127. మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ బనీ ఇస్రాయీల్ వారితో అన్నాడు, "మీరు పరలోక యాతన గురించి భయపడండి. అక్కడ కర్మలను బట్టి ఫలితం లభిస్తుంది. మీరు గనక హజ్రత్ ముహమ్మద్ (స)ను, ఖుర్‌ఆన్‌ను తిరస్కరిస్తే దాని పర్యవసానం నరకయాతనే."

ఇప్పుడు ఈ ఆయత్‌లలో తెలియచేయబడుతున్నదేమంటే, హజ్రత్ ఇబ్రాహీం (అ) యూదుడూ కాదు, క్రైస్తవుడూ కాదు, ఆయన ముస్లిం అంటే అల్లాహ్‌కు విధేయుడు. ఇంకా హజ్రత్ ముహమ్మద్ (స) కూడ అల్లాహ్‌కు విధేయులు అయిపోండి అనే సందేశమే ఇస్తున్నారు.

ఇబ్రాహీం (అ)ను మీరు అంగీకరిస్తున్నట్లయితే హజ్రత్ ఇబ్రాహీం (అ) చేసిన ప్రార్థన (దుఆ)ను గురించి ఆలోచించండి – కాబా గృహాన్ని నిర్మించే సమయంలో దుఆ చేశారు, "ఓ ప్రభూ! మక్కాలో మక్కా వారికి నీ వాణిని చదివి వినిపించే, సత్యాన్ని బోధించే ఒక ప్రవక్తను పంపు." అల్లాహ్ ఇబ్రాహీం ప్రార్థనను అంగీకరించాడు. హజ్రత్ ముహమ్మద్ (స) ను ప్రవక్తగా చేసి పంపాడు. మీరు గనక హజ్రత్ ఇబ్రాహీం (అ)ను అంగీకరిస్తున్నట్లయితే హజ్రత్ ముహమ్మద్ (స)ను కూడా అంగీకరించండి. ఇస్లాం సందేశాన్ని స్వీకరించండి. ముస్లింలు అయిపోండి.

ముఖామె ఇబ్రాహీం అంటే, ఒక రాయి, దానిపై నిలబడి ఇబ్రాహీం (అ) దైవగృహాన్ని నిర్మించారు. దానిపైనే

اَمۡ كُنۡتُمۡ شُهَدَآءَ اِذۡ حَضَرَ يَعۡقُوۡبَ الۡمَوۡتُۙ
اِذۡ قَالَ لِبَنِيۡهِ مَا تَعۡبُدُوۡنَ مِنۡۢ بَعۡدِىۡ ؕ قَالُوۡا
نَعۡبُدُ اِلٰهَكَ وَاِلٰهَ اٰبَآئِكَ اِبۡرٰهٖمَ وَاِسۡمٰعِيۡلَ
وَاِسۡحٰقَ اِلٰهًا وَّاحِدًا ۖۚ وَّنَحۡنُ لَهٗ مُسۡلِمُوۡنَ ﴿133﴾

(133) యాఖూబ్ (అ)కు మరణకాలం సమీపించినపుడు ఆయన తన కుమారులతో, "నా తదనంతరం మీరు ఎవరిని ఆరాధిస్తారు?" అని అడిగినప్పుడు మీరుగాని అక్కడ ఉన్నారా? అప్పుడు వారు జవాబిచ్చారు, "మేము మీకూ, మీ పూర్వీకులకూ ఇబ్రాహీం, ఇస్మాయీల్ మరియు ఇస్హాఖ్‌లకు ప్రభువు అయిన ఆ ఏకైక అల్లాహ్ (ప్రభువు) నే ఆరాధిస్తాము. ఆయనకే విధేయులము అవుతాము."

تِلۡكَ اُمَّةٌ قَدۡ خَلَتۡ ۚ لَهَا مَا كَسَبَتۡ وَلَكُمۡ
مَّا كَسَبۡتُمۡ ۚ وَلَا تُسۡـَٔلُوۡنَ عَمَّا كَانُوۡا
يَعۡمَلُوۡنَ ﴿134﴾

(134) ఇది ఒక గతించిపోయిన జమాత్ (బృందం). వారు చేసుకున్న కర్మలు వారి కోసమే. నీవు ఏదైతే సంపాదించుకుంటావో (ఆచరిస్తావో) అది నీ కోసం. వారు ఏమి చేశారు? అని నిన్ను ప్రశ్నించడం జరుగదు.

وَقَالُوۡا كُوۡنُوۡا هُوۡدًا اَوۡ نَصٰرٰى تَهۡتَدُوۡا ؕ قُلۡ بَلۡ
مِلَّةَ اِبۡرٰهٖمَ حَنِيۡفًا ؕ وَمَا كَانَ مِنَ
الۡمُشۡرِكِيۡنَ ﴿135﴾

(135) యూదులుగా, క్రైస్తవులుగా అయిపోతే సన్మార్గం పొందగలరని వీరంటున్నారు. మీరు చెప్పండి, ఇబ్రాహీం మిల్లత్ (సమాజం) వారే సన్మార్గంపై ఉన్నారు. ఇబ్రాహీం (అ) కేవలం అల్లాహ్‌ను ఆరాధించేవారు. ఆయన ముష్రిక్ (బహుదైవారాధకుడు) కాదు.

قُوۡلُوۡٓا اٰمَنَّا بِاللّٰهِ وَمَآ اُنۡزِلَ اِلَيۡنَا وَمَآ اُنۡزِلَ اِلٰٓى
اِبۡرٰهٖمَ وَاِسۡمٰعِيۡلَ وَاِسۡحٰقَ وَيَعۡقُوۡبَ
وَالۡاَسۡبَاطِ وَمَآ اُوۡتِىَ مُوۡسٰى وَعِيۡسٰى وَمَآ اُوۡتِىَ
النَّبِيُّوۡنَ مِنۡ رَّبِّهِمۡ ۚ لَا نُفَرِّقُ بَيۡنَ اَحَدٍ
مِّنۡهُمۡ ۖ وَنَحۡنُ لَهٗ مُسۡلِمُوۡنَ ﴿136﴾

(136) ముస్లింలారా! మీరందరూ అనండి, "మేము అల్లాహ్‌ను విశ్వసించాము ఇంకా మా వైపు అవతరించబడిన దానిని విశ్వసించాము మరియు ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్ (అలైహిముస్సలాం) మరియు వారి సంతానంపై అవతరించబడిన దానిని ఇంకా అల్లాహ్ తరఫున ఏదయితే మూసా (అ), ఈసా (అ) ఇంకా ఇతర ప్రవక్తలకు ఇవ్వబడిన దానిని విశ్వసించాము. వారిలో ఎవరి మధ్యా భేదభావం చూపేవారము కాము. మేము అల్లాహ్‌కు విధేయులము."

నిలబడి హజ్రత్ ఇబ్రాహీం (అ) ప్రజల్ని హజ్ కోసం పిలిచారు. ఈనాడు దాన్ని డోమ్ ఆకారంలో గాజుతో చేయబడిన కట్టడంలో భద్రపరిచారు.

فَإِنْ اٰمَنُوْا بِمِثْلِ مَآ اٰمَنْتُمْ بِهٖ فَقَدِ اهْتَدَوْا ۚ
وَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا هُمْ فِيْ شِقَاقٍ ۚ فَسَيَكْفِيْكَهُمُ
اللّٰهُ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۗ ﴿137﴾

(137) వారు కూడ మీరు విశ్వసించిన ప్రకారంగానే విశ్వసించినట్లయితే సన్మార్గం పొందగలరు. ఒకవేళ ముఖం త్రిప్పుకున్నట్లయితే తీవ్ర విభేదంలో ఉన్నారు. అతి త్వరలో అల్లాహ్ వారి నుండి మిమ్మల్ని కాపాడుతాడు. ఆయన బాగా వినేవాడు మరియు ఎరిగినవాడు.

صِبْغَةَ اللّٰهِ ۚ وَمَنْ اَحْسَنُ مِنَ اللّٰهِ صِبْغَةً ۫
وَّنَحْنُ لَهٗ عٰبِدُوْنَ ﴿138﴾

(138) అల్లాహ్ రంగు (వైఖరి)నే అవలంబించండి. అల్లాహ్ రంగుకన్నా మంచి రంగు మరెవరిది కాగలదు? మేమయితే ఆయన్నే ఆరాధించేవాళ్ళము.

قُلْ اَتُحَآجُّوْنَنَا فِي اللّٰهِ وَهُوَ رَبُّنَا وَرَبُّكُمْ ۚ
وَلَنَآ اَعْمَالُنَا وَلَكُمْ اَعْمَالُكُمْ ۚ وَنَحْنُ لَهٗ
مُخْلِصُوْنَ ۙ ﴿139﴾

(139) మీరు చెప్పేయండి, “అల్లాహ్ విషయంలో మీరు మాతో జగడమాడుతున్నారా? ఆయన మీకూ మాకూ కూడ ప్రభువు. మా కోసం మా కర్మలు, మీ కోసం మీ కర్మలు. మేమయితే ఆయన కోసమే అంకితం.

اَمْ تَقُوْلُوْنَ اِنَّ اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ
وَيَعْقُوْبَ وَالْاَسْبَاطَ كَانُوْا هُوْدًا اَوْ نَصٰرٰى ۗ
قُلْ ءَاَنْتُمْ اَعْلَمُ اَمِ اللّٰهُ ۗ وَمَنْ اَظْلَمُ مِمَّنْ
كَتَمَ شَهَادَةً عِنْدَهٗ مِنَ اللّٰهِ ۗ وَمَا اللّٰهُ بِغَافِلٍ
عَمَّا تَعْمَلُوْنَ ﴿140﴾

(140) ఇబ్రాహీం, ఇస్మాయీల్ మరియు ఇస్హాఖ్, యాఖూబ్, ఇంకా వారి సంతతి యూదులు లేక క్రైస్తవులు అని మీరంటున్నారా? మీరు ఎక్కువ తెలిసినవారా? లేక అల్లాహ్ ఎక్కువ తెలిసినవాడా? అని అడగండి. అల్లాహ్ సమక్షంలో సాక్ష్యాన్ని దాచేవారికన్నా దుష్టులు ఎవరు? అల్లాహ్ మీ పనుల పట్ల అజాగ్రత్తగా లేడు.

تِلْكَ اُمَّةٌ قَدْ خَلَتْ ۚ لَهَا مَا كَسَبَتْ وَلَكُمْ مَّا
كَسَبْتُمْ ۚ وَلَا تُسْئَلُوْنَ عَمَّا كَانُوْا يَعْمَلُوْنَ ﴿141﴾ ع 16 12 16

(141) ఇది గతించిన సమాజం. వారు చేసుకున్నది వారికి. మీరు చేసుకున్నది మీకు. వారి కర్మల విషయంలో మిమ్మల్ని ప్రశ్నించడం జరుగదు.

128. అల్లాహ్ హజ్రత్ ఇబ్రాహీం (అ) చేసిన ఈ ప్రార్థనను అంగీకరించాడు. ఈ నగరం మక్కా శాంతినగరం, వ్యవసాయం లేకపోయినా ప్రపంచంలోని అన్ని రకాల పండ్లు, అన్ని రకాల ధాన్యాలు విరివిగా దొరుకుతాయి. వాటిని చూసి మనిషి ఆశ్చర్యపోవలసిందే.

133. యూదులతో ఇలా చెప్పబడుతోంది : ఇబ్రాహీం (అ), యాఖూబ్ (అ) తమ సంతానాన్ని యూదు మతాన్నే అంటిపెట్టుకుని ఉండమని వసియ్యత్ (మరణ శాసనం) చేశారని మీరు వాదిస్తున్నారు. అంటే మీరు ఆ సమయంలో అక్కడ ఉన్నారా? అక్కడ మీరు హాజరు కాకపోయినట్లయితే (మీరు చెబుతున్నది) అబద్ధం. కాబట్టి వారి వాదన అసత్యం అని తేలిపోయింది. ఎందుకంటే ఆయన చేసిన వసియ్యత్ ఇస్లాం యొక్క వసియ్యతేగాని, యూదుమతం, లేదా క్రైస్తవం లేదా విగ్రహారాధనలకు సంబంధించినది కాదు.

ప్రవక్తలందరి ధర్మం ఇస్లాంయే. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “ప్రవక్తలు పరస్పరం సవతి సోదరులు. వారి తల్లులు వేర్వేరు స్త్రీలు (తండ్రి ఒక్కడే). వారి ధర్మమూ ఒక్కటే.” (సహీహ్ ముస్లిం – హ.నెం.4362)

134. ఇది కూడ యూదులతోనే చెప్పబడింది. మీ తాత ముత్తాతలలో ప్రవక్తలు, పుణ్యాత్ములు ఉండేవారు. వారితో సంబంధం, బంధుత్వం ఉండినందువల్ల ప్రయోజనం ఏమీ లేదు. మీ తాత ముత్తాతలు చేసుకొన్న సత్కర్మల పుణ్యం వారికే లభిస్తుంది తప్ప మీకు కాదు. మీరు చేసుకున్న సత్కర్మల ప్రతిఫలం మీకు లభిస్తుంది. దుష్కర్మలు చేసినట్లయితే శిక్షింపబడతారు. ఇంకా మీ తాత ముత్తాతల కర్మల ప్రయోజనం మీకు లభిస్తుందని నమ్మకం కలిగి యుండటం తప్పు అసలు విషయం విశ్వాసం, సదాచరణ మాత్రమే. మీ వద్ద విశ్వాసం, సదాచరణ ఉంటేనే నరకయాతన నుండి తప్పించుకుంటారు. లేకుంటే లేదు.

## సంగ్రహ వివరణ

ఖుర్ఆన్ సందేశం దైవారాధన, సదాచరణల సందేశం, దైవం పంపిన ప్రవక్తలందరి సందేశమూ ఇదే. అంతిమ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సందేశమూ ఇదే. ప్రజలు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. సత్కర్మలు చేయాలి అన్నదే. కాని మక్కా ప్రజలు దైవదాస్యం చేసేబదులు విగ్రహారాధకులు అయ్యారు. సత్కర్మలకు బదులు దుష్కర్మలు చేసేవారు. మద్యపానం, వ్యభిచారం, హత్యాకాండ సర్వత్రా ప్రబలి ఉండేది.

మదీనాలో యూదులు ఉండేవారు. వారు వర్గ పక్షపాతం గలవారు, యూదులు అయినవారే స్వర్గానికి హక్కుదారులనీ, వారు దైవభక్తిపరులు, సదాచారులు కావలసిన పనే లేదని అనేవారు. ఇదేవిధంగా క్రైస్తవులు కూడా అంటారు. క్రైస్తవుడు అయితే చాలు స్వర్గం లభిస్తుంది. అతడు దైవభక్తిపరుడూ, సదాచారి కావలసిన అవసరం లేదు.

ఈనాడు ప్రజలు ప్రాపంచికపరత్వం, భోగలాలసత, పూర్వీకుల అనుసరణ, వ్యక్తి ఆరాధన, సమాధులు ఆరాధన వగైరాలో మునిగి ఉన్నారు. ఇవన్నీ కూడని పనులు వీటిల్లో మనిషికి మోక్షం లేదు. మనిషికి మోక్షం దైవభక్తి వలన లభిస్తుంది. అన్నింటికన్నా ఎక్కువగా దేవుని ప్రాముఖ్యత ఉండాలి. అన్నింటికన్నా ప్రియతముడు అల్లాహ్ కావాలి. అన్నింటికన్నా ప్రియమయినది దైవగ్రంథం అయిన ఖుర్ఆన్ కావాలి. అందరికన్నా ప్రియతముడు దైవప్రవక్త (స) కావాలి. హజ్రత్ ఇబ్రాహీం (అ) ను మక్కాలోని విగ్రహారాధకులు, యూదులు, క్రైస్తవులు అందరూ తమ ఇమామ్ (నాయకుడు)గా ఒప్పుకునేవారు. తమ మార్గదర్శిగా అంగీకరించేవారు. అల్లాహ్ ఆయనను ఉదాహరణగా పేర్కొన్నాడు. చూడండి! హజ్రత్ ఇబ్రాహీం (అ) యూదుడు కాదు. మరి ఆయన స్వర్గానికి అర్హుడు కాదా? ఇబ్రాహీం (అ) విగ్రహారాధకుడు కాదు. ఆయన స్వర్గ నివాసి కాలేదా? హజ్రత్ ఇబ్రాహీం (అ) ముస్లిం అంటే అల్లాహ్‌కు విధేయుడు. సకల ప్రపంచానికి హజ్రత్ ముహమ్మద్ (స) ఇచ్చిన సందేశం ఏమంటే ప్రజలు దైవభక్తిపరులు కావాలి. సత్కర్మలు చేసేవారు కావాలి. లా ఇలాహ ఇల్లల్లాహ్, ముహమ్మదుర్ రసూలుల్లాహ్.

అల్లాహ్‌ను సేవించండి. అయితే దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) చూపిన పద్ధతి ప్రకారం సేవించాలి. ఇదే ఇస్లాం శిక్షణ! ఇదే ఇస్లాం సందేశం!!

దైవభక్తిపరులు కానివారు, సత్కర్మలు చెయ్యనివారు మరణించిన తర్వాత నరకంలో ప్రవేశిస్తారు. వారిని రక్షించేవాడు ఎవరూ ఉండరు. ఎందుకంటే స్వర్గంలో ప్రవేశించేందుకు కావలసిన షరతు వారు పూర్తి చేయలేదు. స్వర్గంలోనికి పోవటానికి దైవభక్తిపరుడు కావటం, సదాచరణ చేసేవాడు కావడం అవసరం.